విజేతకాంపిటీషన్స్ రూ.15 సెప్టెంబర్ 2008

# కంప్యూటర్ ఎరా

http://computerera.co.in
http://computerera.co.in/chat
http://computerera.co.in/forum




## ఏ ప్రాసెస్ ఎందుకు?

★ ఐటి ఫీల్డ్‌లో రాణించాలంటే?
★ మెసెంజర్లో బ్యాడ్ మెసేజ్‌లు
★ డిస్క్ పార్టీషన్‌లు
★ ఫ్రీ రైటింగ్ ప్రోగ్రామ్స్


మీ కెరీర్
సూపర్ సక్సెస్‌కి విజేత
Spoken English Series
Rs.99
Rs.99
Rs.59
Idioms Phrases
Rs.59
One Word Substitution
Rs.49
Classified Vocabulary
Rs.69
Improving Skills in English Usage
Rs.69
Rs.99
SYNONYMS ANTONYMS
Rs.69
Key Words
Rs.69
GRAMMAR SPOKEN ENGLISH
Rs.79
IMPROVE YOUR ENGLISH
Rs.89
IDIOMS PHRASES
Rs.99
ప్రతి పిసి యూజర్‌కీ
ఉపయోగపడే
కంప్యూటర్ SPECIAL BOOKS
Rs.69
Rs.79
Rs.119
Rs.69
Rs.109
Rs.109
Rs.99
Rs.39
Rs.39
Rs.99
Rs.199
C Language
Rs.199
Rs.129
మీ వ్యక్తిత్వ
వికాసానికి దోహదం
చేసే మా పుస్తకాలు
PERSONALITY DEVELOPMENT SERIS
Rs.119
Rs.119
Rs.79
Rs.119
Rs.39
Rs.39
Rs.49
Rs.59
టెన్షన్ ఫ్రీ టెక్నిక్స్
Rs.79
మైండ్ పవర్
Rs.99
Rs.79
Rs.79
Rs.29
Rs.29
జనరల్ బుక్స్
పెద్ద బాలశిక్ష
Rs.199
ధమ్మపదం
జనరల్ నాలెడ్జ్ 2008
జనరల్ నాలెడ్జ్ 2008
జనరల్ నాలెడ్జ్ 2008
జనరల్ నాలెడ్జ్ D.S.C
పోస్టులో పొందగోరువారు
పుస్తకం రేటుతోపాటు రూ.15 అదనంగా
కింది అడ్రస్‌కు ఎం.ఓ. చేయండి
BANDLA PUBLICATIONS,
2-2-1130/24/1/D/1, Behind Indian Bank,
Shivam Road, New Nallakunta,
Hyderabad-44. Ph: 27673494, Cell: 9963293399

M. Ruthvik

# కంప్యూటర్ రంగంలో 'సంచలనం'

కంప్యూటర్ షాపులు కొన్ని వందలు, వేలు...
మన రాష్ట్రంలో కంప్యూటర్ కొనేవారు అంతే కొన్ని వేలమంది రోజుకు..
మరి కొన్న తరువాత ఎంతమందికి సరైన సహకారం లభిస్తోంది...
అమ్మే వరకు షాపు వారి బాధ్యత.
ఆ తరువాత అన్నీ మన కష్ట సుఖాలే...
ఎంతో మంది అభిప్రాయాలను స్వీకరించి
మేము ప్రారంభించిన ఒక సేవా కార్యక్రమం

**Edit Point HELP LINE**
**9246598649**
**040-66498649**

## మీకు

కంప్యూటర్‌లో ఏ ప్రాబ్లమ్ ఉన్నా
కంప్యూటర్ రేట్లు కావాలన్నా
ఎడిటింగ్ ట్రైనింగ్ పొందాలన్నా
అవసరానికి తగిన
కంప్యూటర్ ఎంచుకోవాలన్నా

మీకు
కావలసిన ప్రొడక్ట్స్ వివరాలకు
మరియు హైదరాబాద్ లోని
కంప్యూటర్ ప్రొడక్ట్స్ రేట్ల కొరకు SMS చేయండి
**No. 9490931319**
మీరు చేయవలసింది
ప్రొడక్ట్ పేరు (స్పేస్) పేరు (స్పేస్) జిల్లా పేరు
**SMS** చేయండి
Ex:
IntelMB RAMESH ADILABAD

ఇలా వీడియో ఎడిటింగ్, CD, DVD కన్వర్షన్ మరియు కంప్యూటర్ ప్రొడక్ట్స్ కొరకు ఫోన్ చేయండి.
మీ సలహాలు అందించండి. ఆదరించండి. ఆశీర్వదించండి.
మీరు వీడియో ఫోటోగ్రాఫర్ లేదా మిక్సింగ్ యూనిట్ ఎడిటర్స్ అయితే
మీ మొబైల్ నం. మా వద్ద రిజిష్టర్ చేసుకోండి. ప్రతి వారం బహుమతులు గెలుచుకోండి.

Edit Point
COMPLETE EDITING SOLUTION

**Edit Point**

Shop No.9, 1st Floor, beside Murali Electronics, Srinath Commercial Complex, Near Chandana Bros., Patny Centre, Secunderabad. Pin:500 003

# కంప్యూటర్ ఎరా

సంపుటి: 8, సంచిక: 8, సెప్టెంబర్ 2008, రూ.15/- ఎడిటర్: బండ్ల లావణ్య
బండ్ల పబ్లికేషన్స్: 2-2-1133/7/1, న్యూనల్లకుంట, హైదరాబాద్-44. ఫోన్: 27673494, 27626336
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 2-2-1130/24/1/D/1, ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, శివమ్‌రోడ్, న్యూనల్లకుంట, హైదరాబాద్-44.

## నీ నవ్వే చాలు...

కమ్ముకున్న మబ్బుల మాటు నుండి చందమామ కొంటెగా తొంగి చూడడం మొదలెట్టాడు.. ఆ అద్భుతదృశ్యం మనోఃఫలకంలోకి చేరడం ఆలస్యం ముడుచుకుపోయిన మనసుపైనా ఆహ్లాదం పరుచుకుని మోముపై ముగ్ధమనోహరంగా దరహాసం వెల్లివిరవడం మొదలైంది. ఒక్క చిరుదరహాసం మన మోముకి ఎంత అందం ఆపాదించిందీ..! మన దరహాసపు సమ్మోహనశక్తి ముందు చందమామ కాంతుల కళలూ వెలవెలబోవట్లేదూ..? ఆనందంతో వచ్చిన అందం చూపరుల్ని ఎంత సమ్మోహితం చేస్తోంది! "మైమరిపింపజేసే మరొక్క నవ్వు కోసం" మన మోము వైపు ఎన్ని కళ్లు తనువెక్కడ ఉన్నా దృష్టిని మనవైపు నిలిపి వేచి చూస్తున్నాయి..? స్వచ్ఛంగా చిన్నపిల్లల్లా మనం నవ్వుతుంటే శత్రువులు సైతం ఒక్క లిప్తపాటు తాదాత్మ్యంలో మునిగిపోవట్లేదూ! కళ్లల్లో వెలుగు నిండుతూ మొహం విచ్చుకుంటుంటే కమలం కూడా మన అందం ఓర్వలేక కుంచించుకుపోదూ! పడుచుపిల్ల కొంటె నవ్వుని చాటుగా మనసులో పదిలపరుచుకోవడానికి ఎన్ని యువహృదయాలు దొంగచాటుగా చూస్తుంటాయి.. బుడిబుడి అడుగుల బుడ్డోడు మొహమంతా నవ్వు నింపుకుని పలకరిస్తుంటే పట్టనట్లు సాగిపోవడం ఎంతటి కఠినాత్ములకైనా సాధ్యమా..? "నీ భవిష్యత్‌కి మేమున్నాం కన్నా" అంటూ కన్నవారు నిశ్చింతగా నవ్వుతుంటే భరోసా నింపుకోని పిల్లలెవరుంటారు. కొంటె చేష్టలతో కవ్విస్తూ జీవిత భాగస్వామి నవ్వుల పూవులు పూయిస్తుంటే తన్మయత్వం తన్నుకురాదూ..! ఇవ్వాళా రేపా.అన్నట్లు వెళ్లదీస్తున్న నానమ్మ మొహంలో అరక్షణం పాటైనా వెలుగురేఖలు పరుచుకుంటే సంతృప్తిగా సంతోషించని వారెవరుంటారు? ఎవరైనా తనివితీరా నవ్వుతుంటే ఎంతసేపైనా మంత్రముగ్ధులమై అలానే చూడాలనిపించదూ! అలా ఐస్ చేసే అదృష్టాన్ని మిస్ అవుతున్నట్లు అన్పించడం లేదూ! మరెందుకు ఆలస్యం ఎప్పుడూ ఉండే కష్టాల్ని, నష్టాల్నీ, విచారాల్ని, ఈతి బాధల్ని కొంతసేపైనా జ్ఞాపకాల్లోకి నెట్టేసి మనసారా నవ్వుకుంటే ఎంత బాగుంటుంది? ఒక్క సంతృప్తికరమైన నవ్వు మన జీవితం పట్ల మనకు ఎంత నమ్మకాన్ని పెంచిందో చూడండి! అంతకుమించి ఇన్నాళ్లూ ముడుచుకుపోయిన మన మొహాల్లో ఆనందం తాండవిస్తుంటే మన ఆత్మీయులు ఎంత సంతోషాన్ని మూటగట్టుకుంటున్నారో గమనించండి. భగవంతుడు మనకిచ్చిన అద్భుతమైన వరాన్ని ఫొటో ఫ్రేమ్‌లకే పరిమితం చెయ్యకుండా జీవితపు ప్రతీ ఫ్రేమ్‌లోనూ సద్వినియోగం చేసుకుంటే జీవితం ఎంత మనోహరంగా ఉందో కదా! మన దరహాసం కోసం ఎందరో అభిమానులు క్యూలు కట్టి ఎదురుచూస్తుంటే బాక్సులు రాని థియేటర్‌లా నిరాశపరచడం ఏమైనా భావ్యమా చెప్పండి! ఇకనైనా పలకరింపు నవ్వులకు చిట్లించుకుని చూడడం మానేసి మనమూ ఓ నవ్వు విసిరేసి అవతలి వారిని ఫ్లాట్ చేసేద్దామా.. ఎవరి నవ్వులోని సమ్మోహనశక్తి ఎంతో పోటీలు పెట్టుకుని మరీ అరమరికలు లేకుండా జీవితాంతం ఆనందంగా నవ్వుకుందామా!

మీ
నల్లమోతు శ్రీధర్

ఎగ్జిక్యూటివ్ ఎడిటర్
నల్లమోతు శ్రీధర్

## విషయ సూచిక

▼ మెసెంజర్లో అభ్యంతరకరమైనవి ......... 4
▼ రిజిస్ట్రీ టిప్స్ ......... 5
▼ సరికొత్త సాఫ్ట్‌వేర్లు ......... 8
▼ మెయిల్ అకౌంట్ల దొంగలు ......... 11
▼ ప్రశ్నాపత్రాలు......... 13
▼ డిటిపి నేర్చుకుందామా! ......... 14
▼ స్మాల్ థింగ్స్ ......... 16
▼ ఫ్రీ సిడి/డివిడి రైటింగ్ ప్రోగ్రామ్స్ 19
▼ డిస్క్ పార్టీషన్లు ......... 20
▼ ఏ ప్రాసెస్ ఎందుకు?(కవర్‌స్టోరీ) -21
▼ సందేహాలు అడగండి ......... 32
▼ అడోబ్ ఫొటోషాప్ ......... 34
▼ తెలుగు వెలుగులు......... 38
▼ సెల్ కాలమ్ ......... 39
▼ పిసి హార్డ్‌వేర్‌లో మాస్టర్ అవండి..... 41
▼ మైక్రోసాఫ్ట్ విండోస్ ......... 43
▼ పిసి ట్రబుల్‌షూటింగ్ ......... 45
▼ పదాలు చెప్పే కథలు ......... 47
▼ ఐ.టి. రంగంలో రాణించాలంటే ..... 48

కంప్యూటర్ ఎరా పాత సంచికల కోసం అమౌంట్ పంపేవారు ముందుగా సర్క్యులేషన్ ఆఫీస్‌కి ఫోన్ చేసి ఏయే సంచికలు లభిస్తున్నాయో తెలుసుకుని ఆ మేరకు అమౌంట్ పంపగలరు.

**సంవత్సర చందా రూ.175/-**
**విడిప్రతి - రూ.15/-**

సం॥ర చందాదారులకు 65 రూపాయల విలువైన ఆపరేటింగ్ సిస్టమ్స్ బుక్ ఉచితంగా పంపబడుతుంది

చందా పంపవలసిన చిరునామా...
*BANDLA PUBLICATIONS*
2-2-1130/24/1/D/1, 305, ఇండియన్ బ్యాంక్ ప్రక్కన, శివమ్‌రోడ్, న్యూనల్లకుంట, హైదరాబాద్-44.

**BANDLA PUBLICATIONS పేరిట DD/MO పంపండి**

పాత సంచికలు, చందా కట్టడానికి, కాపీ మిస్ అయినపుడు సంప్రదించవలసిన చిరునామా:
2-2-1130/24/1/D/1. 305.
ఇండియన్ బ్యాంక్ ప్రక్కన. శివమ్ రోడ్,
న్యూనల్లకుంట, హైదరాబాద్-44.
ఫోన్: 27673494, 9963293399

సిడిల వివరాల కోసం:
ఫోన్: 9000239948

Cover Design
M.Y. Swamy

# సెల్‌ఫోన్ రిపేరింగ్ శిక్షణలో అగ్రగామి సంస్థ

# సిద్ధు టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్

Regd. by Govt. of A.P.

మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్ & కంప్యూటర్ హార్డ్‌వేర్ & సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ సెంటర్

చందన బ్రదర్స్ ప్రక్కన, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్

**సెల్: 9848451972, ఫోన్: 040-66751972**



19/9/99 సంవత్సరంలో సాంకేతిక వృత్తి విద్యాబోధనలో ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు పొందిన డైరెక్టర్ శ్రీ సిద్ధు గారు



సెల్‌ఫోన్ హార్డ్‌వేర్ ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్న శ్రీ సిద్ధు గారు



సెల్‌ఫోన్ సాఫ్ట్‌వేర్ క్లాసులు నిర్వహిస్తున్న ఇన్‌స్ట్రక్టర్

**SSC, Inter, Degree Pass / Fail అయిన నిరుద్యోగులకు శుభవార్త!**

**ఈ క్రింద తెలుపబడిన కోర్సులు నేర్చుకోండి.**

**స్వయం ఉపాధితో నెలకు రూ. 30,000 లకు పైగా సంపాదించండి**

## మా సంస్థ నిర్వహించు టెక్నికల్ డిప్లొమా కోర్సులు

### 1. డిప్లొమా ఇన్ మొబైల్ ఫోన్ హార్డ్‌వేర్ & సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్

(బేసిక్ ఎలక్ట్రానిక్స్ లాండ్ లైన్, కార్డ్‌లెస్ GSM మొబైల్ ఫోన్స్ CDMA మొబైల్ ఫోన్స్ కలర్ డిస్‌ప్లే, మొబైల్ ఫోన్స్, కెమెరా మొబైల్ ఫోన్స్)

### 2. డిప్లొమా ఇన్ కంప్యూటర్ హార్డ్‌వేర్ & నెట్‌వర్కింగ్

(కంప్యూటర్ అసెంబ్లింగ్, సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాలేషన్స్, డ్రైవర్స్ లోడింగ్, CD రోమ్, CD రైటర్, ఫ్లాపి డ్రైవ్, SMPS, UPS మానిటర్, కీబోర్డ్, మౌస్ మొ॥.

**18 years Experience**

## మా సంస్థ ప్రత్యేకతలు

- ఫ్రీకోర్స్ మెటీరియల్ మొబైల్ ఫోన్ సీక్రెట్ కోడ్స్, సర్క్యూట్ డయాగ్రామ్స్, 25,000 లోగోస్, 25,000 రింగ్‌టోన్స్, ఫ్లాషింగ్ & అన్‌లాకింగ్ సాఫ్ట్‌వేర్ ఉచితంగా ఇవ్వబడును
- వృత్తికే అంకితమైన సుశిక్షితులైన ఇన్‌స్ట్రక్టర్‌లు మరియు అనుభవజ్ఞులైన సర్వీసు ఇంజనీర్లచే మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఆధునిక బోధనోపకరణములను ఉపయోగించి థియరీ మరియు ప్రాక్టికల్స్‌లో ఉత్తమ శిక్షణ ఇవ్వబడును.
- సాధారణ పరిజ్ఞానం గల విద్యార్థికి కూడా సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రత్యేక ప్రాక్టికల్స్ నిర్వహణ
- హాస్టల్ వసతి కలదు.
- తెలుగులో బోధన మా ప్రత్యేకత
- అర్హత గల విద్యార్థులకు జాబ్ గ్యారంటీ
- ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక రాయితీ




**Nokia 6600**

**ఉచిత డెమో క్లాసులు కలవు**

| Batch Timings | | |
|---|---|---|
| 9.00-11.00 am. ; | 11.00-1.00pm. ; | 1.00-3.00pm. ; |
| 3.00-5.00pm. ; | 5.00-7.00pm. ; | 7.00-9.00pm. |



# మెసెంజర్‌లో అభ్యంతరకరమైన మెసేజ్‌లు

ఈ మధ్యకాలంలో చాలా మంది, ముఖ్యంగా స్త్రీలు తెలియని వారి నుండి (తెలియని IDల నుండి) ఇబ్బందికరమైన, అభ్యంతరకరమైన, అసభ్యకరమైన పదజాలంతో తమకు Yahoo Messengerలో మెసేజ్‌లు వస్తున్నాయి వాటిని అడ్డుకోవటం ఎలా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ సమస్యని అధిగమించటం కొరకు క్రింది చిట్కా పాటించి చూడండి.

1. మొదటగా మీ యాహూ మెసెంజర్ లో లాగిన్ అవ్వండి. తర్వాత Ctrl+H నొక్కండి అపుడు మీకు Offline కాంటాక్ట్ లు కూడా కనపడతాయి. మీకు ఏ ఐడి నుండి అలాంటి అభ్యంతరకరమైన మెసేజ్ లు వస్తున్నాయో ఆ ఐడి పై రైట్ క్లిక్ చేయండి. దానిలో Delete అని క్రిందివిధంగా ఉంటుంది.




ఈ ఉదాహరణలో నేను meetravindra@yahoo.comఅనే యాహూ ఐడి గల Ravindra Babu అనే కాంటాక్ట్‌ని ఎలా డిలీట్ చేసి అతని నుండి ఎలాంటి మెసేజ్ లు రాకుండా అడ్డుకుంటానో వివరించటం జరిగింది. (మీరూ మీకు ఏ ఐడి నుండైతే అభ్యంతరకరమైన మెసేజ్‌లు వస్తున్నాయో ఆ ఐడిని ఇదే పద్ధతిలో అడ్డుకోవలసి ఉంటుంది)

2. పైన Delete బటన్ కొట్టిన వెంటనే వచ్చే Delete Contact అనే డైలాగ్ బాక్స్‌లో క్రింద చూపిన విధంగా **Delete from Address Book, too** అనే దానిని టిక్ చేసి Yes బటన్ ను క్లిక్ చేయాలి.




3. ఆ తర్వాత Messenger మెయిన్ మెనూలోకి వెళ్ళి Preferences ని క్లిక్ చేయాలి. ఇపుడు స్క్రీన్‌పై Yahoo Messenger Preferences పేరిట ఓ డైలాగ్‌బాక్స్ ప్రత్యక్షమవుతుంది. అందులో General, Alerts & Sounds వంటి పలు ఆప్షన్లు కన్పిస్తుంటాయి. ఆ క్రిందనే Ignore List అనే ఓ విభాగం కూడా ఒకటి కన్పిస్తుంది. ఆ Ignore List అనే ఆప్షన్‌ని క్లిక్ చేయండి. ఇప్పుడు కుడిచేతి వైపు ఈ క్రింది చిత్రంలో Ignore List అని వస్తుంది.




పై విధంగా వచ్చే బాక్స్ లో ముందుగా **Ignore only the people below:** అనే రేడియో బటన్ ని సెలెక్ట్ చేయండి. తర్వాత **Add** ని క్లిక్ చేయాలి. అపుడు Ignore a user డైలాగ్ బాక్స్ వస్తుంది. దానిలో అతని/ఆమె Yahoo IDని ఎంటర్ చేయండి. ఈ ఉదాహరణలోని Ravindra Babu గారి Yahoo ID అయిన meetravindra అనే దానిని నేను ఎంటర్ చేశాను. ఆ తర్వాత Ignore అనే బటన్‌ను క్లిక్ చేయాలి.

5. ఆ తర్వాత క్రింది విధంగా వచ్చే డైలాగ్‌బాక్స్‌లో మీకు Ignore the people below: అనే దాని క్రింద లిస్ట్‌లో meetravindra అనేది add అయి




కనపడుతుంది. ఆ బాక్స్ లోనే చివరగా apply అనే బటన్‌ను క్లిక్ చేసి OK ను క్లిక్ చేయండి. అంతే మీ సమస్య తొలగిపోయినట్లే! ఇక్పై మిమ్మలను ఇబ్బందిపెట్టే ID నుండి మెసేజ్‌లు రావడం నిలిచిపోతాయి. ఈ టెక్నిక్ అడ్వాన్స్‌డ్ యూజర్లకు తెలిసినదే అయినా, అభ్యంతరకరమైన ఐడిని ఎలా ignore చెయ్యాలో తెలియక చాలామంది బిగినర్స్ ఇప్పటికీ ఇబ్బందిపడుతుంటారు. అలాంటివారికి ఇది ఉపయోగపడుతుంది. చాట్‌రూముల్లో అపరిచితులతో పరిచయం చేసుకోవడం, సంభాషణ కొన సాగించడం వంటి వాటికి దూరంగా ఉండండి. ఎవరైనా వ్యక్తి ప్రవర్తన అభ్యంతరకరంగా ఉంటే వెంటనే వెనుకాముందూ ఆలోచించకుండా పై పద్ధతిలో ignore చేయడం ఉత్తమం.

– చిలకపాటి శివరామప్రసాద్

డివిడి రైటర్ ద్వారా భారీ మొత్తంలో ముఖ్యమైన డేటాని రైట్ చేసేటప్పుడు వీలైనంత తక్కువ స్పీడ్‌లో రైట్ చెయ్యడం శ్రేయస్కరం.

# రిజిస్ట్రీ టిప్స్

విండోస్ రిజిస్ట్రీలోని
చిట్టి చిట్కాలు ఇవిగోండి..!

సెప్టెంబర్ 2008

## DOS విండోలో కావాలా, ఫుల్ స్క్రీన్ లోనా?

Start>Run కమాండ్‌బాక్స్‌లో cmd అని టైప్‌చేసినప్పుడు కమాండ్‌ప్రాంప్ట్ ప్రత్యక్షమవుతుంది కదా! అది ఒక విండో రూపంలో చూపించబడాలా లేక full screenలో చూపించబడాలా అన్నది రిజిస్ట్రీలో ఏర్పాటు చేసుకోవచ్చు.




Start>Run కమాండ్ బాక్స్‌లో regedit అని టైప్‌చేసి రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి HKEY_CURRENT_USER\Console\అనే విభాగంలో కుడిచేతి వైపు FullScreen పేరిట కన్పించే DWORD వేల్యూని డబుల్‌క్లిక్ చేసి, ఫుల్ స్క్రీన్‌లో కావాలంటే 1 అనే విలువను, విండోలో కావాలంటే 0ని ఇవ్వాలి.

## Map Network Drive ఆప్షన్ వద్దనుకుంటే..

Windows Explorerలో Map Network Drive, Disconnect Network Drive అనే ఆప్షన్లు అవసరం లేదనుకుంటే రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి HKEY_CURRENT_USER\Software\Microsoft\Windows\CurrentVersion\Policies\Explorer అనే విభాగంలోకి వెళ్లి కుడిచేతి వైపు **NoNetConnectDisconnect** పేరిట ఓ DWORD వేల్యూని క్రియేట్ చేసి దానికి 1 అనే విలువను ఇవ్వండి. దీంతో ఆ ఆప్షన్లు మాయమవడమే కాకుండా My Computer context మెనూలోనూ, Explorer>Tools మెనూలోనూ




ఈ ఆప్షన్లు మాయం చెయ్యబడతాయి. మళ్లీ అవి కావాలంటే 0 అనే విలువను ఆ DWORD వేల్యూకి ఇస్తే సరిపోతుంది.

## My Computer, ControlPanel తీసేయడం

కీబోర్డ్‌పై ఉండే Win+E కీలను ప్రెస్ చెయ్యడం ద్వారా ప్రత్యక్షమయ్యే విండోస్ ఎక్స్‌ప్లోరర్‌లో My Computer, control panel, printers అనే ఐకాన్లు చూపించబడకుండా దాచిపెట్టడానికి ఓ మార్గం ఉంది. రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రా




మ్‌లోకి వెళ్లి HKEY_CURRENT_USER\Software\Microsoft\Windows\CurrentVersion\Policies\Explorer అనే విభాగంలో కుడిచేతి వైపు **NoSetFolders** పేరిట కొత్తగా ఓ DWORD వేల్యూని క్రియేట్ చేయండి. ఇప్పుడు దానికి 1 అనే విలువ ఇచ్చి సిస్టమ్‌ని రీస్టార్ట్ చేసినట్లయితే ఇకపై ఆయా ఐకాన్లు windows explorerలో కన్పించడం ఆగిపోతాయి.

## ఎన్ని కమాండ్లు గుర్తుపెట్టుకోవాలి?

Start>Run కమాండ్‌బాక్స్‌లో cmd అని టైప్‌చేసి DOS కమాండ్ షెల్‌లో పనిచేసేటప్పుడు కొన్ని డాస్ కమాండ్లని మళ్లీ మళ్లీ టైప్ చెయ్యవలసి వచ్చినట్లయితే ఆయా కమాండ్లని పలుమార్లు టైప్ చేసే పనిలేకుండా కీబోర్డ్‌పై ఉండే Up, Down కీలను ప్రెస్ చేయడం ద్వారా ఆ కమాండ్లు వాటికవి ప్రత్యక్షమయ్యేలా చేసుకోవచ్చని తెలిసిందే కదా! ఇలా గతంలో మనం ఉపయోగించిన 50 కమాండ్ల వరకూ DOSలో డీఫాల్ట్‌గా సేవ్ చెయ్యబడుతూ ఉంటాయి. ఈ కమాండ్ హిస్టరీని పెంచదలుచుకున్నట్లయితే రిజిస్ట్రీలో HKEY_CU

## కంప్యూటర్ ఎరా పర్మినెంట్ ఫోరం, ఛాట్!

పత్రికారంగంలోనే ఏ పత్రికా ఉండలేనంత సాన్నిహిత్యంతో పాఠకులతో కంప్యూటర్ ఎరా మెలగడం మీరు గమనించే ఉంటారు. మన మేగజైన్ ప్రారంభం నుండి ఇంతవరకూ మేగజైన్ అమ్ముకుని చేతులు దులుపుకునే బాపతు కాకుండా వీలైన అన్ని మార్గాల్లో పాఠకులకు సహకారం అందిస్తూ వచ్చాం. ఇదే కోవలో ఇప్పుడు కంప్యూటర్ ఎరా చరిత్రలో మరో మైలురాయిగా http://computerera.co.in అనే స్వంత వెబ్‌సైట్‌ని ప్రారంభించింది. (గతంలో మనం నడిపిన వెబ్‌సైట్లు ఉచిత హోస్టింగ్‌వి, ఇది స్వంతది). ఇదే వెబ్‌సైట్‌లో **http://computerera.co.in/forum** అనే అడ్రస్‌లో చక్కని సమాచారం గల ఫోరమ్‌ని నిర్వహిస్తున్నాం. కంప్యూటర్ ఎరా పాఠకులు ఈ ఫోరమ్‌ని తరచూ సందర్శిస్తూ తమకు తెలిసిన విషయాలను కూడా ఈ ఫోరంలో తగిన సెక్షన్లలో పోస్ట్ చేస్తే మీ పేరు చెప్పుకుని మరో పదిమంది కొంత నాలెడ్జ్‌ని పొందగలుగుతారు. దయచేసి నెట్ కనెక్షన్ ఉన్నవాళ్లందరూ తమకు తెలిసిన విషయం చిన్నదైనా పెద్దదైనా ఇందులో పోస్ట్ చేయవచ్చు. ఈ ఫోరంలో ముందుగా ఓ ఉచిత అకౌంట్ క్రియేట్ చేసుకోవాలి. ఇకపోతే **http://computerera.co.in/chat** అనే ఛాట్‌రూమ్ పాఠకులు ఒకరి డౌట్లని వేరొకరు క్లారిఫై చేసుకోవడానికి రూపొందించాం. మీ సందేహాలను ఇక్కడ ఇతర పాఠకులతో క్లారిఫై చేసుకోండి.

Orkutలో వేర్వేరు పనులను చేసిపెట్టే భారీ సంఖ్యలో అప్లికేషన్లు ఇప్పుడు లభ్యమువతున్నాయి. మీకు నచ్చినవి వాడి చూడండి.

RRENT_USER\Console అనే విభాగంలోకి వెళ్లి కుడిచేతి వైపు కన్పించే HistoryBufferSize అనే DWORD వేల్యూని డబుల్ క్లిక్ చేసి Decimal




అనే బటన్‌ని టిక్ చేసి డీఫాల్ట్‌గా ఉన్న 50కి బదులుగా మీకు ఎన్ని కమాండ్లు గుర్తుపెట్టుకోగలగాలో ఆ విలువను ఇవ్వండి.

## Vistaలో డీఫాల్ట్ లాగిన్ యూజర్‌ని సెట్ చేయడం

మీరు Windows Vista ఆపరేటింగ్ సిస్టమ్‌ని ఉపయోగిస్తూ అందులో పలు యూజర్ అకౌంట్లు ఉన్నట్లయితే ఇతర అకౌంట్లన్నీ పక్కన పెట్టేసి ప్రతీసారీ ఆటోమేటిక్‌గా ఒకే యూజర్ అకౌంట్‌లోకి లాగిన్ కావాలంటే రిజిస్ట్రీ




లో చిన్న మార్పు చేస్తే సరిపోతుంది. రిజిస్ట్రీలో HKEY_LOCAL_MACHINE\Software\Microsoft\Windows NT\CurrentVersion\winlogon అనే విభాగంలోకి వెళ్లి కుడిచేతి వైపు AutoAdminLogon పేరిట ఓ DWORD వేల్యూని క్రియేట్ చేసి దానికి 1 అనే విలువను ఇవ్వండి. అలాగే DefaultUserName పేరిట ఇప్పటికే ఏదైనా string వేల్యూ ఉంటే సరే లేకపోతే కొత్తగా క్రియేట్ చేసి దానికి మీరు ఏ యూజర్ అకౌంట్‌తో అయితే ఇకపై ఆటోమేటిక్‌గా లాగిన్ కావాలనుకుంటున్నారో ఆ యూజర్ పేరు ఇవ్వండి. చివరిగా అదే ప్రదేశంలో DefaultPassword అనే string వేల్యూని క్రియేట్ చేసి దానికి ఇంతకుముందు పేర్కొన్న DefaultUserName యొక్క పాస్‌వర్డ్‌ని టైప్ చేయండి. ఇప్పుడు కంప్యూటర్‌ని రీస్టార్ట్ చేస్తే ఇకపై ఆ డీఫాల్ట్ యూజర్ అకౌంట్‌లోకి పాస్‌వర్డ్ ఇవ్వాల్సిన పనిలేకుండా లాగిన్ అవుతుంది.

## Vistaలో Computer ఐకాన్ పేరు మార్చడం

Windows Vistaలో డీఫాల్ట్‌గా Computer (XP భాషలో చెప్పాలంటే My Computer) ఐకాన్ డెస్క్‌టాప్ మీద చూపించబడదు. డెస్క్‌టాప్‌పై రైట్‌క్లిక్ చేసి Personalize>Change Desktop Icons ద్వారా Computer ఐకాన్ డెస్క్‌టాప్‌పై చూపించబడేటట్లు ఏర్పాటు చేసుకోవచ్చు. ఇంతవరకూ బాగానే ఉంది. Computer అనే పేరుకి బదులు మీకు నచ్చిన ఏదైనా పేరుని ఆ ఐకాన్‌కి మార్చుకోదలుచుకున్నట్లయితే win+r కీలను ప్రెస్‌చేసి regedit అని టైప్‌చేసి రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి.. HKEY_CLASSES_ROOT\CLSID\{20D04FE0-3AEA-1069-A2D8-08002B30309D} అనే సబ్ కీ వద్దకు వెళ్లి అప్పటికే అక్కడ ఉన్న LocalizedString అనే ఎంట్రీని Localiz




edString.Old పేరిట రీనేమ్ చేయండి. ఇప్పుడు కొత్తగా LocalizedString పేరిట ఓ string వేల్యూని క్రియేట్ చేసి దానికి మీరు Computer ఐకాన్‌కి కావాలనుకుంటున్న పేరుని విలువగా ఇస్తే సరిపోతుంది.

## XP, Vista Build numberలను తెలుసుకోవడం

Win XP, Vista OSలలో వాటి Build numbers డీఫాల్ట్‌గా చూపించబడవు. ఏ కారణం చేతైనా మీరు వాటిని తెలుసుకోవాలంటే రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్




లోకి వెళ్లి HKEY_CURRENT_USER\ControlPanel\Desktop అనే విభాగంలో కుడిచేతి వైపు PaintDesktopVersion అని కన్పించే DWORD వేల్యూని డబుల్‌క్లిక్ చేసి 1 అనే విలువను ఇవ్వండి. ఇకపై ప్రస్తుతం మీరు ఉపయోగిస్తున్న OS build number చూపించబడుతుంది.

## Nokia PC Suite తాజా వెర్షన్ విడుదలైంది..

Nokia ఫోన్లని కంప్యూటర్‌కి కనెక్ట్ చేసుకోవడానికి ఉపయోగపడే Nokia PC Suite తాజా వెర్షన్ 7.0.7.0 ప్రస్తుతం http://europe.nokia.com/pcsuite అనే సైట్ ద్వారా లభిస్తోంది. 34MB సైజ్ కలిగిన ఈ తాజా ప్రోగ్రామ్‌లో ఫోన్‌లోని డేటాని, కాంటాక్ట్‌లను కంప్యూటర్లోకి బ్యాకప్ తీసుకోవడం ఇమెయిల్, కాలెండర్ వంటి పూర్వపు సదుపాయాలతో పాటు మనం PC Suite ద్వారా పిసికి ఏ మోడల్ ఫోన్‌ని కనెక్ట్ చేస్తామో ఆ మోడల్ ఫోన్‌కి సంబంధించి తాజా firmware లభిస్తుందేమో వెదికి డౌన్‌లోడ్ చేసిపెడుతుంది. పాత వెర్షన్లతో పోలిస్తే తాజా వెర్షన్ పనితీరు కూడా వేగంగా ఉంది.




సుదీర్ఘకాలంపాటు ఇంక్‌జెట్ ప్రింటర్‌ని వాడకపోవడం వల్ల అందులోని నాజిల్స్ మూసుకుపోయే ప్రమాదం ఉంది. అప్పుడప్పుడు వాడండి.

# సరికొత్త సాఫ్ట్‌వేర్లు

పనికొచ్చే పలు సాఫ్ట్‌వేర్లని పరిచయం చేసే శీర్షిక

## వర్డ్ డాక్యుమెంట్లని రిపేర్ చెయ్యడానికి

సడన్‌గా కంప్యూటర్ క్రాష్ అవడం ద్వారా ఏవైనా Word డాక్యుమెంట్లు ఓపెన్ అవకుండా కరప్ట్ అయినట్లయితే వాటిని రిపేర్ చేసి తిరిగి ఓపెన్ అయ్యేలా చెయ్యడానికి కంప్యూటర్ ఎరా విడుదల చేసిన 'వండర్‌ఫుల్ ప్రోగ్రామ్స్' అనే సిడిలో ఉండే Doc Repair అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. ఈ ప్రోగ్రామ్‌ని ఉపయోగించి Word 6, Word 95, 97, 2000, XP, 2003 వంటి వివిధ word వెర్షన్లతో డిజైన్ చేసుకున్న డాక్యుమెంట్లని రిపేర్ చేసి తిరిగి పని




చేసేలా చేసుకోవచ్చు. The document name or file path is not valid అని వచ్చే ఎర్రర్లని సైతం దీని ద్వారా అధిగమించవచ్చు. ఒక్కోసారి ఫైల్ ఓపెన్ అవుతుంది కానీ word హ్యాంగ్ అవుతుంది, అలాంటి సమస్యాత్మకమైన ఫైళ్లని సైతం ఈ ప్రోగ్రామ్‌తో రిపేర్ చేసుకోవచ్చు.

## CD/DVD కవర్‌లను డిజైన్ చేసుకోవడానికి

మన దగ్గరున్న ఇమేజ్‌లతో ఆకర్షణీయమైన సిడి, డివిడి కవర్ టైటిళ్లని డిజైన్ చేసుకోవడానికి UnderCover XP అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. సిడి/డివిడి యొక్క front, back, front+inside, inlays, DVD boxలను, ప్లేస్టేషన్ కవర్లని నచ్చినట్లు ఈ సాఫ్ట్‌వేర్ సాయంతో రూపొందించుకోవచ్చు.




ఈ ప్రోగ్రామ్ JPEG, GIF, PNG, BMP వంటి అన్ని ఫైల్ ఫార్మేట్లని సపోర్ట్ చేస్తుంది. కంప్యూటర్ ఎరా విడుదలచేసిన "మల్టీమీడియా" సిడిలో ఉందిది.

## పాటలు నేర్చుకుంటున్నారా..? ఇది ఉండాలి!

ఏ టివిలో చూసినా పాటల పోటీలు హుషారుగా జరుగుతున్నాయి. మీరూ పోటీలో పాల్గొనడానికో లేదా హాబీగానో పాటలు నేర్చుకుంటున్నారా అయితే ఒక పాట కంఠస్థం రావాలంటే దాన్ని మళ్లీ మళ్లీ వినవలసి వస్తుంటుంది. అలా వింటూ పాటలోని వేర్వేరు దశల్లో విరుపులు, హెచ్చుతగ్గులు గమనించు




కుంటూ ప్రాక్టీస్ చెయ్యవలసి ఉంటుంది. పాట వేగంగా ప్లే అవుతుంటే కొన్ని చరణాలను వంటబట్టించుకోవడం కష్టం. అందుకే పాటలు ప్రాక్టీస్ చేసేవారు కంప్యూటర్ ఎరా విడుదల చేసిన "గోల్డెన్ సాఫ్ట్‌వేర్స్" అనే సిడిలో లభించే Amazing Slow Downer అనే ప్రోగ్రామ్‌ని ఉపయోగించి పాటని స్లోగా ప్లే చేసుకోవచ్చు, కావలసినంత వేగంగా ప్లే చేసుకోవచ్చు. కొత్తగా పాటలు ప్రాక్టీస్ చేసేవారికి బాగా ఉపయోగపడే ప్రోగ్రామ్ ఇది.

## SWF ఫైళ్లని GIF ఫార్మేట్‌లోకి మార్చడానికి

మీవద్ద Macromedia Flash గానీ, Flax, Swish Max వంటి ప్రోగ్రాముల ద్వారా SWF ఫార్మేట్‌లోకి ఫ్లాష్ ఏనిమేషన్లని డిజైన్ చేసుకుని ఉన్నట్లయితే ఆ ఫ్లాష్ ఏనిమేషన్లని ఏదైనా అవసరం పడి ఏనిమేటెడ్ GIF ఇమేజ్‌లుగా మార్చవలసిన పరిస్థితి తలెత్తితే దానికి గాను Magic SWF to GIF అనే ప్రోగ్రామ్ ఉపయుక్తంగా ఉంటుంది. ఈ ప్రోగ్రామ్‌ని ఉపయోగించి ఔట్‌పుట్ GIF ఫైల్‌ని మనకు కావలసిన రిజల్యూషన్‌లో, frame rateలో కన్వర్ట్ చేసుకోవచ్చు.

## 6 సిడి ప్యాకేజ్ మిస్ అవకండి

కంప్యూటర్ ద్వారా సాధ్యపడనిదంటూ ఏమీలేదు. ప్రతీ అవసరానికి ఒక సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్ లభిస్తోంది. ఈ నేపధ్యంలో అనేక రకాల పనులకు ఉపకరించే పలురకాల సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాములను 'కంప్యూటర్ఎరా' విడుదల చేసింది. 'యుటిలిటీస్-1, యుటిలిటీస్-2, సిస్టమ్‌టూల్స్, మల్టీమీడియా, గోల్డెన్ సాఫ్ట్‌వేర్స్, వండర్‌ఫుల్ ప్రోగ్రామ్స్' అనే ఆరు సిడిలుగా తీర్చిదిద్దిన ఈ ప్యాకేజీలో మొత్తం 1325 సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాములు ఉంటాయి. స్వంతంగా కంప్యూటర్ ఉన్న ప్రతీ పిసి యూజర్‌కీ వివిధ సందర్భాల్లో ఉపకరించే అనేక ప్రోగ్రాములు ఇందులో ఉన్నాయి. మొదటి ఐదూ ఒక్కొక్కటి 250, చివరిది రూ. 300 ధర గల ఈ సిడిలు పొందదలుచుకున్నవారు క్రింది చిరునామాకు కేవలం రూ. 1000 (అసలు ధర రూ. 1550) ఎం.ఓ. ద్వారా పంపించడం ద్వారా పొందవచ్చు. విడివిడిగా సిడిలు కావలసిన వారు ఒక్కో దానికి రూ. 250 పంపించి మనియార్డర్ ఫారంలో కావలసిన సిడి పేరుని పేర్కొనండి. చివరి సిడికి రూ. 300 పంపించాలి.అడ్రస్: N. Sridhar, 303, Sai Pavan Nivas, Daieerguda, Kukatpalli, Hyd. Ph: **9000239948**. (మేగజైన్ ప్రిపరేషన్‌లో నిమగ్నమై ఉన్నప్పుడు కొన్ని రోజులపాటు ఈ ఫోన్ ఆఫ్ చేసి పెట్టడం జరుగుతుంది)

మీవద్ద క్రెడిట్‌కార్డ్ ఉంటే ఆన్‌లైన్ షాపింగ్ సైట్లలో auctionలలో పాల్గొనడం ద్వారా విలువైన వస్తువులు చవకగా పొందవచ్చు.



FOR SURE SUCCESS READ
విజేతకాంపిటీషన్స్
APPSC GROUP-II BOOKS
2008 కరంట్ అఫైర్స్
Rs.59/-
MODEL PAPERS
APPSC GROUP-II PAPER-I జనరల్ స్టడీస్
Pages: 1056 Rs.399/-
APPSC GROUP-II PAPER-II
Pages: 1072 Rs.449/-
APPSC GROUP-II PAPER-III (SECTION-I)
Pages: 784 Rs.299/-
APPSC GROUP-II PAPER-III (SECTION-II) ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ
Pages: 736 Rs.299/-
A.P.P.S.C జనరల్ స్టడీస్ TOP 65
Pages: 448 Rs.149/-
A.P.P.S.C GROUP-II PAPER-I TOP 21 MODEL PAPERS
Pages: 240 Rs.79/-
A.P.P.S.C GROUP-II PAPER-II TOP 21 MODEL PAPERS
Pages: 192 Rs.79/-
A.P.P.S.C GROUP-II PAPER-III TOP 21 MODEL PAPERS
Pages: 208 Rs.79/-
పోస్టులో పొందగోరువారు పుస్తకం ఖరీదుతో రూ.20 కలిపి ఎం.ఓ చేయవలెను
Vijeta Competitions, 2-2-1130/24/1/D/1, Behind Indian Bank,
Shivam Road, New Nallakunta, Hyderabad-44.
Ph: 27673494, Cell: 9963293399




FOR SURE SUCCESS READ
విజేతకాంపిటీషన్స్
పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్స్
Book Your Copies Today
సబ్-ఇన్‌స్పెక్టర్స్ SUB-INSPECTORS OF POLICE PAPER-I తెలుగు
Rs.119/-
సబ్-ఇన్‌స్పెక్టర్స్ SUB-INSPECTORS OF POLICE PAPER-II ఇంగ్లీష్
Rs.119/-
సబ్-ఇన్‌స్పెక్టర్స్ SUB-INSPECTORS OF POLICE PAPER-III
Rs.249/-
2008 కరంట్ అఫైర్స్
Rs.59/-
సబ్-ఇన్‌స్పెక్టర్స్ SUB-INSPECTORS OF POLICE PAPER-IV జనరల్ స్టడీస్
Rs.329/-
సబ్-ఇన్‌స్పెక్టర్స్ MODEL PAPERS
Rs.159/-
జనరల్ నాలెడ్జ్ 2008
Rs.139/-

అలాగే స్వతహాగా తమ కంప్యూటర్లో Flash plugin ఇన్‌స్టాల్ చెయ్యబడిలేని పిసి యూజర్లు తమవద్ద ఉన్న SWF ఫైళ్లని ఓపెన్‌చేసి ప్లే చేసుకోవడానికి ప్లే




యర్‌గా కూడా ఈ ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. ఇది కంప్యూటర్ ఎరా విడుదల చేసిన "గోల్డెన్ సాఫ్ట్‌వేర్స్" సిడిలో లభ్యమవుతోంది.

## వేర్వేరు వీడియో ఫైళ్లని ఒకటిగా చేయడానికి

మన కంప్యూటర్లో విడివిడిగా ఉన్న వేర్వేరు వీడియో ఫైళ్లని ఒకదానికొకటి కలిపి ఒకే వీడియో క్లిప్/మూవీగా క్రియేట్ చెయ్యదలుచుకున్నట్లయితే Easy Video Joiner అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. దీని సాయంతో AVI,




MPEG, Real Media (RM), WMV, ASF వంటి ప్రముఖ వీడియో ఫార్మేట్లలో ఉన్న వీడియో ఫైళ్లని ఒకదానికొకటి కలిపి ఓ పెద్ద ఫైల్‌గా క్రియేట్ చేసుకోవచ్చు. కంప్యూటర్ ఎరా "మల్టీమీడియా" సిడిలో లభిస్తుంది ప్రోగ్రామ్.

## హార్డ్‌డిస్క్‌లోని డేటా ఎన్‌క్రిప్ట్ చెయ్యబడేలా




మీ కంప్యూటర్లో అతి కీలకమైన సమాచారం ఉందనుకుందాం. ఇతరులు కంప్యూటర్ ఆన్ చేసి ఆ డేటాని యాక్సెస్ చెయ్యకుండా ఆ డేటాని ఎన్‌క్రిప్ట్ చేసుకుని కేవలం మీరు డిఫైన్ చేసుకున్న యూజర్ ఎకౌంట్‌లో లాగిన్ అయినప్పుడు మాత్రమే డిస్క్‌లోని డేటా డీక్రిప్ట్ అయి మళ్లీ మీకు చూపించబడేలా ఏర్పాటు చేసుకోవడానికి కంప్యూటర్ ఎరా "సిస్టమ్ టూల్స్" సిడిలో ఉన్న MaxCrypt అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. ఈ ప్రోగ్రామ్‌ని ఇన్‌స్టాల్ చేసిన వెంటనే మొట్టమొదట లాగిన్ నేమ్, పాస్‌వర్డ్‌తో ఓ యూజర్ అకౌంట్‌ని క్రియేట్ చేసుకోవాలి. ఈ ప్రోగ్రామ్‌ని కాన్ఫిగర్ చేసేటప్పుడు ప్రతీ స్క్రీన్‌ని నిశితంగా స్టడీ చేయాలి తప్ప గుడ్డిగా next, next కొట్టుకుంటూ వెళ్లకండి. సవ్యంగా ఉపయోగించే చాలా శక్తివంతమైన ప్రోగ్రామ్ ఇది.

## బ్రౌజ్ చేసేటప్పుడు ప్రైవసీ ముఖ్యమనుకుంటే

మీరు ఇంటర్నెట్‌లో అతి కీలకమైన సమాచారం బ్రౌజ్ చేస్తున్నారనుకుందాం అది మీరు బ్రౌజ్ చేసి వెళ్లిన తర్వాత అదే సిస్టమ్‌పై కూర్చునే ఇతరుల దృష్టికి రాకుండా Internet Explorer హిస్టరీ, ఇప్పటివరకూ మనం టైప్‌చేసిన వెబ్‌సైట్ అడ్రస్‌లు వంటివి ఆటోమేటిక్‌గా తొలగించబడి మనమేం బ్రౌజ్ చేశామన్నది ఇతరులకు తెలియకుండా ఉండాలంటే Stop Sight అనే ప్రోగ్రా




మ్‌ని ఉపయోగించవచ్చు. ఇది కేవలం ఇంటర్నెట్‌లో మనం బ్రౌజ్ చేసిన సైట్ల వివరాలను మాత్రమే కాకుండా విండోస్ మీడియా ప్లేయర్‌లో ప్లే చేసిన ఫైళ్ల వివరాలను సైతం ఉన్న ఫళాన చెరిపివేస్తుంది. కంప్యూటర్ ఎరా విడుదల చేసిన "వండర్‌ఫుల్ ప్రోగ్రామ్స్" సిడిలో ఇది లభిస్తుంది.

## USB కార్యకలాపాలను మోనిటర్ చెయ్యడం

USB పోర్ట్‌లకు కనెక్ట్ చేయబడిన వివిధ డివైజ్‌ల కార్యకలాపాలను మోనిటర్ చెయ్యడానికి వండర్‌ఫుల్ ప్రోగ్రామ్స్ సిడిలో పొందుపరచబడిన USB Trace అనే ప్రోగ్రామ్ ఉపయుక్తంగా ఉంటుంది.




## 'వండర్‌ఫుల్ ప్రోగ్రామ్స్' వెంటనే తీసుకోండి

పాఠకుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు నేరుగా వారికి ఉపకరించే సమాచారాన్ని ప్రచురించే మీ 'కంప్యూటర్ఎరా' గతంలో యుటిలిటీస్-1, యుటిలిటీస్-2, సిస్టమ్‌టూల్స్, మల్టీమీడియా, గోల్డెన్ సాఫ్ట్‌వేర్స్, డిటిపి స్పెషల్, 10000 ఫాటోన్స్, 350 గేమ్స్, సెల్‌ఫోన్ సాఫ్ట్‌వేర్స్ సిడిలను విడుదల చేసిన విషయం మీకు విదితమే. అత్యద్భుతమైన సాఫ్ట్‌వేర్లని ప్రతీ పిసి యూజర్‌కి తప్పకుండా ఉపయోగపడతాయనుకున్న ప్రోగ్రాములను మాత్రమే ఏర్చికూర్చి 'కంప్యూటర్ ఎరా' ఆయా సిడిలను సంకలనం చేసింది. అదే కోవలో తాజాగా సరికొత్త అరుదైన ప్రోగ్రాములతో కూడిన 'వండర్‌ఫుల్ ప్రోగ్రామ్స్' అనే మరో సిడిని విడుదల చేసింది.. మీ 'కంప్యూటర్ ఎరా'. గతంలో విడుదల చేయబడిన సిడిల మాదిరిగానే ఇందులోనూ ఇంతవరకూ మీరు కనీవినీ ఎరుగని అరుదైన సాఫ్ట్‌వేర్లని పొందుపరచడం జరిగింది. సిడిలో పొందుపరచబడిన ప్రతీ సాఫ్ట్‌వేర్ గురించి స్క్రీన్‌షాట్‌తో సహా పూర్తి .వివరణ ఇవ్వడం జరిగింది. ఈ సిడి కోసం మీరు వెచ్చించే ప్రతీ రూపాయికీ న్యాయం జరుగుతుందని చెప్పగలం. ఈ సిడి కావలసిన వారు రూ. 300/-లను ఎం.ఓ. ద్వారా ఈ క్రింది అడ్రస్‌కి పంపించండి. అడ్రస్: N. Sridhar, 303, Sai Pavan Nivas, Daieerguda, Kukatpalli, Hyderabad-72. Ph: **9000239948**. (మేగజైన్ ప్రిపరేషన్‌లో ఉన్నప్పుడు ఫోన్ ఆఫ్ చేసి ఉంచబడుతుంది). ప్రొఫెషనల్ కొరియర్‌లో సిడిని పంపిస్తాం.

మీరు రెగ్యులర్‌గా ఉపయోగించే అప్లికేషన్లకు పోర్టబుల్ వెర్షన్లు లభిస్తే వాటిని సిడిలో ఉంచుకుని ఎక్కడైనా పనిచేసుకోవచ్చు.

# మెయిల్ అకౌంట్ల దొంగలు

అప్పటివరకూ బాగానే పనిచేసిన మన మెయిల్ ఐడి సడన్‌గా invalid password అని మెసేజ్ చూపించి లోపలికి లాగిన్ అవకుండా నిలిచిపోతుంది. Caps lock ఆన్ అయిందేమో అని చూస్తే అది బాగానే ఉంటుంది, కీబోర్డ్‌పై ప్రతీ అక్షరాన్నీ జాగ్రత్తగా ప్రెస్ చేస్తూ పాస్‌వర్డ్ ఎంటర్ చేసినా రాంగ్ అనే మెసేజే వస్తుంది. ఇంకేముంది గోవిందా.. మన ఇమెయిల్ ఐడి దొంగతనం చేయబడింది. ఎవరో దొంగిలించి పాస్‌వర్డ్ మార్చేశారని చేతులెత్తేయవలసిందే. అసలు ఇది ఎలా జరిగింది..? మైండ్‌లో సవాలక్ష సందేహాలు.

ఈ తరహా మెయిల్ దొంగతనాలు కూడా ఒక వ్యాపారం, ఒక హాబీ, ఒక శాడిజం, ఒక సాంకేతిక విజ్ఞాన దుర్వినియోగం, ఒక చట్ట విరుద్ధ కార్యకలాపం! మీ మెయిల్ ఐడి లేదా ఆన్‌లైన్ బ్యాంకింగ్ వంటి ఇతర ఐడి, పాస్‌వర్డ్ లను తస్కరించటానికి సంఘవిద్రోహశక్తులు కొన్ని పద్ధతులు అవలంభిస్తారు. వారికి ఊతమిచ్చేది ఇంటర్నెట్‌లో మన ప్రవర్తించే విధానమే!

మెయిల్ అడ్రస్‌లు ఎలా హ్యాక్ చెయ్యబడతాయో ఓ చిన్న ఉదాహరణ చూద్దాం. మీరు యాహూ మెసెంజర్ వాడుతున్నారనుకోండి. "మీకు యాహూ ఫోటోలు కావాలా, అయితే ఈ లింక్ క్లిక్ చేయండి" అని ఒక మెసేజ్ యాహూ అడ్రెస్ (ఉదాహరణకు Yahoo Photos website)తో మీకు చేరుతుంది. అది మీకు ఎలాంటి అనుమానం కలుగకుండా ఎంతో ఆకర్షణీయమైన ఫోటోలను చూపిస్తూ నిజమైన Yahoo Photos website లానే మిమ్మల్ని భ్రమింపచేస్తుంది. ఇంకేముంది మీరు టెంప్ట్ అయ్యి దానిని క్లిక్ చేస్తారు. దానితో మీ యాహూ ఐడి, పాస్ వర్డ్‌లను ఎంటర్ చేయండి యాక్సెస్ కొరకు అని అడగగానే మీరు అమాయకంగా మీ ఐడి, పాస్ వర్డ్ ఎంటర్ చేసేస్తారు కదా! అది చాలు వారికి! వారికి కావలసిన పని మీరు స్వయంగా పూర్తి చేసిపెట్టారు! అపుడు మీకు ఏదో ఒక ఎర్రర్ మెసేజ్ వచ్చి ఇక ఆ సైట్ అలా నిలిచిపోతుంది. లేదా మరో ఫేక్ సైట్ కు రీడైరెక్ట్ చేసేస్తుంది. ఈ లోగా వాళ్ళు మీ యూజర్ ఐడి, పాస్‌వర్డ్ లను స్టోర్ చేసేసుకుంటారు. ఇక మీ మెయిల్ వారి కంట్రోల్ లోకి వెళ్ళిపోతుంది. దానిని (మీ మెయిల్ ఐడి, పాస్ వర్డ్‌లను) వాళ్ళు వేరే వాళ్ళకు (Phishers) సప్లై లేదా అమ్ముకోవటం కూడా చేస్తారు.

ఇదే విధంగా మీరు అవలంబించే కంప్యూటర్ ఇంటర్నెట్ బిహేవియర్ ను కనిపెట్టి మీ ఇతర పాస్‌వర్డ్ లు, క్రెడిట్‌కార్డ్ నెంబర్లను తస్కరించి వాటిని అనేక విధాలుగా దుర్వినియోగం చేయటం జరుగుతుంది. ఈ విధంగా మనం ప్రైవేటుగా రక్షించుకోవలసిన వాటిని మనమే అమాయకంగా వారి పరం చేస్తాం. అందువలన మీకు యాహూ మెసెంజర్‌లో వచ్చే లింక్‌లను ఎట్టి పరిస్థితులలోనూ క్లిక్ చేసి పొరపాటు చేయవద్దు, ఆ మెసేజ్ మీకు బాగా తెలిసిన వారినుండి వచ్చినదై, వారు కన్ఫర్మ్ చేస్తే తప్ప. యాహూ మెసెంజర్ అని మాత్రమే కాదు.. "మీ కంప్యూటర్‌ని 400% స్పీడ్ చేసుకోవాలంటే ఈ లింక్‌ని క్లిక్ చేయండి..", అశ్లీల వీడియో షో చూడాలంటే ఇక్కడ క్లిక్ చేయండి.. ఇలా పలురకాలుగా ప్రలోభపెట్టే లింకులను ఎట్టిపరిస్థితుల్లో క్లిక్ చేయకండి. ఆ లింకులోకి వెళ్లిన వెంటనే ప్రమాదకరమైన html, javascript కోడ్ ఆ వెబ్‌పేజీ ద్వారా మన పిసిలోకి వచ్చి కీలకమైన మన సమాచారాన్ని తస్కరిస్తుంది.

-చిలకపాటి శివరామప్రసాద్


విజేతకాంపిటీషన్స్

## జనరల్ నాలెడ్జ్ బుక్స్ - 2008

For DSC-2008, B.Ed., DIET CET, APPSC, S.I, Constables and Other Exams




Pages:800 Rs.249




Pages:432 Rs.139




Pages:224 Rs.69

పుస్తకాలు కావలసినవారు పుస్తకం ఖరీదుతోపాటు రూ.20(పోస్టేజి) అదనంగా ఎమ్.ఓ చేయువలెను.

BANDLA PUBLICATIONS, 2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-44. Ph: 27673494, Cell: 9963293399


నాసిరకం డివిడిలపై రైట్ చెయ్యబడిన డేటా కొన్ని రోజులు వాడిన తర్వాత తిరిగి రీడింగ్ సమస్యలు ప్రారంభమవుతాయి.

# ప్రశ్నాపత్రాలు

## Satyam ప్రశ్నాపత్రం నమూనా

### Aptitude

1.From a total of 10 bulbs 6 bulbs are working.One has to choose 3 bulbs out of them. what is the probability that all the 3 bulbs will be glowing.

a) 1/6 b) 1/29 c) 1/29 d) 30/29 e) None of these.

2. A sum at a given rate of intrest becomes 1200 in 4 yrs. 2000 in 5 yrs.what was that sum.

a) 2000 b) 1500 c)2500 d) 1800 e) None of the above

Ans... e) None of the above. (sum ....800)

3. Three teams J,K,L . some conditions like J is in the left of K , L is in the middle of K and L and so on.

4. Students fail in at least 2n-p subjects. n is the number of subjects.p is an integer. If total number of failures is 63. what is the number of students.

5. if STRONG is written as ------. Then ENERGY will be written as ------.

6. G,R,S are three towns. If G is North west of S. R is east of S.which city is north most.

7. Side of cube add to 4 feet. what is the volume of cube.

i) 64 inch^3 ii) 128 inch^3 iii) 512 inch^3 iv) None

Ans i) 64 inch^3.

8.Logical reasoning ...If battery is down Razor will not work.

9. If tomato price is hiked by 65%. Apple price by 10%. Tomato is now dearer than apple. Some conclusions.....

10. In a chessboard of 64 squares. Pearls are to be decorated such that each corner has 1 pearl.And each side has three pearls. How many pearls will be required.

11. A number plate has 3 digits. If first digit is always 1. And rest two digits are in ascending order. Total number of differnt numbers that can be given the number plate.

12. Wata interpretation. 3 pie charts and a histogram were given. What is the average ?

13. Number generator... If a given sequence was given to the number generator ,it processes the sequence as....

step 1: Multiply each number by 2.

step 2: sort the numbers in ascending order.

step 3: increase 1st, 3rd and 6th number by 6.

step 4: again sort.

step 5: add 1 to 1st, 2 to 2nd , 3 to 3rd , 5 to 4th, 7 to 5th, 11 to 6th .( Pattern was not given only output sequence was given, you have to identify this pattern.)

If given sequence is input of the number generator. What will be it's state in step 4.

14. Odd one out. Very simple, 4 were geometric figures and last one was a zig-zag.

15. Average of 8 scores is 85. After removing the "maximum" score and next to maximum which is "maximum-2".The average comes out to be 83.What is the maximum.

CADD DIMENSION
CAD/CAM/CAE/GIS/PM
TRAINING/ CONSULTANCY
JOB WORKS
2Dto 3D Conversions, Layouts, Plans Elevations, Analysis, Map Digitition Joinings, LS & CS, Rubber Sheeting, A4 to A0 Auto Cad Plotting.
PROJECT GUIDANCE
FOR FINAL YEAR STUDENTS
Srigiri Complex, IInd floor, Dilsukh Nagar, Hyderabad.
Ph: 66635836, M: 9849855552

ప్రాసెసర్, system bus, ram bus వంటి అన్నింటి వేగాలు సమానంగా ఉంటే అద్భుతమైన స్పీడ్‌ని మనం రుచిచూడవచ్చు.

క్లాస్‌రూమ్

**ఇంతవరకూ..**
పేజ్‌మేకర్ 6.5 వెర్షన్‌లోని వివిధ ఆప్షన్ల గురించి తెలుసుకుంటున్నాం. ఈ నేపథ్యంలో ఇటీవలి కాలంలో సరికొత్త సదుపాయాలతో కూడిన పేజ్‌మేకర్ వెర్షన్ 7ని చాలామంది ఉపయోగించడం ప్రారంభించారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త వెర్షన్‌లో లభిస్తున్న సదుపాయాల గురించి ప్రచురిస్తున్నాం. రెగ్యులర్‌గా ఫాలో అవండి!




## పేజ్‌మేకర్‌లో Index క్రియేట్ చేయడం ఎలా?

పేజ్‌మేకర్‌లో ఇండెక్స్‌ని క్రియేట్ చేసుకోవడానికి అద్భుతమైన ఆప్షన్లు పొందుపరచబడి ఉన్నా వాటిని ఉపయోగించడం అంత సులువు కాదు. ఈ నేపథ్యంలో సులభంగా indexని క్రియేట్ చేసుకోవడం ఎలాగో చూద్దాం.

**పేజ్ ఐకాన్లని కరెక్ట్ పేజీ నెంబర్లకు మార్చడం:**

1. డాక్యుమెంట్‌ని ఓపెన్ చేసి File మెనూలో Document Setupలోకి వెళ్లి Starting page numberని ఈ క్రింది చిత్రంలోని విధంగా 1వ పేజీ ( ఫైల్‌లోని మొదటి పేజీ)కి సెట్ చేయండి.

2. Document Setup డైలాగ్‌బాక్స్‌లోనే Restart Page Numbering అనే ఆప్షన్ డిసేబుల్ చేయబడి ఉండాలి.




**పదాన్ని ఇండెక్స్ చేయడం:**

మీరు ఏ పదాన్ని అయితే index చెయ్యదలుచుకున్నారో ఆ పదాన్ని డాక్యుమెంట్‌లో పేజ్‌మేకర్ text టూల్‌ని ఉపయోగించి సెలెక్ట్ చేసుకుని Ctrl+Alt+Y కీల సముదాయాన్ని ప్రెస్ చేయండి. దీంతో ప్రస్తుతం ఉన్న పేజ్ రిఫరెన్స్‌గా చూపించబడుతూ ఆ పదం ఇండెక్స్‌లో చూపించబడుతుంది. డాక్యుమెంట్‌లో ఇంతవరకూ indexలోకి జతచెయ్యబడిన పదాలను చూడాలంటే Utilities మెనూలో ఉండే Show index అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకుంటే పై చిత్రంలోని విధంగా ఇప్పటివరకూ ఇండెక్స్ చెయ్యబడిన పదాల జాబితా చూపించబడుతుంది. ఇక్కడ నేను ఓ తెలుగు పదాన్ని indexగా ఎంచుకున్నాను కాబట్టి అలా junk charactersగా కన్పిస్తోంది. దీని గురించి చింతించవలసిన అవసరం లేదు. ఏదైనా index entryని ఎడిట్ చెయ్యదలుచుకుంటే




Show index డైలాగ్‌బాక్స్‌లో కన్పించే Edit అనే బటన్‌ని క్లిక్ చేసినట్లయితే ఈ క్రింది చిత్రంలోని విధంగా Edit index అనే మరో డైలాగ్‌బాక్స్ ప్రత్యక్షమవుతుంది. అందులో ఆ ఇండెక్స్ ఎంట్రీ పేరుని మార్చడంతో పాటు page references, cross reference వంటి పలు సెట్టింగులను మనం కోరుకున్న విధంగా మార్పిడి చేసుకోవచ్చు. ఇండెక్స్ ఎంట్రీలను చాలా flexibleగా మార్చుకోవడానికి ఈ edit index డైలాగ్‌బాక్స్ ద్వారా లభించే ఆప్షన్లు ఉపయుక్తంగా ఉంటాయి. ఏదైనా index entryని తొలగించదలుచుకున్నట్లయితే show index డైలాగ్‌బాక్స్‌లో ఆ index entryని సెలెక్ట్ చేసుకుని Remove అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకుంటే సరిపోతుంది. Show index డైలాగ్‌బాక్స్‌లో Capatilize అనే మరో ఆప్షన్ కన్పిస్తుంది. దీన్ని క్లిక్ చేయడం ద్వారా ప్రస్తుతం సెలెక్ట్ చేయబడి ఉన్న index entryని కానీ, అన్ని level 1 ఇండెక్స్ ఎంట్రీలను కానీ, లేదా పబ్లికేషన్‌లోని అన్ని index entryలను కేపిటల్ లెటర్స్‌లోకి మార్చుకోవడానికి వెసులుబాటు లభిస్తుంది.




## Indexని క్రియేట్ చేయబోయే ముందు..

ఒకే బుక్‌కి సంబంధించి పలు ఫైళ్లు వేర్వేరు ప్రదేశాల్లో స్టోర్ చేయబడి ఉన్నట్లయితే వాటన్నింటినీ ఒకే డైరెక్టరీలోకి కాపీ చేసుకోండి. index కోసం క్రియేట్ చేసుకున్న పేజీలను ఓపెన్ చేయండి. Master pagesలో Layout మెనూ ద్వారా కాలమ్ గైడ్‌లను సెటప్ చేయండి. అలాగే Layout మెనూలోనే

### Tracking Cookie అంటే ఏమిటి..?

యాహూ మెయిల్, జీమెయిల్, కంప్యూటర్ ఎరా ఫోరం ఇలా వివిధ సైట్లలోకి లాగిన్ అయినప్పుడు మనం ఎంటర్ చేసే యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లను మళ్లీ మళ్లీ ఎంటర్ చేసే పనిలేకుండా Remember Me అనే బటన్‌ని క్లిక్ చేసినట్లయితే మన కంప్యూటర్లో ఆ యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లు ఒక Cookie రూపంలో స్టోర్ అయి ప్రతీసారీ ఆ వివరాలను ఎంటర్ చేసే శ్రమతప్పిస్తాయి. ఇలా అధికశాతం Cookies మనకు మేలు చేస్తాయి. అయితే మన ప్రమేయం లేకుండానే నెట్ నుండి పాపప్ అడ్వర్‌టైజ్‌మెంట్లని చూపించే పోర్న్, ఇల్లీగల్ సాఫ్ట్‌వేర్ సైట్లు, చివరకు ఆన్‌లైన్‌లో తాజా తెలుగు పాటలు వినడానికి మనం రెగ్యులర్‌గా ఉపయోగించే కొన్ని తెలుగు సైట్ల ద్వారా కూడా tracking cookie అనే మరో మాదిరి కుకీలు మన సిస్టమ్‌లోకి ప్రవేశిస్తుంటాయి. ఈ కుకీలు మనం ఏ తరహా వెబ్‌సైట్లని ఓపెన్ చేస్తున్నామో బ్యాక్‌గ్రౌండ్‌లో సైలెంట్‌గా గమనిస్తూ మనం గేమ్ సైట్లని ఇష్టపడుతున్నామా, సెక్స్ సైట్లని ఇష్టపడుతున్నామా, సినిమా సైట్లని ఇష్టపడుతున్నామా వంటి వివరాలు సేకరించి ఆ వివరాలు అడ్వర్‌టైజింగ్ కంపెనీకి పంపించి ఇకపై మనకు అదే మాదిరి అడ్వర్‌టైజ్‌మెంట్లు స్క్రీన్‌పై చూపించబడేలా చేస్తుంటాయి. Spybot Search & Destroy అనే ప్రోగ్రామ్‌ని సిస్టమ్‌ని స్కాన్ చేసి ఈ tracking cookiesని మన కంప్యూటర్ నుండి తొలగించుకోవచ్చు.

**ViewSonic 21 అంగుళాల సిల్వర్ ఫ్రేమ్ కలిగిన వైడ్ స్క్రీన్ LCD మోనిటర్ 15,000 వరకూ ధర పలుకుతోంది.**

ఉండే autoflow అనే ఆప్షన్‌ని టిక్ చేయండి. ఇప్పుడు ఫైల్‌లోని మొదటిపేజీకి వెళ్లి.. Utilities మెనూలో ఉండే Book అనే ఆప్షన్‌ని ఉపయోగించి book listని క్రియేట్ చేయండి. బుక్‌లిస్ట్‌లో కావలసిన ఫైళ్లని జతచేసి క్రియేట్




చేసిన తర్వాత మళ్లీ Utilities మెనూలోనే ఉండే Create Index అనే ఆప్షన్‌ని క్లిక్ చేస్తే ఓ డైలాగ్‌బాక్స్ వస్తుంది. అందులో Formats అనే బటన్‌ని క్లిక్ చేయండి. అక్కడ Include section headings అనే ఆప్షన్‌ని టిక్ చేయండి. ఇప్పుడు Between pages #s అనే ఫీల్డ్‌లో ఇప్పటికే ఉన్న టెక్స్ట్‌ని సెలెక్ట్ చేసి దాని బదులు , మరియు ఒక స్పేస్‌ని ఎంటర్ చేయండి. ఇప్పుడు OK బటన్ ప్రెస్ చేస్తే పేజ్‌మేకర్ ఇండెక్స్‌ని జనరేట్ చేస్తుంది. Index తయారుచేయబడిన తర్వాత కర్సర్‌ని మొదటి పేజీలో మొదటి కాలమ్‌లో ఉంచి మౌస్‌తో క్లిక్ చేస్తే index మొత్తం కాలమ్‌ల వారీగా ఆటోమేటిక్‌గా పరుచుకుంటుంది.

## Index కోసం ప్రత్యేకమైన స్టైల్ సృష్టించడం

మనం క్రియేట్ చేసుకున్న index ఎంట్రీలు లోపలి మేటర్‌కి భిన్నంగా ప్రత్యేకమైన ఫాంట్, పేరాగ్రాఫ్ స్టైళ్లలో చూపించబడాలంటే Index కోసం ప్రత్యేకమైన styleని క్రియేట్ చేసుకోవలసి ఉంటుంది. అదెలాగంటే పేజ్‌మేకర్‌లో Type మెనూలో ఉండే Defile Styles అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి Body text గానీ లేదా caption అనే ఏదో ఒక styleని ఎంపిక చేసుకుని Edit బటన్ క్లిక్ చేయండి. ఇప్పుడు ప్రత్యక్షమయ్యే Style Options డైలాగ్‌బాక్స్‌లో Name అనే ప్రదేశం వద్ద Index అని పేరు టైప్‌చేసి, ఆయా ఇండెక్స్ ఎంట్రీలు ఏ




ఫాంట్‌లో చూపించబడాలో ఎంపిక చేసుకోవడానికి Char అనే బటన్‌ని ప్రెస్ చేసి ఫాంట్ స్టైల్, సైజ్, leading, bold, italic వంటి ప్రాపర్టీలను ఎంచుకోండి. అలాగే Para అనే బటన్‌ని క్లిక్ చేసి ఆ కొత్త index styleకి ఏ పేరాగ్రాఫ్ స్పెసిఫికేషన్లు అప్లై చెయ్యబడాలో సెట్ చేసి OK బటన్ ప్రెస్ చేస్తే Index పేరిట కొత్త స్టైల్ క్రియేట్ అయిపోతుంది. దాన్ని మనం ఇంతకుముందు క్రియేట్ చేసుకున్న index ఎంట్రీలకు అప్లై చేస్తే సరిపోతుంది.

## Table of Contents క్రియేట్ చేయడం ఎలా?

పేజ్‌మేకర్‌లో డాక్యుమెంట్లని డిజైన్ చేసేటప్పుడు సహజంగా 4 పేజీలకన్నా ఎక్కువ పేజీలు ఉన్నట్లయితే ఏ పేజీలో ఏముందో సులభంగా తెలుసుకోగలిగేలా Table of contentsని క్రియేట్ చేసుకుంటే బాగుంటుంది. అదెలాగంటే పేజీలోని ఏ పదాన్ని అయితే TOCలో పొందుపరచదలుచుకున్నారో ఆ పదాన్ని సెలెక్ట్ చేసుకుని Type మెనూలో ఉండే Paragraph అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకోండి. వెంటనే ప్రత్యక్షమయ్యే డైలాగ్‌బాక్స్‌లో Include in table of




contents అనే ఆప్షన్‌ని టిక్ చేస్తే సరిపోతుంది. ఇలా table of contentsలో మీరు ఏయే ఎంట్రీలనైతే పొందుపరచదలుచుకున్నారో ఆయా పదాలను ఎంపిక చేసుకుని పైన చెప్పిన విధంగా include చేయండి.

ఇప్పుడు table of contents కోసం ఎంట్రీలు రెడీగా ఉన్నాయి. ఇక TOC క్రియేట్ చేయాలంటే Utilities మెనూలో ఉండే Create TOC అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకోండి. ఆ వెంటనే ప్రత్యక్షమయ్యే డైలాగ్‌బాక్స్‌లో TOCకి మీకు నచ్చిన పేరు ఇవ్వండి. అలాగే ఆ క్రిందనే ఎంట్రీకి ముందు పేజీ నెంబర్ కావాలా, తర్వాత పేజీ నెంబర్ కావాలా ఎంచుకుని Between entry and




page number అనే బాక్స్‌లో మాత్రం తప్పనిసరిగా పై చిత్రంలోని విధంగా ^t అనే అక్షరాలు ఉండేలా జాగ్రత్త తీసుకోండి. దీనివల్ల TOC ఐటమ్ ఎంట్రీకి పేజ్ నెంబర్‌కి మధ్య పేజ్‌మేకర్ ..... అనే విధంగా ఆటోమేటిక్ చుక్కలు పెడుతుంది. ఇప్పుడు OK బటన్ ప్రెస్ చేసి కర్సర్‌ని పేజీ మొదట్లో పెట్టి మౌస్‌తో క్లిక్ చేస్తే TOC అక్కడ పొందుపరచబడుతుంది. మరింత సమాచారంతో మళ్లీ వచ్చే సంచికలో కలుద్దాం.

## గూగుల్ టూల్‌బార్‌లో బుక్ మార్క్‌లు చేసుకోండి

ఇంటర్నెట్‌ని బ్రౌజ్ చేస్తున్నప్పుడు మనకు నచ్చిన వెబ్‌సైట్ ఏదైనా తారసపడితే సహజంగా మనం Firefoxలోనో, Internet Explorerలోనో దాన్ని బుక్‌మార్క్‌గా సేవ్ చేసుకుంటాం. ఇలా మన కంప్యూటర్లోనే బుక్‌మార్క్‌లను సేవ్ చేసుకోవడం వల్ల భవిష్యత్‌లో సిస్టమ్ ఫార్మేట్ చేసినప్పుడు వాటిని నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ నేపధ్యంలో toolbar.google.com అనే సైట్‌కి వెళ్లి గూగుల్‌టూల్‌బార్‌ని డౌన్‌లోడ్ చేసుకుని మీ బ్రౌజర్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని మీకు నచ్చిన వెబ్‌సైట్లని మీ గూగుల్ ఇమెయిల్ అకౌంట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే పదిలంగా స్టోర్ చెయ్యబడేలా సేవ్ చేసుకోవచ్చు.

## ఈ నెల తెలుగు పదం

http://telugupadam.org అనే వెబ్‌సైట్‌లో వివిధ ఆంగ్లపదాలకు సమానార్థాలు గల తెలుగు పదాలను ఆవిష్కరిస్తూ తెలుగు భాషకు సేవ చేయడం జరుగుతోంది. వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతీనెలా ఓ తెలుగు పదాన్ని ఇక్కడ మీకు పరిచయం చేయడం జరుగుతుంది.

**Source** — **మూలం**

Ulead Cool3D అనే సాఫ్ట్‌వేర్ ద్వారా టెక్స్ట్ 3D ఎఫెక్ట్‌లతో డిజైన్ చెయ్యబడేలా డిజైన్ చేసుకోవచ్చు.

ఇవీ... ఇవీ...

# స్మార్ట్ థింగ్స్

**చిట్టి చిట్కాలను వివరంగా తెలిపే విశిష్ట శీర్షిక**

## కొన్ని సాఫ్ట్‌వేర్లు ఇన్ స్టాల్ చేశాక రీస్టార్ట్ ఎందుకు?

Windows ఆపరేటింగ్ సిస్టమ్‌లో ఏంటీవైరస్, సర్వీస్ ప్యాక్‌లు, security patchలు వంటి అనేక ప్రోగ్రాములను ఇన్‌స్టాల్ చేసిన తర్వాత.. "ఆ కొత్త మార్పులు అప్లై కావాలంటే సిస్టమ్‌ని రీస్టార్ట్ చెయ్యాలి" అనే మెసేజ్ చూపించబడుతుంది. అసలు restart ఎందుకు చెయ్యాలో ఎప్పుడైనా ఆలోచించారా? ముఖ్యమైన విండోస్ సిస్టమ్ ఫైళ్లు అప్‌డేట్ చెయ్యబడినట్లయితే, లేదా ఆయా ఫైళ్లపై ప్రభావం చూపించే ఏంటీవైరస్ వంటి ప్రోగ్రాములు ఆయా ముఖ్యమైన ప్రాసెస్‌లతో పాటు జతచేయబడాలంటే ఆ ముఖ్యమైన ఫైళ్లు ప్రస్తుతం మెమరీలో లోడ్ అయి ఉంటాయి కాబట్టి అప్‌డేట్ చెయ్యడం వీలుపడదు. అలాంటి సందర్భంలో Windowsని రీస్టార్ట్ చేస్తేనే అప్‌డేట్ అవడం పూర్తవుతుంది. కొన్నిసార్లు మనం ప్రస్తుతం ఏ సాఫ్ట్‌వేర్ అయితే ఇన్‌స్టాల్ చేశామో/ ఏ సాఫ్ట్‌వేర్ అయితే రీస్టార్ట్ కోరుతోందో అది ఏదైనా బైనరీ ఎగ్జిక్యూటబుల్ ఫైల్ సహాయాన్ని తీసుకున్నా కూడా ఇలా రీస్టార్ట్ చెయ్యమని కోరుతుంది.




## My Computerలో డ్రైవ్‌లు కన్పించకుండా..

మీ హార్డ్‌డిస్క్‌లో ఉన్న C, D, E, F వంటి పార్టీషన్లు ఇతరులకు కన్పించకుండా దాచిపెట్టదలుచుకుంటే వేరే సాఫ్ట్‌వేర్ ఏదీ అవసరం లేకుండానే విండోస్‌లో ఓ చిట్కా వాడవచ్చు. Control Panel>Administrative Toolsని క్లిక్ చేసి తర్వాత Computer Managementని క్లిక్ చేయండి. ఆ తర్వాత వచ్చే విండోలో Storage>Disk Management అనే ఆప్షన్‌ని క్లిక్ చేస్తే కుడిచేతి వైపు వివిధ పార్టీషన్ల వివరాలు చూపించబడతాయి. ఇప్పుడు మీరు ఏ డ్రైవ్‌నైతే My Computerలో కన్పించకుండా దాచిపెట్టదలుచుకున్నారో దానిపై రైట్‌క్లిక్ చేసి Change Drive Letter and Paths అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి వెంటనే ప్రత్యక్షమయ్యే డైలాగ్‌బాక్స్‌లో Remove అనే బటన్‌ని క్లిక్ చేయండి. దీనితో ఆ డ్రైవ్ భద్రంగా ఉంటుంది కానీ My Computerలో మాత్రం కన్పించదు. అది మళ్లీ చూపించబడాలంటే మళ్లీ పై పద్ధతిలోనే Change Drive Letter and pathsఅనే బాక్స్‌లోకి వెళ్లి Add అనే బటన్ క్లిక్ చేసి డ్రైవ్ లెటర్ ఇవ్వాలి.




## Command Prompt కూడా లోపలే వచ్చేలా..

కమాండ్ ప్రాంప్ట్ నుండి ఏదైనా ప్రోగ్రామ్‌ని రన్ చేయాలంటే start>run>cmd అని టైప్‌చేసి కమాండ్ ప్రాంప్ట్ షెల్‌ని వేరే విండోలో ఓపెన్ చేసుకోవలసి వస్తుంది కదా! అలా కాకుండా Windows Explorerలోనే కమాండ్ ప్రాంప్ట్ షెల్ కూడా ఒక భాగంగా ఈ క్రింది చిత్రంలో విధంగా రావాలంటే..




http://www.codeproject.com/KB/cs/CommandBar/CommandBarSetup.zip అనే లింకులో లభించే Command Prompt explorer bar అనే ఉచిత ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోండి. ఇప్పుడు My Computerలోకి వెళ్లి Ctrl+M అనే షార్ట్‌కట్‌ని టైప్ చేస్తే My Computerలోనే క్రింది భాగంలో కమాండ్ ప్రాంప్ట్ ప్రత్యక్షమవడంతో పాటు మనం ఫోల్డర్లని బ్రౌజ్ చేసే కొద్దీ ఆటోమేటిక్‌గా కమాండ్ ప్రాంప్ట్ వద్ద కూడా పాత్ దానికదే మారిపోతుంటుంది. కమాండ్ ప్రాంప్ట్‌లో ఎక్కువగా పనిచేసేవారికి ఈ చిన్న టూల్ చాలా ఉపయుక్తంగా ఉంటుంది. ట్రై చేసి చూడండి.

## వెబ్‌కామ్‌ని పలు అప్లికేషన్లలో వాడడం

మీరు వెబ్‌కెమెరా డ్రైవర్లతోపాటు వచ్చే AM Cap వంటి ప్రోగ్రాములోనో, ఇతర వీడియో ఎడిటింగ్ ప్రోగ్రామ్‌లోనో webcamని సోర్స్‌గా తీసుకుని ప్లే చేస్తున్నట్లయితే అదే సమయంలో యాహూ మెసెంజర్ వంటి ప్రోగ్రాముల్లో వీడియో ఛాట్ చేసుకోవడానికి webcamని ఉపయోగించడానికి వీలుపడదు. ఈ సమస్యని పరిష్కరించి మీ దగ్గర ఉన్న ఒకే webcamని ఒకే సమయంలో పలు అప్లికేషన్లలో ఉపయోగించాలంటే http://download.manycam.com/ అనే సైట్‌లో లభించే Many.Cam అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. ఈ ప్రోగ్రామ్‌ని ఇన్‌స్టాల్ చేసిన తర్వాత యాహూ మెసెంజర్ వంటివాటిలో ManyCam Virtual Webcamని డీఫాల్ట్ webcamగా ఎంచుకోవాలి. ఈ సాఫ్ట్‌వేర్ cam ద్వారా అవతలి వ్యక్తికి పలు ఎఫెక్టులు చూపించడానికి కూడా వీలు కల్పిస్తుంది.




**ల్యాప్‌టాప్ DDR-2 రామ్ మాడ్యూల్ 1900 వరకూ ధర పలుకుతోంది. ల్యాప్‌టాప్‌లో వీలైనంత ఎక్కువ రామ్ వేసుకోవడం మంచిది.**

## ప్రమాదకరమైన ActiveXలు మీ పిసిలో ఉన్నాయా?

Internet Explorer సురక్షితమైనది కాదని, Firefox 3.0 వంటి లేటెస్ట్ బ్రౌజర్ వాడమని ఎంతమందికి ఎన్నిసార్లు చెప్పినా ఇంకా దాదాపు అందరూ అది వాడుతూనే ఉన్నారు. ఏం చేద్దాం. సరే అసలు విషయానికి వస్తే IEలో ఉన్న అతి పెద్ద సెక్యూరిటీలోపం ActiveX controlsని సపోర్ట్ చెయ్యడం. మనం ఏదైనా అనుమానాస్పదమైన వెబ్‌సైట్‌కి కనెక్ట్ అయినప్పుడు ఏదో




ఒక రూపంలో మన సిస్టమ్‌లోకి డేంజరస్ activeX కంట్రోల్లు వచ్చి చేరుతుంటాయి. కనీసం అవి ఉన్నాయన్న విషయం కూడా మనకు తెలియదు. మరో పక్క, అవి నెట్‌కి కనెక్ట్ అయినప్పుడల్లా మన కంప్యూటర్లోకి వైరస్‌లు, స్పైవేర్లని తీసుకువచ్చి పడేస్తుంటాయి. ఈ ఆర్టికల్ రాసేవరకూ నా పిసిలోనూ డేంజరస్ ActiveX controls ఉన్నాయన్న విషయం తెలియదంటే మనం ఎంత అజాగ్రత్తగా ఉంటున్నామో అర్థం చేసుకోండి. దయచేసి Internet Explorer వాడడం మానేయండి. ఇప్పటికే IE ద్వారా మన పిసిలోకి చేరిన ఏదైనా ప్రమాదకరమైన ActiveX కంట్రోల్‌ని గుర్తించాలంటే http://portal.erratasec.com/axb/AxBan.exe అనే సైట్‌లో ఉండే చిన్న టూల్‌ని డౌన్‌లోడ్ చేసుకుని రన్ చేయండి. అది పై చిత్రంలో విధంగా మన పిసిలో డేంజరస్ activeXలు ఉంటే ఎర్రరంగులో చూపిస్తుంది. వాటిని సెలెక్ట్ చేసుకుని KillBit All అనే బటన్‌ని క్లిక్ చేస్తే ఆ activeXలు డిసేబుల్ అవుతాయి.

## DoubleClick.net ఏడ్‌లు ఇకపై రాకుండా..

www.andhravilas.com వంటి అనేక ప్రముఖ సైట్లని బ్రౌజ్ చేసేటప్పుడు మన ప్రమేయం లేకుండానే మనవద్ద Popup blocker ఉన్నా కూడా ad.yieldmanager.com, doubleclick.com వంటి అడ్వర్‌టైజ్‌మెంట్ సైట్ల నుండి క్షణాల్లో మన స్క్రీన్‌పై ప్రకటనలు ప్రత్యక్షమవుతుంటాయి. ఇలాంటి ప్రకటనలు




ఎలా అడ్డుకోవాలో తెలియక చాలామంది తలపట్టుకుంటుంటారు. చాలా సింపుల్! windows>system32>drivers>etc అనే ఫోల్డర్‌లో ఉండే **hosts** అనే ఫైల్‌ని notepad ప్రోగ్రామ్‌తో ఓపెన్ చేసి ఆ ఫైల్‌లో చివర్లో ఈ క్రింది లైన్లు జతచేసి, ఆ ఫైల్‌ని సేవ్ చేయండి సరిపోతుంది.

**127.0.0.1 ad.doubleclick.net**

**127.0.0.1 ad.yieldmanager.com**

అంతే ఇకపై doubleclick, yieldmanager వంటి అడ్వర్‌టైజ్‌మెంట్ సర్వర్ల ద్వారా లోడ్ అయ్యే ప్రకటనలు మీరు నెట్ బ్రౌజ్ చేస్తుండగా ఓపెన్ అయి చిరాకుపెట్టడం నిలిచిపోతుంది, ఆ మేరకు నెట్ బ్యాండ్‌విడ్త్ ఆదా అవుతుంది.

## Zero Filling అంటే ఏమిటి?

మీ కంప్యూటర్‌ని వేరొకరికి అమ్ముతున్నారనుకుందాం. అందులో అంతకు ముందు అత్యంత కీలకమైన సమాచారం స్టోర్ చేసి ఉన్నారనుకుందాం. సహజంగా మనందరం హార్డ్‌డిస్క్‌ని ఫార్మేట్ చేస్తే గొడవ వదిలిపోతుంది అని అమ్మే ముందు కేవలం హార్డ్‌డిస్క్‌ని ఫార్మేట్ చేసి అమ్ముతుంటారు. కానీ ఫార్మేట్ చేయబడిన హార్డ్‌డిస్క్‌ల నుండి కూడా డేటాని రికవర్ చెయ్యగలిగే సాఫ్ట్‌వేర్లు ప్రస్తుతం అందుబాటులో ఉన్న తరుణంలో.. అసలు డేటా వెనక్కి తీసుకురాలేనంతగా చెరిపివేయడం ఎలా? అలా చెరిపివేసే మార్గమే Zero filling. అన్ని పార్టీషన్ల సమాచారాన్నీ, MBRని తొలగించి ప్రతీ byte స్టోరేజ్ ప్రాంతంలోనూ null character (0)తో నింపడాన్నే Zero Filling అంటారు. ఇలా చేయడం ద్వారా హార్డ్‌డిస్క్‌లో గతంలో ఉన్న సమాచారం రికవర్ చెయ్యడానికి వీల్లేకుండా పూర్తిగా తుడిచిపెట్టుకుపోతుంది. పలు డిస్క్ మేనేజ్‌మెంట్ టూల్స్ ఈ zero filling ఆప్షన్‌ని సైతం అందిస్తున్నాయి.

## ఒకే LAN కార్డ్, రెండు కాన్ఫిగరేషన్లు కావాలా?

మీకు రెండు ఇంటర్నెట్ కనెక్షన్లు ఉన్నాయనుకుందాం. ఒక నెట్ పనిచేయకపోతే మరొకటి LAN కార్డ్‌కి కనెక్ట్ చేసుకుంటున్నారనుకుందాం. ఒక నెట్‌కి IP అడ్రస్ ఆటోమేటిక్‌గా వచ్చేది అయితే, మరో నెట్‌కి IP, Subnet, Gate-




way వంటి వివరాలను మీరు స్వయంగా ఇవ్వవలసి ఉంటుందనుకుందాం. ఒక నెట్ నుండి మరో నెట్‌కి మారవలసిన వచ్చినప్పుడల్లా IP అడ్రస్ సెట్టింగులను కాన్ఫిగర్ చెయ్యడానికే చాలా టైమ్ తీసుకుంటూ చిరాకు వస్తుంది కదా! దీనికి పరిష్కారంగా **www.netsetman.com** అనే సైట్‌లో లభించే NetSetMan అనే ఉచిత సాఫ్ట్‌వేర్‌ని డౌన్‌లోడ్ చేసుకుని రెండు కాన్ఫిగరేషన్లని ముందు సేవ్ చేసి పెట్టుకుంటే ఒక నెట్ నుండి మరో నెట్‌కి మారవలసి వచ్చినప్పుడు సింపుల్‌గా Activate అనే ఒక్క బటన్‌తో మారిపోవచ్చు.


## రిజిస్ట్రీ టిప్స్ వీడియో సిడి మిస్ అవకండి

విండోస్ రిజిస్ట్రీలో చిన్న చిన్న మార్పులు చేయడం ద్వారా అద్భుతమైన ఫలితాలను పొందవచ్చన్నది చాలామందికి తెలిసిన విషయమే! అయితే రిజిస్ట్రీపై సరైన అవగాహన లేకపోవడం వల్ల, ఎలా ఎడిట్ చేయాలో తెలియకపోవడం వల్ల చాలామంది దాని జోలికి వెళ్లరు. ఈ నేపథ్యంలో మొట్టమొదటిసారి తెలుగులో నాలుగున్నర గంటలకు పైగా ఆడియో వివరణతో కూడిన వీడియో గల సిడిని మీ అభిమాన పత్రిక 'కంప్యూటర్ ఎరా' విడుదల చేసింది. నూటికి నూరుశాతం ప్రాక్టికల్‌గా నేరుగా మీరు వీడియో చూస్తూ ఎడిట్ చేసుకోగలిగేలా ఎంతో వివరణాత్మకంగా రూపొందించిన ఈ వీడియో సిడి ధర రూ. 300/-. ఈ సిడి కావలసిన వారు క్రింది చిరునామాకు ఆ మొత్తాన్ని మనియార్డర్ (ఎం.ఓ) ద్వారా పంపి కొరియర్‌లో సిడిని పొందగలరు. N. Sridhar, Flat No: 303, Sai Pavan Nivas, Daieerguda, Kukatpalli, Hyderabad. Ph: **9000239948**. మేగజైన్ ప్రిపరేషన్‌లో బిజీగా ఉన్నప్పుడు ఫోన్ ఆఫ్ చేసి ఉంచబడుతుంది.


ల్యాప్‌టాప్ స్క్రీన్‌పై గీతలు పడకుండా Scratch Guard వంటి పొరలు వేయించుకోవడం ఉత్తమం.. మార్కెట్లో రూ.700లకు లభిస్తోంది.

CM K




M. Ruthvik




CM K




# ఫ్రీ సిడి/డివిడి రైటింగ్ ప్రోగ్రామ్స్

మన కంప్యూటర్ మీద మనమే భారం వేసుకుంటూ 'పిసి ఎందుకో స్లోగా పనిచేస్తోందండీ' అంటూ బాధపడడం మనకే చెల్లింది. అవును చాలామంది పిసి యూజర్లు తమకు అవసరం ఉన్నా లేకపోయినా ఎక్కువ సిస్టమ్ వనరులను తినేసే ప్రోగ్రాములను వేసుకుని పిసిని మరింత స్లో చేసుకుంటూ ఉంటారు. ఇలా వృధాగా వేసుకునే ప్రోగ్రాముల్లో Nero Burning ROM ఒకటి. ఇది భారీ మొత్తంలో సిస్టమ్ వనరులను హరించడంతోపాటు విండోస్ startup లోనూ, రిజిస్ట్రీలోనూ పలు కీలను క్రియేట్ చేసి మొత్తానికే పిసి పనితీరుని హరిస్తుంది. అదీగాక సిడి/డివిడి రైటర్‌తో OEM వెర్షన్‌గా లభించే ఉచిత వెర్షన్ మినహాయించి చాలామంది నెట్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని వేసుకునే Nero 8 Ultimate వంటివన్నీ ఎక్కువ ఖరీదైన కమర్షియల్ వెర్షన్లు.

అసలు మన లక్ష్యమేమిటి..? సిడిలను, డివిడిలను రైట్ చేసుకోవడమే కదా! అది కొన్ని నిముషాల పని. దానికి ఏ ప్రోగ్రామ్ అయితేనేం, సరిగా రైట్ చెయ్యగలిగితే సరిపోతుంది కదా! అలాంటప్పుడు Nero కన్నా తక్కువ సైజ్‌లో, విండోస్‌పై తక్కువ భారాన్ని మోపుతూ ఉండే ఉచిత ప్రోగ్రాములను ఉపయోగించడంలో అభ్యంతరమేమిటి? నెట్‌లో అందుబాటులో ఉన్న పలు ఉచిత CD/DVD రైటింగ్ ప్రోగ్రాములను ఇప్పుడు పరిశీలిద్దాం.

**Img Burn:** http://www.imgburn.com/ అనే వెబ్‌సైట్‌లో లభించే ImgBurn అనే ప్రోగ్రామ్ అద్భుతమైన సిడి/డివిడి రైటింగ్ ప్రోగ్రామ్. దీని



సాయంతో సిడి, డివిడిలనే కాకుండా HD DVD, Blu-ray డిస్క్‌లను సైతం రైట్ చేసుకోవచ్చు. BIN, DI, DVD, GI, IMG, ISO, MDS, NRG, PDI వంటి పలు రకాల సిడి/డివిడి image ఫార్మేట్లని ఈ ప్రోగ్రామ్ సపోర్ట్ చేస్తుంది. Win 95తో మొదలుపెట్టి Win Vista వరకూ అన్ని OSలలో ఇది పనిచేస్తుంది. ఇంత శక్తివంతమైన ఉచిత సిడి రైటింగ్ సాఫ్ట్‌వేర్ సైజ్ Nero మాదిరిగా వందల MBల్లో ఉంటుందని భయపడకండి. కేవలం 1.5 MB సెటప్ ఫైల్ ఇది. కళ్లు మూసి తెరిచేటంతలో డౌన్‌లోడవుతుంది.

**InfraRecorder:** http://infrarecorder.sourceforge.net/ అనే సైట్‌లో లభించే కేవలం 2.56MB సైజ్ కలిగిన మరో సిడి/డివిడి రైటింగ్ ప్రోగ్రామ్ ఇది. దీనితో ఆడియో, డేటా, mixed-mode డిస్క్‌లను రైట్ చేసుకోవచ్చు. Dual-layer DVDలపై కూడా ఇది రైట్ చెయ్యగలుగుతుంది. ISO, BIN/CUE వంటి డిస్క్ image ఫార్మేట్లని ఈ ప్రోగ్రామ్ సపోర్ట్ చేస్తుంది.

**CDBurner XP:** ఈ ప్రోగ్రామ్ కూడా CD, DVD, Blu-Ray, HD-DVD ఫార్మేట్లకు చెందిన డిస్క్‌లను రైట్ చెయ్యగలుగుతుంది. అలాగే ISO ఇమేజ్‌లను రైట్ చేసుకోవచ్చు, క్రియేట్ చేసుకోవచ్చు. ఆడియో సిడిలను రైట్ చేసేటప్పుడు ట్రాక్‌ల మధ్య గ్యాప్‌లు కావాలంటే ఉంచుకోవచ్చు అవసరం లేదనుకుంటే తొలగించుకోవచ్చు. డిస్క్ రైటింగ్ పూర్తయిన తర్వాత డేటా వెరిఫై చేసుకోవచ్చు. బూటబుల్ డిస్క్‌లు క్రియేట్ చేసుకోవచ్చు. BIN, NRG ఫార్మేట్లలో ఉన్న డిస్క్ ఇమేజ్‌లను ISO ఫార్మేట్‌లోకి కన్వర్ట్ చేసుకోవచ్చు. Win 2000/XP/2003 Server/Vista ఆపరేటింగ్ సిస్టమ్‌లపై ఇది పనిచేస్తుంది. 1.9MB సైజ్ కలిగిన ఈ ప్రోగ్రామ్‌ని http://www.cdburnerxp.se/index.php అనే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**Ultimate CD/DVD Burner:** చాలా సింపుల్‌గా ఉండే మరో ప్రయోజనకరమైన సిడి/డివిడి రైటింగ్ సాఫ్ట్‌వేర్ ఇది. దీన్ని http://www.mispbo.com/burner.htm అనే సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అన్ని రకాల (USB 2.0, Firewirie) సిడి/డివిడి రైటర్లని ఈ ప్రోగ్రామ్ సపో




ర్ట్ చేస్తుంది. డేటా బ్యాకప్ తీయడం, ఏ తరహా డిస్క్‌నైనా రైట్ చేయడం, ఫొటోసిడి ఆల్బమ్‌లను సృష్టించగలగడం, ISO సిడి ఇమేజ్‌లను తయారు చేయగలగడం వంటి పలు సదుపాయాలు కలిగిన ఈ ప్రోగ్రామ్ కేవలం 500KB పరిమాణం మాత్రమే కలిగి ఉంటుంది.

**Quick Burn:** వేరే సెషన్ నుండి డేటాని ఇంపోర్ట్ చేసుకోగలిగే multisession సపోర్ట్ కలిగిన ఈ ప్రోగ్రామ్ రీరైటబుల్ సిడిలను normal, quick modeలలో erase చెయ్యగలుగుతుంది. దీని సాయంతో ISO ఇమేజ్‌లను, బూటబుల్ డిస్క్‌లను క్రియేట్ చేసుకోవచ్చు. అలాగే ఫైల్లని ఈ ప్రోగ్రామ్‌లోనే explore చేసుకోవచ్చు. అన్ని రకాల సిడి/డివిడి రైటర్లని సపోర్ట్ చేసే ఈ ప్రోగ్రామ్ కేవలం 680KB పరిమాణం మాత్రమే కలిగి ఉంటుంది. దీన్ని http://www.softpedia.com/get/CD-DVD-Tools/Data-CD-DVD-Burning/ghosthunter-QuickBurn.shtml నుండి పొందొచ్చు.

**DeepBurner Free Portable:** పెన్‌డ్రైవ్‌లో అయినా ఎక్కడికైనా కాపీచేసుకువెళ్లి ఉపయోగించుకోగల సిడి/డివిడి రైటింగ్ ప్రోగ్రామ్ ఇది.




దీని సాయంతో సిడి/డివిడిలను రైట్ చేసుకోవడంతోపాటు బ్యాకప్ తీసుకోవచ్చు. దీన్ని http://www.deepburner.com/?r=download అనే సైట్ నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రయత్నించి చూడండి.

**Vista Ultimate ఆపరేటింగ్ సిస్టమ్ వాడుతున్న వారు Sidebar Gadgets ద్వారా అదనపు సదుపాయాలు పొందవచ్చు**




# డిస్క్ పార్టీషన్లు

హార్డ్‌డిస్క్‌ని మన స్టోరేజ్ అవసరాలకు తగ్గట్లుగా వివిధ భాగాలుగా (డ్రైవ్‌లుగా) విడగొట్టుకోవచ్చన్న విషయం తెలిసిందే కదా! ఇలాంటి భాగాలను పార్టీషన్లని పిలుస్తుంటారు.

పార్టీషన్లని ప్రధానంగా మూడు రకాలుగా వర్గీకరిస్తారు. 1. Primary 2. Extended 3. Logical పార్టీషన్లు.

## పార్టీషన్ల నిర్మాణం

ప్రస్తుతం అందరూ Win XP సెటప్ సిడితో పార్టీషన్లని క్రియేట్ చేయడం వల్ల అసలు ప్రైమరీ పార్టీషన్ అంటే ఏమిటి, extended పార్టీషన్ అంటే ఏమిటి అన్న లాజిక్ చాలామందికి తెలియడం లేదు. హార్డ్‌డిస్క్‌లో




మొట్టమొదటి పార్టీషన్‌ని (మొట్టమొదట క్రియేట్ చెయ్యబడేది కూడా) Primary పార్టీషన్ అంటారు. పై చిత్రాన్ని నిశితంగా చూస్తే ఈ లాజిక్ మీకు సులభంగా అర్థమవుతుంది. FDISKని ఉపయోగించి పార్టీషన్లని క్రియేట్ చేసేటప్పుడు ఖచ్చితంగా పై క్రమంలోనే పార్టీషన్లు క్రియేట్ చేయాలి. అంటే FDISKని రన్ చేసిన వెంటనే ముందు Create Primary partition అనే ఆప్షన్‌ని ఉపయోగించి ప్రైమరీ పార్టీషన్‌ని క్రియేట్ చేసి, తిరిగి మెయిన్ మెనూకి వచ్చి Create Extended partition ఆప్షన్ ద్వారా ప్రైమరీ పార్టీషన్‌కి కేటాయించగా మిగిలి ఉన్న స్పేస్‌ని Extendedగానూ, దాన్ని పలు లాజికల్ పార్టీషన్లుగానూ క్రియేట్ చేయాలి. అయితే FDISK 60GBకి మించిన హార్డ్‌డిస్క్‌లను సపోర్ట్ చెయ్యకపోవడం వల్ల, అలాగే కేవలం FAT16, FAT32 ఫైల్ సిస్టమ్‌లను మాత్రమే సపోర్ట్ చెయ్యడం వల్ల దాని వినియోగం నిలిచిపోయింది. ఇప్పుడు అందరూ XP Setup సిడి సహాయంతో FDISK కన్నా




చాలా సులభంగా పార్టీషన్లు క్రియేట్ చేసుకోగలుగుతున్నారు. అయితే మీరు XPసిడితో పార్టీషన్లు సృష్టించుకున్నా మొట్టమొదట చేయబడే పార్టీషన్ primary partitionగా పరిగణించబడుతుంది. అదిపోనూ మిగతా స్పేస్ Extended పార్టీషన్‌గా అంతర్గతంగా లెక్కలోకి తీసుకోబడి ఆ extended పార్టీషన్లని తిరిగి లాజికల్ పార్టీషన్లుగా సృష్టించుకోవడానికి అవకాశం కల్పించబడుతుంది. కేవలం కష్టంగా ఉండే FDISK ఇంటర్‌ఫేస్ మాత్రమే తొలగించబడింది.

### ఇంత స్పేస్ వేస్ట్..

మీ కంప్యూటర్లో XP ఆపరేటింగ్ సిస్టమ్‌ని NTFS ఫైల్ సిస్టమ్‌లో కాకుండా FAT 32 ఫైల్‌సిస్టమ్‌లో ఇన్‌స్టాల్ చేసినట్లయితే allocation unit size సక్రమంగా లేకపోవడం వల్ల 10-30% వరకూ డిస్క్‌స్పేస్ తగ్గిపోతుంది. కాబట్టి XPని NTFSలోనే ఇన్‌స్టాల్ చెయ్యండి. FAT32 మానేయండి.

## పార్టీషన్లలో రకాలు

ఇకపోతే క్లస్టర్ సైజ్ వంటి వేర్వేరు అంశాల ఆధారంగా డిస్క్‌పై ఫైళ్లు ఎలా స్టోర్ చెయ్యబడాలి, తిరిగి ఎలా రీడ్ చెయ్యబడాలి అన్నది పలు ఫైల్‌సిస్టమ్‌లుగా డిజైన్ చేశారు. సహజంగా FAT-12, FAT-16, FAT-32, NTFS, EXT, EXT2, EXT3 అనే పలు ఫైల్ సిస్టమ్‌లు వాడుకలో ఉన్నాయి. వీటిలో FAT-12, FAT-16 ఫైల్ సిస్టమ్‌లు DOSతోనే వాడకం నిలిచిపోయాయి. FAT-16పై Windows 95 వరకూ పనిచేసేది. Windows 98 నుండి Win Me వరకూ FAT32 ఫైల్ సిస్టమ్ ఉపయోగించబడింది. కొంతమంది ఇటీవలి కాలం వరకూ WinXPని కూడా FAT32లో ఇన్‌స్టాల్ చేసుకునేవారు.




## NTFSనే ఇప్పటి ప్రమాణం

Windows NT, 2000, XP, Server 2003, Vista, Windows Sever 2008 వంటి అన్ని రకాల నెట్‌వర్కింగ్ సదుపాయాలు ఎక్కువగా కలిగిన అధునాతన ఆపరేటింగ్ సిస్టమ్‌లలో NTFS పార్టీషన్ ప్రామాణికంగా ఉపయోగించబడతోంది. NTFS అంటే New Type File System అని అర్థం. FAT ఫైల్ సిస్టమ్‌లతో పోలిస్తే ఈ NFTS ఫైల్ సిస్టమ్ డిస్క్ స్పేస్‌ని సమర్థవంతంగా వినియోగించుకోగలుగుతుంది. అలాగే పూర్వపు ఫైల్ సిస్టమ్‌లకు భిన్నంగా NTFSలో ఫైల్ సిస్టమ్ యొక్క పనితీరు ఎప్పటికప్పుడు అంతర్గతంగా మోనిటర్ చెయ్యబడుతూ ఉండడం వల్ల సిస్టమ్ క్రాష్ అయినప్పుడు తిరిగి రికవర్ చెయ్యడానికి ఆస్కారం ఎక్కువ. డిస్క్‌పై స్టోర్ అయి ఉన్న ఫైళ్లు, ఫోల్డర్ల యొక్క వివరాలను నమోదు చేసుకోవడానికి NTFSలో MFT (Master File Table) అనే పద్ధతి అనుసరించడుతుంది. మైక్రోసాఫ్ట్‌కి చెందిన అన్ని రకాల అధునాతన ఆపరేటింగ్ సిస్టమ్‌లు ఇన్‌స్టాల్ చేయాలంటే మీ హార్డ్‌డిస్క్ పార్టీషన్లని తప్పనిసరిగా NTFS ఫైల్ సిస్టమ్‌లో ఫార్మేట్ చేయాల్సిందే.

## Linux వాడుకునే ఫైల్ సిస్టమ్‌లు

Linux kernel కలిగిన అన్ని ఆపరేటింగ్ సిస్టమ్‌లు ext, ext2, ext3 అనే కోవకు చెందిన ఫైల్ సిస్టమ్‌లను ఉపయోగించుకుంటూ ఉంటాయి. extలో ఒక్కో పార్టీషన్ (అలాగే ఒక్కో ఫైల్ కూడా) 2GB వరకూ మాత్రమే ఉండడానికి అవకాశముంది. EXT2లో 4TB వరకూ ఒక్కో పార్టీషన్‌ని క్రియేట్ చేసుకోవచ్చు. EXT2కి కొద్దిపాటి మెరుగులు దిద్ది EXT3 రూపొందింది.

ల్యాప్‌టాప్‌పై ఉండే Wireless LANని ఉపయోగించనప్పుడు దాన్ని డిసేబుల్ చేసుకోండి, పవర్ ఆదా అవుతుంది.




# ఏ ప్రాసెస్ ఎందుకు?



నల్లమోతు శ్రీధర్

మనం విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌ని కానీ, ఇతర అప్లికేషన్ ప్రోగ్రాములను కానీ ఉపయోగించగలుగుతున్నామంటే మనకు తెలియకుండా బ్యాక్‌గ్రౌండ్‌లో ఎన్నో ముఖ్యమైన ప్రోగ్రాములు ప్రాసెస్‌ల రూపంలో రన్ అవుతూ మనకు కావలసిన పనులు చేసి పెడుతుంటాయి. కీబోర్డ్ పై ఉండే **Cttrl+End+Task** కీలను ప్రెస్ చెయ్యడం ద్వారా ప్రత్యక్షమయ్యే **Windows Task Manager**లోకి వెళ్లి పరిశీలిస్తే మనకు తెలిసినవీ, తెలియనివీ చాలా ప్రోగ్రాములు, ప్రాసెస్‌లు బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతున్న విషయం బోధపడుతుంది. ఏ ప్రాసెస్ ఏ ప్రోగ్రామ్‌కి చెందినదో వాటి పేర్లని బట్టి గుర్తించడం కష్టం. దీన్ని ఆసరాగా చేసుకుని ఎన్నో వైరస్‌లు కూడా నిక్షేపంగా విండోస్ బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతుంటాయి. ఈ నేపథ్యంలో మన కంప్యూటర్లో రన్ అయ్యే ఏ ప్రాసెస్ ఏ ప్రోగ్రామ్‌కి సంబంధించినది, ఆయా ప్రాసెస్‌ల వల్ల లాభమేమిటి, వాటిని ఎనేబుల్ చేసే పెట్టాలా లేదా సిస్టమ్‌ని స్పీడప్ చెయ్యడానికి ఏవైనా ప్రాసెస్‌లను డిసేబుల్ చేసుకోవచ్చా వంటి పలు అంశాలను పాఠకులకు వివరించడం కోసం ఈ ప్రత్యేక వ్యాసాన్ని ప్రచురించడం జరుగుతోంది. ఈ వ్యాసంలో అనేక ప్రాసెస్‌ల పేర్లని ప్రస్తావిస్తూ అవి ఏ ప్రోగ్రాములకు చెందినవో అన్న వివరాల దగ్గర్నుండి ఆసక్తికరమైన సమాచారాన్ని అందించడం జరిగింది. ప్రతీ పిసి యూజర్ ఈ వ్యాసాన్ని ఫైల్ చేసి పెట్టుకోండి.

**Flash Player pluginని అప్‌డేట్ చేసుకోండి అంటూ ఇటీవలి కాలంలో కొన్ని వైరస్‌లు వ్యాప్తి చెందుతున్నాయి.**

**3CDMINIC.exe:** మీ కంప్యూటర్లో 3Com లాన్‌కార్డ్‌ని గనుక వాడుతున్నట్లయితే taskmanagerలో ఈ ప్రాసెస్ రన్ అవుతుంటుంది. మనం ఉపయోగించే వెబ్ బ్రౌజర్ లాన్‌కార్డ్ డ్రైవర్ వెర్షన్, నెట్‌వర్క్ ద్వారా ఎన్ని packets డేటా పంపించబడింది, CRC ఎర్రర్ల వివరాలు వంటి పలు రకాల వివరాలను తెలుసుకోవడానికి ఈ సర్వీస్ ఉపయోగపడుతుంది.

మీరు ఆఫీస్ నెట్‌వర్క్‌లో పనిచేస్తున్నట్లయితే మీ నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్లకు కావలసిన సమాచారం కోసం మాత్రమే ఇది ఈ సర్వీస్ పనికొస్తుంది. సాధారణ పిసి యూజర్లకు ఈ సర్వీస్ వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు. అదీగాక ఈ సర్వీస్ రన్ అవుతున్న కంప్యూటర్లలో సడన్‌గా సిస్టమ్ క్రాష్ అవడం, illegal operations, access violation errors తలెత్తడం వంటి సమస్యలు ఎక్కువ చోటుచేసుకుంటున్నాయి. సో.. 3Com కంపెనీకి చెందిన లాన్‌కార్డ్ కలిగి ఉన్న సాధారణ పిసి యూజర్లు Start>Run కమాండ్ బాక్స్‌లో services.msc అని టైప్‌చేసి Service Management consoleలోకి వెళ్లి 3CDMINIC.exe అనే సర్వీస్‌ని వెదికి పట్టుకుని దాన్ని డిసేబుల్ చేసుకోవడం ఉత్తమం.

**3dfxMan.exe:** Voodoo సంస్థకు చెందిన గ్రాఫిక్‌కార్డ్ కానీ, 3dfx గ్రాఫిక్‌కార్డ్ కానీ మన కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చేయబడి ఉంటే Task managerలో ఈ సర్వీస్ రన్ అవుతుంటుంది. ఈ సర్వీస్ సిస్టమ్‌ట్రేలో ఒక ఐకాన్ చూపిస్తుంది. ఆ ఐకాన్ వద్ద క్లిక్ చేసి వివిధ గ్రాఫిక్‌కార్డ్ సెట్టింగులను మార్చుకోవచ్చు. సహజంగా ప్రతీసారీ ఇలా గ్రాఫిక్ సెట్టింగులను సెలెక్ట్ చేసుకోవలసిన అవసరం ఉండదు కాబట్టి ఈ సర్వీస్ ఎల్లప్పుడూ బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవడం కూడా వృధానే! services.msc ద్వారా దీన్ని డిసేబుల్ చేసుకోండి.

**aAvgApi:** మీ కంప్యూటర్లో AVG Security Toolbar గానీ, AVG Internet Security గానీ aVG AntiVirus గానీ ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉంటే Internet Explorerపై ఈ క్రింది చిత్రంలోని విధంగా AVG Toolbar వస్తు




న్నట్లయితే windows Task Managerలో aAvgApi.exe అనే ప్రాసెస్ రన్ అవుతుంటుంది. ఈ AVG టూల్‌బార్ సహజంగా మనం నెట్‌ని బ్రౌజ్ చేసేటప్పుడు ఫిషింగ్ సైట్ల బారిన పడకుండా, వివిధ వెబ్‌సైట్లు నమ్మదగినవే లేదో సెక్యూరిటీ రేటింగ్ చూపిస్తూ ఉండడంతోపాటు Yahoo సెర్చ్ ఆప్షన్‌ని కూడా కలిగి ఉంటుంది. అయితే ఈ టూల్‌బార్ కొంతవరకూ Internet Explorer స్లోగా లోడ్ అవడానికి కారణం అవుతుంది. ఇది మెమరీలో 2-8MB వరకూ స్థలం ఆక్రమించుకుంటుంది. సో.. మీకు ఈ టూల్‌బార్ అవసరం లేదనుకుంటే IEలో టూల్‌బార్ల వద్ద ఎక్కడైనా ఖాళీ ప్రదేశంలో రైట్‌క్లిక్ చేసి AVG Toolbar వద్ద టిక్ తీసేయండి. దీంతో ఆ టూల్‌బార్ మాయమవడమే కాకుండా TaskManagerలో దాని సర్వీస్ కూడా తొలగించబడుతుంది.

**Absr.exe:** Backdoor.Autoupder అనే వైరస్ మీ కంప్యూటర్లో ఉన్నట్లయితే task managerలో ఈ ప్రాసెస్ పేరు కన్పిస్తుంటుంది. మీకూ ఈ పేరు కన్పిస్తే మీ దగ్గర ఉన్న లేటెస్ట్ ఏంటీవైరస్ సాఫ్ట్‌వేర్‌ని అప్‌డేట్ చేసి మీ కంప్యూటర్ మొత్తాన్నీ పూర్తిగా స్కాన్ చేయండి.

**Acbtnmgr_x63/x73/x83:** మీవద్ద Lexmark X63, X73, X83 ప్రింటర్ స్కానర్ కమ్ కాపీయర్ ఉన్నట్లయితే ఆ ప్రింటర్‌పై ఉండే బటన్లని నేరుగా ప్రెస్ చెయ్యవలసిన అవసరం లేకుండా System tray వద్ద నుండే ఆయా పనుల్ని నెరవేర్చుకోవడానికి ఈ ప్రాసెస్ సిస్టమ్ ట్రేలో ఓ ఐకాన్‌ని క్రియేట్ చేస్తుంది. ఎటూ మనకు అవసరం అయినప్పుడు Start> Programs>Lexmar>Lexmark Scan & Copy Control Program అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకోవడం ద్వారా ఆయా ఆప్షన్లని పొందవచ్చు కాబట్టి ఈ అదనపు సిస్టమ్ ట్రే ఐకాన్, దానికి ఓ ప్రాసెస్ రన్ అవుతుండడం వేస్ట్ కదా! Start>Run కమాండ్‌బాక్స్‌లో msconfig అని టైప్‌చేసి Startup అనే విభాగంలోకి వెళ్లి ఈ ప్రాసెస్‌ని డిసేబుల్ చేసుకోవడం మంచిది.

**AcroRd32.exe:** మన కంప్యూటర్లో PDF ఫైళ్లని ఓపెన్ చెయ్యడానికి Adobe Acrobat Reader ప్రోగ్రామ్‌ని ఇన్‌స్టాల్ చేసుకుంటాం కదా! ఆ ప్రోగ్రామ్ కి సంబంధించిన సర్వీస్ ఇది. సహజంగా Acrobat Reader ప్రోగ్రామ్‌ని క్లోజ్ చేసిన వెంటనే ఈ సర్వీస్ కూడా మాయమవుతుంది. ఇక్కడ ఒక విషయం తెలుసుకోవాలి. మనం Internet Explorer, Firefox వంటి బ్రౌజర్లలో ఆన్‌లైన్‌లో లభించే PDF ఫైళ్లని ప్రత్యేకంగా డౌన్‌లోడ్ చేసుకుని Acrobat readerతో ఓపెన్ చెయ్యవలసిన అవసరం లేకుండానే నేరుగా బ్రౌజర్‌లోనే ఓపెన్ చేసుకోవచ్చని తెలిసిందే కదా! అలా బ్రౌజర్‌లో అంతర్భాగంగా PDF ఫైళ్లని ఓపెన్ చేసినప్పుడు కూడా ఈ AcroRd32.exe అనే సర్వీస్ task managerలో రన్ చేయబడుతుంది. అయితే బ్రౌజర్‌లో ఆ PDF విండోని క్లోజ్ చేసిన తర్వాత ఈ సర్వీస్ నిలిపివేయబడాలి కదా లెక్క ప్రకారం! కానీ ఇది అలాగే కొనసాగుతుంది. ఈ నేపధ్యంలో ఇలా అవసరం లేనప్పుడు కూడా ఈ సర్వీస్ అలాగే రన్ అవుతుంటే Ctrl+Alt+Del ద్వారా Task Managerలోకి వెళ్లి End Task ద్వారా దీన్ని క్లోజ్ చేసుకోవచ్చు.

**AcroRd32Info.exe:** PDF ఫైళ్లని క్రియేట్ చేసేటప్పుడు Summary అనే ప్రదేశంలోకి వెళ్లి Title, Author, Subject, Keywords వంటి అదనపు సమాచారం ఇవ్వవచ్చు అన్న సంగతి తెలిసిందే కదా! అలా అదనపు సమాచారం ఇవ్వబడిన ఏదైనా PDF ఫైల్ ఐకాన్ వద్దకు My Computer/Windows Explorer ప్రోగ్రాముల్లో మౌస్ పాయింటర్‌ని తీసుకువెళ్లి పెట్టినప్పుడు కొద్ది క్షణాలకు ఆ ఫైల్ వివరాలతోపాటు summaryగా మనం అందించిన అదనపు సమాచారం కూడా చూపించబడుతుంది. ఇదెలా సాధ్యమనుకుంటున్నారు? మనం మౌస్‌తో ఏదైనా PDF ఫైల్ వద్ద ఉంచగానే అప్పటికప్పుడు AcroRd32Info.exe అనే ప్రోగ్రామ్ రన్ చేయబడి మౌస్‌ని తొలగించిన వెం




## విండోస్ సెట్టింగులను రిపోర్ట్‌గా చూడడానికి

వివిధ ఫోల్డర్లు ఎప్పుడు ఓపెన్ చెయ్యబడ్డాయి, వాటి display mode, విండో సైజ్, పొజిషన్ వంటి అనేక సెట్టింగులను విండోస్ ఎక్స్‌ప్లోరల్ రిజిస్ట్రీలో గుర్తుపెట్టుకుంటుంది. ఆయా ఫోల్డర్లని తిరిగి ఓపెన్ చేసినప్పుడు ఈ సెట్టింగులు ఉన్నవి ఉన్నట్లుగా అప్లై చేయబడి కన్పిస్తుంటాయి. ఈ నేపధ్యంలో వివిధ ఫోల్డర్లకు సంబంధించి రిజిస్ట్రీలో స్టోర్ అయిన సెట్టింగులను ఒకేచోట రిపోర్ట్‌గా చూడడానికి http://nirsoft.net/utils/shell_bags_view.html అనే సైట్‌లో లభించే **ShellBagsView** అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. ఇది ఎన్‌క్రిప్టెడ్, హిడెన్ ఫోల్డర్ల వివరాలు సైతం చూపించడం వల్ల మనకు తెలియకుండా హిడెన్‌గా వైరస్‌ల వంటివి ఉన్నాయేమో పరిశీలించవచ్చు.




**మనం ఉపయోగించే ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ యొక్క DNS సర్వర్ సరిగ్గా లేకపోవడం వల్ల కొన్ని సైట్లు ఓపెన్ అవకపోవచ్చు.**

టనే దానంతట అదే క్లోజ్ చెయ్యబడుతుంది. కేవలం PDF ఫైళ్ల యొక్క summary సమాచారాన్ని అందించడానికి రన్ అయ్యే ప్రోగ్రామ్ ఇది.

**Acrotray.exe:** Adobe Acrobat Assistant ప్రోగ్రామ్ ఇది. Adobe Acrobat ప్రోగ్రామ్‌ని ఇన్‌స్టాల్ చేసినప్పుడు (Reader కాదు) ఈ ప్రోగ్రామ్ బ్యాక్‌గ్రౌండ్ taskగా ఇన్‌స్టాల్ చెయ్యబడుతుంది. Acrobat distiller ప్రోగ్రామ్‌లోని Watched folders అనే సదుపాయం ఆధారంగా PDF ఫైళ్లని క్రియేట్ చేసేటప్పుడు ఈ ప్రోగ్రామ్ వాడబడుతుంది. సహజంగా ఇది Start>Run కమాండ్ బాక్స్‌లో msconfig అని టైప్‌చేయడం ద్వారా వచ్చే Configuration Utility బాక్స్‌లో startup అనే విభాగంలో పై చిత్రంలో విధంగా ఎనేబుల్/డిసేబుల్ చెయ్యడానికి లభిస్తుంది.




**Acrotray.exe (Virus):** ఒక్కోసారి Acrotray.exe అనే పేరుతోనే TaskManagerలో ఓ మరో ప్రోగ్రామ్ రన్ అవుతుంటుంది. సహజంగా Adobe Acrobatకి సంబంధించిన ప్రాసెస్ అయితే C:\ProgramFiles\Adobe.. ఇలా పాత్ కన్పిస్తుంటుంది. అయితే మీ Task Managerలో కన్పిస్తున్న acrotray.exe ప్రోగ్రామ్ యొక్క పాత్ C:\Windows\System\Acrotray.exe, C:\WinNT\System32\Acrotray.exe గానీ C:\windows\system32\Acrotray.exe అనే మాదిరిగా గానీ ఉన్నట్లయితే మీ కంప్యూటర్లో రన్ అవుతున్నది **W32.Randex.DFJ** అనే వైరస్ అని గుర్తించాలి. వెంటనే ఏంటీవైరస్ సాఫ్ట్‌వేర్ లేటెస్ట్ అప్‌డేట్లతో సిస్టమ్‌ని స్కాన్ చేయండి.

**B3dupdate:** Kazaa, Limewire వంటి ఫైల్‌షేరింగ్ నెట్‌వర్క్‌ల ద్వారానూ, ఇంటర్నెట్‌లో అశ్లీల వీడియోలు, ఇతర తరహా సైట్లలోకి ప్రవేశించినప్పుడూ ఆ వీడియోలు ప్లే అవాలంటే **B3D Projector** అనే ప్లేయర్




అవసరం అవుతుందని మనల్ని మభ్యపెట్టి మన కంప్యూటర్లోకి మన అనుమతితోనే ప్రవేశించే adware ప్రోగ్రామ్ యొక్క అప్‌డేటింగ్ ప్రాసెస్ ఇది. మీ task managerలో B3update.exe అనేది రన్ అవుతున్నట్లయితే ఈ adwareని మీరు ఏదో రూపంలో ఇన్‌స్టాల్ చేసుకున్నారన్నమాట. ఇది నెట్ బ్రౌజ్‌చేసేటప్పుడు మీ స్క్రీన్‌పై అడ్వర్‌టైజ్‌మెంట్లు చూపించడంతోపాటు మన కంప్యూటింగ్ పవర్‌ని దుర్వినియోగం చేస్తుంటుంది. ఈ ప్లేయర్ తొలగించండి.

**BackWeb.exe:** ఇంటర్నెట్‌లో మనం కోరుకున్న అంశాల గురించి ఎప్పటికప్పుడు మన స్క్రీన్‌పై తాజా వార్తలు పాపప్‌లుగా చూపించబడేలా backweb అనే టెక్నాలజీ డెవలప్ చేయబడింది. అయితే ఏ కారణం చేతనో అది పాపులర్ కాలేదు. అయితే ISPలు, కంప్యూటర్ తయారీసంస్థలు, FlashGet వంటి ఏడ్‌వేర్ ప్రోగ్రాములు ఈ టెక్నాలజీని విస్తృతంగా దుర్వినియోగం చేస్తున్నాయి. ఉదా.కు.. మీరు Sify ఇంటర్నెట్ కనెక్షన్‌ని వాడుతున్నట్లయితే నెట్‌కి కనెక్ట్ అయిన వెంటనే భారీ గ్రాఫిక్స్‌తో కూడిన ఒక అడ్వర్‌టైజ్‌మెంట్ ప్రతీసారీ ఓపెన్ అవుతుంది చూడండి. అడ్వర్‌టైజ్‌మెంట్లని నెట్ వినియోగదారులపై రుద్దడానికి ISPలు, adware ప్రోగ్రాములు ఈ టెక్నాలజీని ఉపయోగిస్తుంటే, Compaq, HP, LogiTech, Kodak వంటి కంప్యూటర్ పెరిఫెరల్ తయారీ సంస్థలు నెట్‌కి కనెక్ట్ అయిన ప్రతీసారీ తమ ప్రోడక్ట్ అప్‌డేట్ల గురించి కస్టమర్లకు సమాచారం చూపించడానికి ఈ టెక్నాలజీని వాడుకుంటున్నాయి. ఈ BackWeb అప్లికేషన్ ISPల క్లయింట్ ప్రోగ్రాములతోపాటు ప్యాక్ చెయ్యబడి రన్ అవుతుంది, అలాగే వివిధ డివైజ్ డ్రైవర్లతోపాటు ఆటోమేటిక్‌గా ఇన్‌స్టాల్ అవుతుంది. ఒకవేళ మీ పిసిలో ControlPanel>Add Remove Programsలో BackWeb అనేది ఇన్‌స్టాల్ అయి ఉంటే తీసేయండి.

## ఇవీ సెర్చ్ ఇంజిన్‌లే..

గూగుల్ మాత్రమే అలవాటైన మనం మరికొన్ని సెర్చ్ ఇంజిన్‌లనూ ప్రయత్నించవచ్చు. ఫ్రీవేర్, షేర్‌వేర్ కోవకు చెందిన సాఫ్ట్‌వేర్లని వెదికి పెట్టడానికి http://www.deligio.com/ అనే సెర్చ్ ఇంజిన్ బాగుంటుంది. మన సెర్చ్ చేసే పదాలకు సంబంధించిన వెబ్‌సైట్లని ఇమేజ్ రూపంలో ప్రివ్యూ చూపించడానికి http://www.searchme.com/ అనే సెర్చ్ ఇంజిన్ వాడవచ్చు. పెద్దగా అప్‌డేట్ అవని పాత సైట్లని వదిలేసి ఎప్పటికప్పుడు తాజా వార్తలు, సమాచారంతో అప్‌డేట్ అయ్యే సైట్లని వెదికి పెట్టడానికి http://addictomatic.com/ అనే సెర్చ్ ఇంజిన్ ఉపయోగపడుతుంది. ఆడియో సౌండ్ ఫైళ్లని మాత్రమే వెదకడానికి http://www.findsounds.com/ అనే వెబ్‌సైట్ బాగుంటుంది. ఇది AIFF, AU, MP3, WAV ఫార్మేట్లకు చెందిన ఆడియోల్ని వెదికి పెడుతుంది, ఫైల్ సైజ్ ఎంత ఉండాలో కూడా ఎంచుకోవచ్చు.

**Bargains.exe:** Bargain Buddy అనే ఏడ్‌వేర్ ప్రోగ్రామ్ ఈ ప్రాసెస్ ద్వారా మీ కంప్యూటర్లో రన్ అవుతుంటుంది. సహజంగా Net2Phone, LimeWire, www.mail.com అనే సైట్‌లో ఉండే మెయిల్ అలర్ట్ ప్రోగ్రామ్, ఇతర పనికిమాలిన ప్రోగ్రాములతోపాటు ఇది చడీచప్పుడు కాకుండా మన పిసిలో ఇన్‌స్టాల్ అవుతుంది. మీ విండోస్ టాస్క్ మేనేజర్‌లో bargains.exe అనే ప్రాసెస్ రన్ అవుతున్నట్లయితే ControlPanel>Add/Remove Programsలోకి వెళ్లి Bargain




## BIOS పాస్‌వర్డ్ మర్చిపోతే ఇది వాడొచ్చు..

BIOS సెట్టింగులను ఎవరుబడితే వారు మార్చకుండా BIOSలోకి ఎంటర్ కావాలంటే ఓ పాస్‌వర్డ్ తప్పనిసరిగా ఇవ్వబడేలా పాస్‌వర్డ్ సెట్ చేశారా? ఇప్పుడు ఆ పాస్‌వర్డ్‌ని మర్చిపోయినట్లయితే మదర్‌బోర్డ్‌పై ఉండే జంపర్‌ని తొలగించడం వంటి గతంలో మన మేగజైన్‌లోనే చెప్పుకున్న ఇతర పద్ధతులతో పాటు ఇప్పుడు చెప్పబోయేదీ ట్రై చేయండి. విండోస్ XPలోకి వెళ్లి ఒక ఖాళీ ఫ్లాపీని ఫ్లాపీ డ్రైవ్‌లో ఉంచి, My computerలో ఫ్లాపీ డ్రైవ్‌పై రైట్‌క్లిక్ చేసి Format>Create MS-DOS startup disk ఆప్షన్ టిక్ చేసి బూటబుల్ ఫ్లాపీ క్రియేట్ చేసుకోండి. ఇప్పుడు http://www.cgsecurity.org/wiki/CmosPwd అనే ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని దాన్ని ఆ ఫ్లాపీలోకి కాపీచేసి సిస్టమ్‌ని ఆ బూటబుల్ ఫ్లాపీతో బూట్ చేసి DOS ప్రాంప్ట్ వద్దకు వెళ్లండి. అ s ˇ ౕ ఉˇ cmospwd.exe అనే కమాండ్‌ని టైప్‌చేస్తే వెంటనే BIOS పాస్‌వర్డ్ స్క్రీన్‌పై ప్రత్యక్షమవుతుంది.




**VLC Playerలో పాటలు వినేటప్పుడు Audio>Equalizerలో Full Bass and Treble సెట్ చెయ్యండి, క్వాలిటీ చాలా బాగా వస్తుంది.**

Buddy అనే ప్రోగ్రామ్‌ని uninstall చేసేయండి. ఆ తర్వాత http://www.safer-networking.org/ అనే సైట్‌లో నుండి Spybot Search&Destroy అనే ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని సిస్టమ్ మొత్తాన్నీ స్కాన్ చేయండి.

**BBC Ticker.exe:** BBC న్యూస్ వెబ్‌సైట్ నుండి మీరు ఎప్పటికప్పుడు తాజా వార్తలు స్క్రీన్‌పై ఓ ఫ్లోటింగ్ టూల్‌బార్ రూపంలో




చూపించబడేలా టూల్‌బార్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకున్నట్లయితే BBCTicker.exe అనే ప్రోగ్రామ్ టాస్క్ మేనేజర్‌లో రన్ అవుతుంటుంది దీనివల్ల కొంతవరకూ నెట్ బ్యాండ్‌విడ్త్‌పై భారం పడుతుంది కాబట్టి Limited నెట్ ప్యాకేజీలు వాడేవారు దీన్ని ఇన్‌స్టాల్ చేసుకోకపోవడమే మంచిది.

**Bbeagle.exe:** Ctrl+Alt+Del కొట్టినప్పుడు ప్రత్యక్షమయ్యే మీ task managerలో ఈ bbagle.exe అనే ప్రోగ్రామ్ రన్ అవుతున్నట్లు కన్పించినట్లయితే మీ కంప్యూటర్లో W32.A@mm / Worm.Bagle / Win32.Bagle.A / W32/Bagle@MM అనే వైరస్ ఉన్నట్లు భావించాలి. మీ ఏంటీవైరస్‌ని అప్‌డేట్ చేసుకుని కంప్యూటర్ మొత్తాన్నీ స్కాన్ చేయండి.

**BCDetect.exe:** Creative Labsకి చెందిన సౌండ్‌కార్డ్‌లు ఇతర డివైజ్‌లు మన పిసిలో ఉన్నట్లయితే వాటి డివైజ్ డ్రైవర్లతో పాటు BCDetect.exe అనే ప్రోగ్రామ్ రన్ ఇన్‌స్టాల్ చెయ్యబడుతుంది. ఇది windowsతోపాటు ఆటోమేటిక్‌గా స్టార్ట్ చెయ్యబడే విధంగా కాన్ఫిగర్ చెయ్యబడి ఉంటుంది. ఈ ప్రోగ్రామ్ ఏ పనిని చేసిపెడుతుందో, క్రియేటివ్ సంస్థ దీన్ని ఎందుకు స్టార్టప్‌లో రన్ అయ్యేలా ఏర్పాటు చేసిందో అంతుచిక్కడం లేదు. దీన్ని స్టార్టప్ నుండి తొలగించినా ఎలాంటి నష్టమూ ఏర్పడలేదు. కాబట్టి మీ ఇష్టం.

**Bcmdmmsg.exe:** Broadcom కంపెనీకి చెందిన మోడెమ్‌లు ఉపయోగిస్తున్నట్లయితే మన కంప్యూటర్లో ఈ సర్వీస్ రన్ అవుతుంటుంది. వాస్తవానికి Broadcom మోడెమ్‌లను పూర్తిగా సాఫ్ట్‌వేర్ ద్వారా కంట్రోల్ చేసే సదుపాయం మనకు ఉంది. సో.. ఈ సర్వీస్ అత్యంత కీలకమైనది. దీన్ని డిసేబుల్ చేసినట్లయితే మోడెమ్ తాత్కాలికంగా పనిచేయకపోవచ్చు.

**Bcmdmmsg.exe:** Broadcom కంపెనీచే తయారుచేయబడిన Wireless LAN కార్డ్ అంతర్గతంగా అమర్చబడి ఉన్న లాప్‌టాప్‌లలో



Bcmmtray.exe అనే ప్రోగ్రామ్ నిరంతరం రన్ అవుతుంటుంది. ఈ ప్రోగ్రామ్ ద్వారానే మనం లాప్‌టాప్‌లోని WLANని ఎనేబుల్/డిసేబుల్ చేసుకోగలం. అలాగే సిస్టమ్‌ట్రేలో కన్పించే ఈ ప్రోగ్రామ్ యొక్క ఐకాన్ ఆధారంగా wireless కనెక్షన్లని మేనేజ్ చేసుకోవచ్చు. లాప్‌టాప్‌లలో ఈ ప్రోగ్రామ్ బ్యాక్‌గ్రౌండ్‌లో ఎల్లప్పుడూ రన్ అవుతుండాలి. ఇదేదో మనకు తెలియని ప్రోగ్రామ్ రన్ అవుతోందని తొందరపడి దాన్ని End చేసేయకండి.

**Bdoesrv.exe:** మీ కంప్యూటర్లో BitDefender AntiVirus ప్రోగ్రామ్ గనుక ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉన్నట్లయితే Outlook Express ద్వారా నెట్ నుండి మనం డౌన్‌లోడ్ చేసుకునే మెయిల్ మెసేజ్‌లలో వైరస్ ఉందేమో తనిఖీ చెయ్యడానికి ఈ ప్రోగ్రామ్ తప్పనిసరిగా రన్ అవుతుండాలి. ఒకవేళ మీరు Outlook Expressని అసలు వాడనట్లయితే task manager నుండి ఈ ప్రోగ్రామ్‌ని నిరభ్యంతరంగా తొలగించుకోవచ్చు.

**BEngine.exe:** మీరు పనిచేస్తున్న కంపెనీలో కీలకమైన డేటాని ఎప్పటికప్పుడు టేప్ డ్రైవ్‌లలోకి బ్యాకప్ తీయడానికి Veritas Backp Exec అనే ప్రోగ్రామ్‌ని ఉపయోగిస్తున్నట్లయితే ఆ ప్రోగ్రామ్ యొక్క ప్రధానమైన ఫైల్ ఇది. ఈ సర్వీస్ ఆధారంగానే బ్యాకప్ ప్రక్రియ జరుపబడుతుంది కాబట్టి ఈ ప్రాసెస్‌ని ఎట్టి పరిస్థితుల్లోనూ end task చెయ్యకండి.

**BJMyPrt.exe:** మీవద్ద Canon ప్రింటర్ ఉండి దాని డ్రైవర్లు ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉన్నట్లయితే Canon My Printer System Tray పేరిట ఈ ప్రోగ్రామ్ సిస్టమ్ ట్రేలో ఒక ఐకాన్‌గా లభిస్తుంటుంది. ఈ ఐకాన్‌ని క్లిక్ చేయడం ద్వారా పేపర్, page layout, resolution, printer status వంటి సెట్టింగులను యాక్సెస్ చెయ్యవచ్చు. అయితే ప్రతీరోజూ ఈ పనులు చెయ్యవలసిన అవసరం మనకు ఉండదు కదా! అదీగాక ఇది నిరంతరం సిస్టమ్ ట్రేలో కూర్చోవడం కోసం 3-6MB వరకూ మెమరీని వృధాగా వినియోగించుకుంటూ ఉంటుంది. సో.. Start>Run బాక్స్‌లో msconfig అని టైప్‌చేసి Startup విభాగంలోకి వెళ్లి దీన్ని డిసేబుల్ చేసుకోవడం మంచిది.

**Blengine.exe:** పిల్లలు ఉన్న ఇంట్లో కంప్యూటర్లో అశ్లీల చిత్రాలు లాంటివి ఉంటే స్కాన్ చేసి ఆటోమేటిక్‌గా తొలగించే ప్రోగ్రామ్ ఏదైనా ఉంటే బాగుంటుంది అని అందరూ కోరుకోవడం సహజం. పెద్దల ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని Purityscan.com అనే వెబ్‌సైట్ పిసి యూజర్లని మోసం చేసే విధంగా ఓ ప్రోగ్రామ్‌ని అందిస్తోంది. దీన్ని నమ్మి మన కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చేసుకున్నామంటే ఇక నెట్‌కి కనెక్ట్ అయినప్పుడల్లా చెత్త చెత్త అడ్వర్‌టైజ్‌మెంట్లు వస్తుంటాయి. మీ task managerలో Blengine.exe అనే ప్రాసెస్ గనుక రన్ అవుతున్నట్లు గమనిస్తే ఈ ప్రోగ్రామ్ మీ పిసిలో ఉన్నట్లు లెక్క.

**Bmgnzkg.exe:** ఈ పేరుతో ఏదైనా ప్రాసెస్ రన్ అవుతుంటే మీ పిసిలో W32.Randex.BE అనే వైరస్ ఉన్నట్లు భావించాలి. స్కాన్‌చేయండి.

## Word డాక్యుమెంట్ల meta dataని మార్చడం

MS-Word ప్రోగ్రామ్ ద్వారా మనం క్రియేట్ చేసుకునే ప్రతీ ఫైల్‌కి ఆ ఫైల్‌పేరు, సబ్జెక్ట్, author, keywords, company, manager వంటి పలు వివరాలను అదనంగా చేర్చి సేవ్ చేయవచ్చని మీకు తెలిసిందే కదా! ఇలా మన కంప్యూటర్లో ఉన్న అన్ని వర్డ్ డాక్యుమెంట్ల యొక్క అదనపు వివరాలను ఒకేచోట చూపించి ప్రతీ ఫైల్ యొక్క వివరాలను తాజాగా మనకు నచ్చిన విధంగా మార్చుకోగలిగేలా వీలుకల్పించే ప్రోగ్రామ్ ఒకటి ఉంది.. అదే **Word Document Property Tool.** www.softpedia.com అనే సైట్‌లోకి వెళ్లి ఆ ప్రోగ్రామ్ పేరుని వెదకండి, డౌన్‌లోడ్ లింకు కన్పిస్తుంది.




News Ticker పేరిట నెట్‌లో దొరికే ఉచిత స్క్రిప్ట్‌ల సాయంతో మీ సైట్‌లో వార్తలు స్క్రోల్ అయ్యేలా ఏర్పాటు చేసుకోవచ్చు.

**BootWarn.exe:** Norton ఏంటీవైరస్ ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉన్న కంప్యూటర్లలో ఒక్కోసారి Task managerలో ఈ ప్రోగ్రామ్ కన్పిస్తుంటుంది. ముఖ్యంగా ఏంటీవైరస్‌ని అప్‌డేట్ చేసిన తర్వాత కంప్యూటర్‌ని రీస్టార్ట్ చెయ్యమని యూజర్‌కి చెప్పేది ఈ ప్రోగ్రామే! రీస్టార్ట్ చేసిన తర్వాత ఇది మాయమవుతుంది. సో ఇది మంచి ప్రాసెస్సే.

**BTStackServer.exe:** Widcomm సంస్థకు చెందిన Blue tooth Stack COM Server సర్వీస్ ఇది. మన దగ్గర ఉన్న బ్లూటూత్ డివైజ్ సక్రమంగా పనిచెయ్యాలంటే అందులో డయలప్ నెట్‌వర్కింగ్, file transfer వంటి అన్ని మాడ్యూళ్లు పనిచెయ్యాలంటే ఈ సర్వీస్ తప్పనిసరిగా ఉండాలి.

**BTTray.exe:** మనం బ్లూటూత్ dongle యొక్క డివైజ్ డ్రైవర్లని ఇన్‌స్టాల్ చేసినట్లయితే సిస్టమ్ ట్రేలో క్రింది చిత్రంలోని విధంగా బ్లూటూత్




ఐకాన్ ప్రత్యక్షమవుతుంది కదా! ఈ ఐకాన్ మనకు కన్పిస్తోంది అంటే బ్యాక్‌గ్రౌండ్‌లో BTTray.exe అనే ప్రోగ్రామ్ రన్ అవుతుండబట్టే! బ్లూటూత్ సాఫ్ట్‌వేర్‌ని ఓపెన్ చెయ్యడానికి ఈ ఐకాన్ మనకు చాలా అవసరం కాబట్టి ఈ ప్రోగ్రామ్ కూడా ఎట్టిపరిస్థితుల్లో క్లోజ్ చెయ్యవద్దు, అవసరం లేకపోతే తప్ప!

**Capfaem.exe:** మీ పిసిలో Computer Associates Personal Firewall గనుక ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉన్నట్లయితే ఈ ప్రోగ్రామ్ బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ చేయబడుతుంటుంది. ఇది ముఖ్యమైనది terminate చేయకండి.

**ccEvtMgr.exe:** మనవద్ద నార్టన్ ఏంటీవైరస్/ఇంటర్నెట్ సెక్యూరిటీ లేదా పర్సనల్ ఫైర్‌వాల్ ప్రోగ్రామ్ ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉన్నట్లయితే మన సిస్టమ్‌లో ప్రవేశించే వైరస్‌లు, సిస్టమ్‌పై జరిగే దాడులను నమోదుచేసి మనకు event log రూపంలో నివేదిక చూపించే ప్రోగ్రామ్ ఇది. ఏంటీవైరస్ ఏయే అంశాలను ఇంతవరకూ అడ్డుకున్నది, వేటిని తొలగించలేకపోయింది వంటి సమగ్రమైన వివరాలు తెలుసుకోవాలంటే ఇది రన్ అవుతుండాలి.

**ccProxy.exe:** నార్టన్ ఇంటర్నెట్ సెక్యూరిటీ, ఫైర్‌వాల్‌ల చేత రన్ చెయ్యబడే మరో కీలకమైన సర్వీస్ ఇది. Firewall ద్వారా మనం కొన్ని సైట్లు ఓపెన్ అవకుండా బ్లాక్ చేస్తాం కదా.. అలా బ్లాక్ చెయ్యబడిన సైట్లు ఓపెన్ అవకుండా ఉండాలంటే ఈ సర్వీస్ రన్ అవుతూ ఉండాలి.

**CD_Load.exe:** ఇంటర్నెట్ నుండి ఏవైనా ఏడ్‌వేర్ ప్రోగ్రాముల్ని తెలిసీ తెలియక మన కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చేసుకున్నప్పుడు కొన్ని ప్రోగ్రాములతోపాటు Cydoor Desktop Media అనే అడ్వర్‌టైజింగ్ సర్వర్ ప్రోగ్రామ్ మన పిసిలోకి వచ్చి చేరుతుంది. Ctrl+Alt+Del ద్వారా task managerలోకి వెళ్లినప్పుడు CD_load.exe పేరిట ప్రోగ్రామ్ రన్ అవుతూ కన్పిస్తున్నట్లయితే మీ పిసిలో ఈ చెత్త ప్రోగ్రామ్ ఉన్నట్లే భావించాలి. ముందు ఏ సాఫ్ట్‌వేర్‌తో ఆ ప్రోగ్రామ్ మన పిసిలోకి ప్రవేశించిందో గుర్తుతెచ్చుకుని ఆ సాఫ్ట్‌వేర్‌ని తొలగించి ఆ తర్వాత Spybot Search & Destroy అనే ప్రోగ్రామ్‌ని రన్‌చేసి సిస్టమ్‌ని పూర్తిగా స్కాన్ చేయండి, ఈ ఏడ్ సర్వర్ పీడ వదలుతుంది.

**cfgdll32.exe:** మీ టాస్క్ మేనేజర్‌లో ఈ ప్రాసెస్ రన్ అవుతున్నట్లయితే మీ పిసిలో W32.Randex.BD వైరస్ ఉన్నట్లు పరిగణించాలి.

**ClipSrv.exe:** విండోస్ NT/2000/XP/2003/Vista ఆపరేటింగ్ సిస్టమ్‌లతో పాటు లభించే సర్వీస్ ఇది. విండోస్‌లోని clipboard viewer ప్రోగ్రామ్ మనం Ctrl+C కమాండ్ ద్వారా కాపీ చేసే సమాచారాన్ని నెట్‌వర్క్ లోని రిమోట్ కంప్యూటర్లతో షేర్ చేసుకోవాలంటే ఈ సర్వీస్ తప్పనిసరిగా రన్ అవుతుండాలి. ఇలా ఇతర సిస్టమ్‌లతో క్లిప్‌బోర్డ్ షేరింగ్ అవసరం లేదనుకుంటే Start>Run బాక్స్‌లో services.msc అని టైప్‌చేసి services అనే డైలాగ్‌బాక్స్‌లో కుడిచేతి వైపు Clipbook అనే సర్వీస్‌ని డబుల్‌క్లిక్ చేసి వెంటనే స్క్రీన్‌పై ప్రత్యక్షమయ్యే ఆ సర్వీస్‌కి సంబంధించిన కాన్ఫిగరేషన్ సెట్టింగుల డైలాగ్‌బాక్స్‌లో Startup type అనే డ్రాప్‌డౌన్ లిస్ట్ వద్ద Disabled అని సెట్ చేయండి. దీంతో ఆ సర్వీస్ నిలిపివేయబడుతుంది.




## ఈ పోర్టబుల్ ప్రోగ్రాముల్ని దగ్గర ఉంచుకోండి

విండోస్ సక్రమంగా పనిచెయ్యనప్పుడు వెనుకా ముందూ చూడకుండా చాలామంది ఫార్మేట్ చేస్తుంటారు. అసలు సమస్య ఏమిటో విశ్లేషించి పరిష్కరించడం ద్వారా చాలా సులభంగా దాన్ని అధిగమించవచ్చు. ఈ నేపధ్యంలో ప్రతీ పిసి యూజర్ వద్ద కొన్ని ప్రోగ్రాములు తప్పనిసరిగా ఉండాలి. అవి: 1. **AutoRuns:** http://technet.microsoft.com/en-us/sysinternals/bb963902.aspx అనే వెబ్‌సైట్‌లో లభించే ఈ ప్రోగ్రామ్ విండోస్ స్టార్టప్ ఎంట్రీలను విశ్లేషించగలుగుతుంది. అవసరం లేని వాటిని తొలగించవచ్చు. 2. **CalmWin (Anti virus):** ఇది పెన్‌డ్రైవ్‌లో కాపీచేసుకుని వెళ్లదగ్గ ఏంటీవైరస్ ప్రోగ్రామ్. దీన్ని http://www.clamwin.com/ సైట్ నుండి పొందవచ్చు. 3. **Portable MV RegClean:** పెన్‌డ్రైవ్‌లో ఎక్కడికైనా తీసుకువెళ్లగల ఈ ప్రోగ్రామ్ ద్వారా విండోస్ రిజిస్ట్రీని క్లీన్ చేసుకోవచ్చు. http://www.softpedia.com/ అనే సైటులో దాని పేరుని వెదికి డౌన్‌లోడ్ చేసుకోండి. 4. **Process Explorer:** బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతున్న ప్రాసెస్‌ల గురించి సమగ్ర సమాచారం అందించే ఈ ప్రోగ్రామ్‌ని http://technet.microsoft.com/en-ca/sysinternals/bb896653.aspx అనే సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 5. అలాగే డిలీట్ అయిన ఫైళ్లని రికవర్ చెయ్యడానికి http://www.snapfiles.com/get/restoration.html అనే సైట్‌లో లభించే Restoration అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది.

## కేవలం ఇమేజ్‌ల వరకే జూమ్ చేసే ప్లగ్‌ఇన్

ఇంటర్నెట్‌ని బ్రౌజ్ చెయ్యడానికి మీరు ఫైర్‌ఫాక్స్ బ్రౌజర్‌ని వాడుతున్నట్లయితే పేజీ మొత్తాన్నీ జూమ్ చెయ్యడానికి ఆప్షన్ లభిస్తుంది తప్ప కేవలం వెబ్‌పేజీలోని ఇమేజ్‌ల వరకూ జూమ్ చేసుకోవడానికి ఎలాంటి ఆప్షన్ లభించదు.; ఎక్కువగా వెబ్‌పేజీల్లోని ఇమేజ్‌లతో అవసరం పడేవారు Image Zoom అనే addonని ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా ఇకపై ఫైర్‌ఫాక్స్‌లో వెబ్ సైట్లని బ్రౌజ్ చేసేటప్పుడు ఆయా వెబ్‌పేజీల్లో ఉండే ఇమేజ్‌లను కావలసినంత పరిమాణంలో Zoom In, Zoom Out, actual sizeలో ప్రివ్యూ చూసుకోవడానికి అవకాశముంటుంది. కేవలం నిర్ధిష్టమైన పరిమాణాల్లో జూమ్ చేసుకోవడమే కాకుండా custom dimensionsలో కూడా సెట్ చేసుకోవచ్చు. కేవలం ఫైర్‌ఫాక్స్ బ్రౌజర్ నుండి మాత్రమే https://addons.mozilla.org/en-US/firefox/addon/139 ద్వారా పొందవచ్చు.




ఎక్కువ స్టోరేజ్ కెపాసిటీని, మెమరీని వినియోగించుకునే భారీ ప్రోగ్రాముల బదులు వాటి ఉచిత ప్రత్యామ్నాయ ప్రోగ్రాములు వాడండి.

**cfgdll32.exe:** మీ విండోస్ టాస్క్ మేనేజర్‌లో cfgdll32.exe అనే ప్రాసెస్ గనుక రన్ అవుతున్నట్లయితే మీ పిసికి W32.Randex.BD అనే వైరస్ ఇన్‌ఫెక్ట్ అయినట్లు భావించాలి.

**Cmesys.exe:** ఇంటర్నెట్‌లో ఉచిత ప్రోగ్రాములుగా లభ్యమయ్యే కొన్ని సాఫ్ట్‌వేర్లని ఇన్‌స్టాల్ చేసేటప్పుడు ఈ క్రింది చిత్రంలోని విధంగా అగ్రి

> Do you want to install and run "[after accepting our agreements] PrecisionTime/DateManager, free 10 second GAIN ad-supported downloads that display (i) exact time/date, and (ii) GAIN-branded ads based on websites you view? Click here to read our agreements. Click Yes to accept" signed on 4/26/2004 12:30 PM and distributed by:
>
> GAIN Publishing

మెంట్ చూపించబడి Gator అనే అడ్వర్‌టైజింగ్ ప్రోగ్రామ్ ఒకటి మన సిస్టమ్‌లోకి ఆటోమేటిక్‌గా ఇన్‌స్టాల్ అవుతుంది. దీంతో ఉచిత ప్రోగ్రామ్ లభించడం మాట అటుంచి స్క్రీన్‌పై పలురకాల అడ్వర్‌టైజ్‌మెంట్లు చూపించబడతుంటాయి. ఈ Gator సర్వీస్‌కి చెందిన బ్యాక్‌గ్రౌండ్ ప్రోగ్రామే **cmesys.exe.** ఇది మీ కంప్యూటర్లో రన్ అవుతున్నట్లు టాస్క్ మేనేజర్‌లో కన్పించినట్లయితే అది ఏ ప్రోగ్రామ్‌తోపాటు ఇన్‌స్టాల్ అయిందో గుర్తుతెచ్చుకుని ఆ ఫ్రీవేర్/adware ప్రోగ్రామ్‌ని వెంటనే uninstall చెయ్యండి.

**CreatCD.exe:** మీ కంప్యూటర్లో Adaptec Easy CD Creator అనే ప్రోగ్రామ్ ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉన్నట్లయితే ఆ ప్రోగ్రామ్‌ని ప్రతీసారీ start మెనూకి వెళ్లనవసరం లేకుండా కేవలం సిస్టమ్ ట్రే నుండే యాక్సెస్ చేసుకోవడానికి వీలుగా ఓ ఐకాన్ క్రియేట్ చెయ్యబడుతుంది. ఆ ఐకాన్‌కి సంబంధించి బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అయ్యే ప్రోగ్రామే creatcd.exe.

**DAP.exe:** నెట్ నుండి వేగంగా ఫైళ్లని డౌన్‌లోడ్ చేసుకోవడానికి మన కంప్యూటర్లో Download Accelerator Plus అనే ప్రోగ్రామ్ ఇన్‌స్టాల్ చేయబడి అది సిస్టమ్‌ట్రేలో రన్ అవుతున్నప్పుడు విండోస్ టాస్క్ మేనేజర్‌లో ఈ dap.exe అనే ప్రోగ్రామ్ రన్ అవుతుంటుంది.

**DcFsSvc.exe:** Kodak డిజిటల్ కెమెరా డివైజ్ డ్రైవర్లతో పాటు ఇన్‌స్టాల్ అయి బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అయ్యే ప్రోగ్రామ్ ఇది. కెమెరాని పిసి యొక్క USB పోర్ట్‌కి కనెక్ట్ చేసిన వెంటనే ఈ ప్రోగ్రామ్ మనం ఓ హార్డ్‌డిస్క్‌ని కనెక్ట్ చేశామని విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌ని భ్రమింపజేసి కెమెరాలో ఉన్న ఫొటోలను ట్రాన్స్‌ఫర్ చేసుకోవడానికి ఈ ప్రోగ్రామ్ వీలుకల్పిస్తుంది. సో మీరు కొడెక్ డిజిటల్ కెమెరాని వాడుతున్నట్లయితే తప్పనిసరిగా రన్ అవ్వాల్సిన సర్వీస్ ఇది. అయితే దీనివల్ల ఓ చిన్న అసౌకర్యం ఉంది. మీవద్ద Norton Ghost, Acronis True Image, ImageCast వంటి ప్రోగ్రాములు ఇన్‌స్టాల్ చేయబడి వాటి సాయంతో మీ హార్డ్‌డిస్క్ పార్టీషన్లని బ్యాకప్ తీసుకుంటున్నట్లయితే ఈ కొడెక్ డిజిటల్ కెమెరా సర్వీస్ వల్ల సమస్యలు వస్తాయి, దాన్ని క్లోజ్ చేసి పార్టీషన్లని బ్యాకప్ తీసుకోవడానికి ఉపక్రమించండి.

**DComLaunch service:** విండోస్‌లో svchost.exe అనే ప్రోగ్రామ్ ఆధారంగా రన్ అయ్యే అతి ముఖ్యమైన సర్వీస్ ఇది. క్లయింట్ ప్రోగ్రాముల యొక్క ఆబ్జెక్టులు సర్వర్ ప్రోగ్రాముల యొక్క ఆబ్జెక్టుల నుండి సర్వీసులను రిక్వెస్ట్ చెయ్యడానికి ఈ సర్వీస్ ఉపయోగపడుతుంది. తప్పనిసరిగా రన్ అవ్వాల్సిన ఈ సర్వీస్‌ని Start>Run>services.msc ద్వారా పొరబాటున కూడా డిసేబుల్ చేయకండి.

**DDHelp.exe:** DirectDraw Helper ప్రోగ్రామ్ ఇది. గేమ్‌లు, వీడియోలు ప్లే చేసేటప్పుడు సౌండ్, డిస్‌ప్లేకార్డ్‌ల నుండి నాణ్యమైన ఔట్‌పుట్ ఉత్పత్తి చెయ్యబడేలా మైక్రోసాఫ్ట్ సంస్థ రూపొందించిన టెక్నాలజీనే DirectX ఈ నేపధ్యంలో Win 95/98/Me వంటి పాత ఆపరేటింగ్ సిస్టమ్‌లలో DirectXలో ఒక భాగమైన Direct Draw అనే మాడ్యూల్ DDHELP అనే ప్రోగ్రామ్ ద్వారా మెమరీలో రన్ చేయబడుతుంటుంది. ఇది అతి ముఖ్యమైన ప్రోగ్రామ్ కావడం వల్ల దీన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ end task చెయ్యకండి.

**Deskup.exe:** మన వద్ద Iomega ZIP డ్రైవ్ కానీ, ఇతర Iomega స్టోరేజ్ డ్రైవ్ గానీ ఉన్నట్లయితే డెస్క్‌టాప్‌పై ఆ డ్రైవ్ ప్లగ్‌ఇన్ చెయ్యబడిందా లేదా అన్నది status తెలియజెయ్యడానికి మెమరీలో ఈ ప్రోగ్రామ్ రన్ అవుతుంటుంది. కనెక్ట్ చెయ్యబడినదీ లేనిదీ మనకు ఎటూ తెలుస్తుంది కాబట్టి కేవలం status కోసం రన్ అయ్యే ఈ ప్రోగ్రామ్‌ని డిసేబుల్ చేసుకోవచ్చు.

**Detector.exe:** LG స్కానర్ ఉన్న కంప్యూటర్లలో సహజంగా రన్ అయ్యే ప్రోగ్రామ్ ఇది. స్కానర్‌పై బటన్లని ఉపయోగించవలసిన పనిలేకుండా నేరుగా System Trayలో ఉండే ఐకాన్‌ని క్లిక్ చేయడం ద్వారానే స్కానింగ్ ప్రారంభించబడాలంటే ఈ ప్రోగ్రామ్ రన్ అవుతూ ఉండాలి. ఒకవేళ మీరు LG స్కానర్‌తోపాటు వచ్చే సిస్టమ్ ట్రే ఐకాన్‌ని పెద్దగా వాడకపోతున్నట్లయితే Start>Run>msconfig>startup అనే విభాగం ద్వారా డిసేబుల్ చేయవచ్చు.

**Devldr16.exe:** మీ కంప్యూటర్లో creative సౌండ్‌కార్డ్ ఉన్నట్లయితే DOS ఆధారంగా రన్ అయ్యే గేమ్‌లను ఆడేటప్పుడు వాటిలోనూ సౌండ్ విన్పించబడాలంటే ఈ ప్రోగ్రామ్ తప్పనిసరిగా రన్ అవుతుండాలి. అయితే చాలా సందర్భాల్లో క్రియేటివ్ సంస్థకు చెందిన ఇటువంటి ముఖ్యమైన సర్వీసులు అకస్మాత్తుగా సిస్టమ్ క్రాష్ అవడానికి, రీస్టార్ట్ అవడానికి దారితీస్తున్నాయి. కాబట్టి వీలైనంత వరకూ క్రియేటివ్ పాతతరం సౌండ్‌కార్డ్‌లను, వాటిద్వారా వచ్చే డ్రైవర్లని వాడకపోవడం అన్ని విధాలా శ్రేయస్కరం.

**Dfrgfat.exe:** మన హార్డ్‌డిస్క్‌లో FAT32 ఫైల్ సిస్టమ్ కలిగిన ఏ వైనా డ్రైవ్‌లను డీఫ్రాగ్‌మెంట్ చేస్తున్నట్లయితే అలా డీఫ్రాగ్‌మెంట్ చెయ్యబడే సమయంలో ఈ ప్రోగ్రామ్ బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతుంటుంది. అలాగే NTFS ఫైల్ సిస్టమ్‌కి చెందిన పార్టీషన్లని డీఫ్రాగ్ చేస్తున్నట్లయితే Dfrgntfs.exe అనే ప్రోగ్రామ్ రన్ చెయ్యబడుతుంటుంది. డీఫ్రాగ్‌మెంటేషన్ పూర్తయిన వెంటనే ఆయా ప్రోగ్రాములు కూడా మెమరీలో నుండి తొలగించబడతాయి.

**DiAgent.exe:** Sound Blaster Live సౌండ్‌కార్డ్ డ్రైవర్లని ఇన్‌స్టాల్ చేసినప్పుడు సౌండ్‌కార్డ్, స్పీకర్ల పనితీరుని పరీక్షించడానికి సిస్టమ్ ట్రేలో

## ఏ బ్రౌజర్ ఎంత మెమరీని వాడుకుంటోంది..?

ఒకప్పుడు తగిన నాలెడ్జ్ లేక కేవలం ఇంటర్నెట్‌లో వెబ్‌సైట్లని చూడడానికి Internet Explorer ప్రోగ్రామ్‌ని మాత్రమే ఉపయోగించేవారు ఇప్పుడు దాని కన్నా మెరుగైన Firefox, Opera, Safari వంటి ఇతర బ్రౌజర్లు కూడా పరీక్షించడం ప్రారంభించారు. ఈ నేపధ్యంలో మూడు నెలల క్రితం కంప్యూటర్ ఎరాలోనే ఏ బ్రౌజర్ బెటర్ అని ఒక ఫుల్ పేజీ విశ్లేషణాత్మక వ్యాసాన్ని ప్రచురించడం జరిగింది. ఇటీవల Memory Watcher అనే ప్రోగ్రామ్ ద్వారా వివిధ బ్రౌజర్లు వినియోగించుకుంటున్న మెమరీ గురించి పరిశోధిస్తే ఆసక్తికరమైన వాస్తవాలు వెలుగుచూశాయి. Safari బ్రౌజర్ గరిష్టంగా 630MB మెమరీని, ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరల్ 8 బ్రౌజర్ (ఇది ఇంకా Beta దశలో ఉంది) తర్వాతి స్థానంలో 194MB మెమరీని, Flock బ్రౌజర్ 191MB మెమరీని, Opera బ్రౌజర్ 190MB మెమరీని వినియోగించుకుంటుంటే అన్నింటికంటే తక్కువ స్థాయిలో Firefox 3 బ్రౌజర్ కేవలం 111MB మెమరీని మాత్రమే ఉపయోగించుకుంటూ చాలా అద్భుతంగా పనిచేస్తోంది. అంటే మెమరీ మేనేజ్‌మెంట్ పరంగా Firefox 3 ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ఇతర బ్రౌజర్లు అన్నింటికన్నా చాలా మెరుగ్గా ఉన్నట్లు దీన్నిబట్టి అర్థమవుతోంది. ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరల్ వంటి సెక్యూరిటీ రిస్క్‌లు ఎక్కువున్న బ్రౌజర్లని మానేసి ఇప్పుడైనా Firefox 3ని వాడడం ప్రారంభించండి.

**www.esnips.com అనే సైట్‌లో అకౌంట్ క్రియేట్ చేసుకుని ఏ తరహా ఫైల్‌నైనా మీ స్నేహితులతో పంచుకోవచ్చు.**

ఒక ఐకాన్ ప్రత్యక్షమవుతుంది కదా! ఆ ఐకాన్ వెనుక బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అయ్యే ప్రోగ్రామ్ ఈ DiAgent.exeనే! అవసరం అయినప్పుడు Start>Programs ద్వారా ఈ ప్రోగ్రామ్‌ని యాక్సెస్ చేసుకోగలిగినప్పుడు ఎల్లప్పుడూ ఈ ప్రోగ్రామ్ రన్ అవడం వల్ల సిస్టమ్ ట్రే ఇరుకైపోవడం తప్ప లాభమేమిటి చెప్పండి. అందుకే Start>Run>Msconfig>Startup అనే విభాగంలోకి వెళ్లి ఇది విండోస్‌తోపాటు ఆటోమేటిక్‌గా రన్ అవకుండా డిసేబుల్ చేయండి.

**DirectCD.exe:** మనం Easy CD Creator సాఫ్ట్‌వేర్‌ని ఇన్‌స్టాల్ చేసుకున్నట్లయితే మామూలుగా సిడి రైటింగ్ చేసుకునే సదుపాయంతోపాటు My Computerలో ఒక డ్రైవ్ నుండి మరో డ్రైవ్‌కి ఫైళ్లని, ఫోల్డర్లని ఎలా నే




రుగా కాపీ/పేస్ట్ చేస్తుంటామో అంత ఈజీగా హార్డ్‌డిస్క్‌లోని డేటాని సిడిలోకి కాపీ చెయ్యడానికి DirectCD అనే పాకెట్ రైటింగ్ సాఫ్ట్‌వేర్ కూడా పొందుపరచబడి లభిస్తుంటుంది కదా! ఆ DirectCD ప్రోగ్రామ్ యొక్క ప్రాసెసే ఈ DirectCD.exe. వాస్తవానికి directCD టెక్నాలజీ ద్వారా సిడిలోకి డేటాని రైట్ చేసినప్పుడు ఆ డేటా వేరే మోడల్ సిడి/డివిడి రామ్ డ్రైవ్‌లను కలిగి ఉంటే ఇతర పిసిల్లో ఓపెన్ అవకపోవడం చాలా పెద్ద సమస్య. అందుకే చాలా మంది Neroతోపాటు వచ్చే InCDని గానీ, ఈ DirectCD అనే పాకెట్ రైటింగ్ టెక్నాలజీని పెద్దగా వాడరు.

**Djfgucxr.exe:** మీ కంప్యూటర్లో W32.Gluber.B@mm అనే వైరస్ ఉన్నట్లయితే మీ టాస్క్ మేనేజర్‌లో ఈ ప్రాసెస్ రన్ అవుతుంటుంది. వెంటనే మీ ఏంటీవైరస్ సాఫ్ట్‌వేర్‌ని అప్‌డేట్ చేసుకుని సిస్టమ్ మొత్తాన్నీ స్కాన్ చేసి ఆ వైరస్‌ని పిసి నుండి తొలగించుకోండి.

**DKService.exe:** మనవద్ద Diskkeeper/Disk keeper Lite సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉంటే ఈ సర్వీస్ బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతుంటుంది. హార్డ్‌డిస్క్‌ని సమర్థవంతంగా డీఫ్రాగ్ చెయ్యడానికి disk keeper అనే ప్రోగ్రామ్‌ని సహజంగా వాడుతుంటారు. ఈ ప్రాసెస్‌ని డిసేబుల్ చేసినట్లయితే ఆ సాఫ్ట్‌వేర్ పనిచేయదు కాబట్టి దాని జోలికి వెళ్లకండి.

**Dl.exe:** KaZaA, Limewire అని ప్రోగ్రాముల ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే సాఫ్ట్‌వేర్లకు, గేమ్‌లకు ఇన్‌ఫెక్ట్ అయి మన కంప్యూటర్లోకి ప్రవేశించే trojan horse ప్రోగ్రామ్ ఇది. మీ విండోస్ task managerలో ఇది రన్ అవుతున్నట్లయితే ఇది మీకు ఇన్‌ఫెక్ట్ అయినట్లు భావించాలి. మనం నెట్‌కి కనెక్ట్ అయినప్పుడు ఈ ట్రోజాన్ ప్రోగ్రామ్ నెట్ నుండి ఇతర వైరస్‌లను తెచ్చి మన పిసిలో పడేస్తుంటుంది. ఈ నేపధ్యంలో వీలైనంత త్వరగా ఏంటీవైరస్‌తో సిస్టమ్‌ని స్కాన్ చేసి ఈ ట్రోజాన్‌ని తొలగించుకోవడంతోపాటు శక్తివంతమైన firewall ప్రోగ్రామ్‌ని మీ పిసిలో అందుబాటులో ఉంచుకోవడం మంచిది.

**Dllhost.exe:** మనం విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌లో ఉపయోగించే అనేక ప్రోగ్రాములు పలు dll ఫైళ్లపై ఆధారపడి పనిచేస్తాయని మీకు తెలిసే ఉంటుంది. దాదాపు అధికశాతం మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్లకు, ఇతర థర్డ్‌పార్టీ కంపెనీల వారి సాఫ్ట్‌వేర్లకు కామన్ dll ఫైళ్లు మన సిస్టమ్‌లో నుండి అవసరం అయిన సమయంలో మెమరీలోకి లోడ్ చెయ్యబడుతుంటాయి. ఇలా dll ఫైళ్లు అన్నింటినీ host చేసే అతి ముఖ్యమైన సర్వీసే dllhost.exe. ఈ ప్రాసెస్ అసలు మనకు task managerలోనూ కన్పించదు. వివిధ dll ఫైళ్లు లోడ్ అయ్యేటప్పుడు మాత్రమే మెమరీలో రన్ అయి దానంతట అదే మెమరీ నుండి మళ్లీ తొలగించబడుతుంటుంది. అయితే జావా కోడ్‌తో కూడిన వెబ్‌సైట్లని బ్రౌజ్ చేసేటప్పుడు Java Runtime Environment వాడబడినప్పుడు ఆయా సైట్లని క్లోజ్ చేసిన తర్వాత కూడా dllhost.exe ప్రాసెస్ Task managerలో కన్పిస్తుంటుంది. అంటే అది జావా ఆబ్జెక్టులను రన్ చేసినప్పుడు సక్రమంగా unload అవడం లేదన్నమాట.

**Dpps2.exe:** మనం బ్రౌజ్ చేస్తున్న వెబ్‌సైట్లు ఎవరైనా మనవైపు వస్తున్నారని తెలియగానే ఒక్క బటన్‌తో మాయం చేసేలా Donot Panic అనే ప్రోగ్రామ్ లభిస్తోంది కదా నెట్‌లో! మీరు ఆ ప్రోగ్రామ్‌ని వాడుతున్నట్లయితే బ్యాక్‌గ్రౌండ్‌లో dpps2.exe అనే ప్రాసెస్ నడుస్తుంటుంది. ఈ ప్రోగ్రామ్ వాడుతున్న వారు ఈ ప్రాసెస్‌ని క్లోజ్ చెయ్యకండి. ఇకపోతే సందర్భం వచ్చింది కాబట్టి ఈ సాఫ్ట్‌వేర్ వల్ల కలిగే కొన్ని అసౌకర్యాలు చూద్దాం. Donot Panic సాఫ్ట్‌వేర్ రన్ అవుతున్నట్లయితే ఒక్కోసారి మెయిల్ మెసేజ్‌లలోని లింకులు పనిచెయ్యకపోవడం, కొత్త windows explorer విండో ఓపెన్ అవకపోవడం వంటి పలు సమస్యలు తలెత్తుతుంటాయి. సో జాగ్రత్త.

**Drvsys.exe:** మీ టాస్క్ మేనేజర్‌లో ఈ ప్రాసెస్ రన్ అవుతున్నట్లయితే మీ కంప్యూటర్‌కి W32.Beagle.W@mm \ W32.Bagle.z@MM అనే వైరస్ ఇన్‌ఫెక్ట్ అయినట్లు భావించాలి. లేటెస్ట్ ఏంటీవైరస్ అప్‌డేట్లతో సిస్టమ్ మొత్తాన్నీ క్షుణ్ణంగా స్కాన్ చేయండి.

**DuMeterSvc.exe:** మన ఇంటర్నెట్ కనెక్షన్ యొక్క download, upload స్పీడ్‌లను ఎప్పటికప్పుడు ఓ గ్రాఫ్ రూపంలోనూ, రిపోర్ట్‌గానూ చూపించే dumeter అనే సాఫ్ట్‌వేర్ మన పిసిలో ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉంటే ఈ సర్వీస్ బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతుంటుంది.




ఫొటోషాప్‌లో custom actions, brushes వంటివి క్రియేట్ చేసుకుంటే వాటిని Presets ఫోల్డర్‌ని బ్యాకప్ తీసుకోవడం బెటర్.

**DumpRep.exe:** Windows Error Reporting Dump Reporting Tool ఇది. Start>Run>msconfig>Startp జాబితాలో ఇది KernelFaultCheck పేరుతో windows\system32\dumprep 0 -k అనే పాత్‌ని కలిగి కన్పిస్తుంటుంది. ఏదైనా సమస్య తలెత్తి విండోస్ రీస్టార్ట్ అయిపోయినప్పుడు ఆ సమస్య గురించి Error report చెయ్యమంటారా అని విండోస్ కోరుతుంది కదా! అలా ఎర్రర్ రిపోర్ట్ చెయ్యబడడానికి ఈ KernelFaultCheck ద్వారా క్రియేట్ చెయ్యబడే మెమరీ డంప్‌నే ఆధారంగా ఉంటుంది. విండోస్‌లోని Error reporting సదుపాయం ఆన్ చేయబడినప్పుడు మాత్రమే ఈ ఎర్రర్ డంప్ క్రియేట్ చెయ్యబడుతుంది. పరిశీలన మీద తెలిసిన మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే windows error reporting ఆన్‌లో ఉన్నప్పుడు మాత్రమే ఆపరేటింగ్ సిస్టమ్ క్రాష్ అవడం లేదా IE క్రాష్ అవడం వంటి ఎక్కువ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో Control Panel>System>Sytem Properties డైలాగ్‌బాక్స్‌లోకి వెళ్లి Error reportingని డిసేబుల్ చేసుకోవడం అన్ని రకాలుగా ఉత్తమం.

**DVDTray:** HP డివిడి రైటర్లు వాడుతున్నట్లయితే వాటితోపాటు అందించబడే సాఫ్ట్‌వేర్‌తోపాటు ఆటోమేటిక్‌గా DVDTray.exe అనే విండోస్ startup ప్రోగ్రామ్ ఇన్‌స్టాల్ చెయ్యబడుతుంది. ఇది బ్యాక్‌గ్రౌండ్‌లో పనిచేస్తూ మన దగ్గర ఉన్న డివిడి రైటర్ యొక్క firmware ఏమైనా అప్‌డేట్ చెయ్యబడినదా అన్నది HP వెబ్‌సైట్‌కి కనెక్ట్ అయి తనిఖీ చేస్తుంటుంది. Firmware అప్‌డేట్ చేసుకునే ప్రొసీజర్ తెలియని వారు, లేదా ఈ ప్రోగ్రామ్ వద్దనుకునే వారు Start>Run>msconfig>startup అనే విభాగంలోకి వెళ్లి దీన్ని డిసేబుల్ చేసుకోవచ్చు. అదీగాక ఇది 4.4MB వరకూ మెమరీని వినియోగించుకుంటుంది.

**DW.exe:** DrWatson అనే మైక్రోసాఫ్ట్ సంస్థ యొక్క అప్లికేషన్ ఎర్రర్ రిపోర్టింగ్ టూల్ ఇది. WinXP లేదా Office XP సాఫ్ట్‌వేర్లని ఇన్‌స్టాల్ చేసినప్పుడు ఆటోమేటిక్‌గా ఇన్‌స్టాల్ అయ్యే ముఖ్యమైన ప్రోగ్రామ్ ఇది. ఏదైనా అప్లికేషన్ క్రాష్ అయినప్పుడు అప్పటికప్పుడు విండోస్ taskmanagerలో ఈ ప్రోగ్రామ్ లోడ్ అవుతుంది. కంప్యూటర్‌ని రీస్టార్ట్ చేస్తారా, సమస్యని మైక్రోసాఫ్ట్‌కి రిపోర్ట్ చెయ్యమంటారా వంటి ఆప్షన్లని ఈ ప్రోగ్రామ్ చూపిస్తుంది. ఆ తర్వాత అలా క్రాష్ అయిన అప్లికేషన్‌ని క్లోజ్ చేసి వివిధ అప్లికేషన్, ఆపరేటింగ్ సిస్టమ్ సెట్టింగులను capture చేసి, అలా క్రాష్ అవడానికి కారణమైన డేటా ఫైళ్ల ఆధారంగా మెమరీ డంప్‌ని క్రియేట్ చేసి మైక్రోసాఫ్ట్‌కి తెలుపుతుంది.

**Dxdllreg.exe:** Microsoft DirectX DLL register ప్రోగ్రామ్ ఇది. మైక్రోసాఫ్ట్ DirectX 9 వెర్షన్‌కి చెందిన DLL ఫైళ్లని విండోస్‌లో రిజిస్టర్ చెయ్యడానికి ఈ ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. DirectX 9 ఇన్‌స్టలేషన్ సమయంలో ఈ ప్రోగ్రామ్ కూడా ఇన్‌స్టాల్ అయి directX ఇన్‌స్టాలేషన్ పూర్తయిన తర్వాత కంప్యూటర్‌ని రీస్టార్ట్ చెయ్యవలసి వస్తుంది కదా! అలా రీస్టార్ట్ చేసిన వెంటనే DirectX dll ఫైళ్లని ఇది రిజిస్టర్ చేస్తుంది.

**E_a10ic2.exe:** మీవద్ద Epson Stylus 60 సిరీస్‌కి చెందిన ఇంక్‌జెట్ ప్రింటర్లు ఉన్నట్లయితే Epson Status Monitor 3 అనే ప్రోగ్రామ్ ఈ ఫైల్ సహాయంతో రన్ అవుతుంటుంది. ప్రింటర్ స్టేటస్‌కి చెందిన ప్రోగ్రామిది. మీవద్ద ఇతర మోడళ్లకు చెందిన Epson ప్రింటర్లు ఉన్నా E_s అనే పదాలతో మొదలయ్యే ప్రోగ్రాములు బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతుంటాయి.

**Ebot.exe:** Digital River అనే సంస్థకు చెందిన EBot అనే సాఫ్ట్‌వేర్‌ని మీ కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చేసి రన్ చేస్తున్నప్పుడు టాస్క్‌మేనేజర్‌లో ఈ ప్రోగ్రామ్ రన్ అవుతుంటుంది. మన కంప్యూటర్‌కి సంబంధించిన తాజా అప్‌డేట్లని, hotfixలను, addonలను ఆటోమేటిక్‌గా డౌన్‌లోడ్ చేసుకోవడానికి ఉపయోగపడే ప్రోగ్రామ్‌గా చలామణి అవుతున్న ఈ ప్రోగ్రామ్ వల్ల ఒక్కోసారి మన కంప్యూటర్లో ఇప్పటికే ఉన్న లేటెస్ట్ వెర్షన్ hotfixలు, addonల స్థానంలో పాత వెర్షన్‌ని డౌన్‌లోడ్ చేయబడి ఇన్‌స్టాల్ చెయ్యబడుతుండడం వల్ల పలు సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్లు తెలిసింది. సో.. వీలైనంత వరకూ మీ ఆపరేటింగ్ సిస్టమ్ అప్‌డేట్‌గా ఉండాలంటే Windows Update ద్వారా అప్‌డేట్ చేసుకోవడమే మేలు తప్ప ఇలాంటి వాటిని ఉపయోగించకండి.

**EchoCtrl.exe:** కొన్ని మోడళ్లకు చెందిన C-Media సౌండ్‌కార్డ్ డ్రైవర్లతో పాటు ఇన్‌స్టాల్ అయి రన్ అయ్యే ప్రోగ్రామ్ ఇది. ఈ ప్రోగ్రామ్ సిస్టమ్‌ట్రేలో ఒక ఐకాన్‌ని క్రియేట్ చేసి సౌండ్‌కార్డ్ యొక్క Echoని పెంచడానికి, తగ్గించడానికి వీలుగా అక్కడ ఆప్షన్లు కల్పిస్తుంది. ఇది కూడా మెమరీలో కొంత మెమరీని వినియోగించుకుంటూ ఉండడం వల్ల Echo పెంచడం, తగ్గించడం పెద్దగా చేయని వారు ఈ ప్రోగ్రామ్‌ని డిసేబుల్ చేసుకోవడం మంచిది. Start>run>msconfig>Startup ద్వారా దీన్ని డిసేబుల్ చేయొచ్చు.

**ekrn.exe:** ESET NOD32 ఏంటీవైరస్ సాఫ్ట్‌వేర్‌ని ఉపయోగించే వారి కంప్యూటర్లో బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అయ్యే సర్వీస్ ఇది. ఆ ఏంటీవైరస్




## ఆన్‌లైన్ సైంటిఫిక్ కాలిక్యులేటర్, యూనిట్‌కన్వర్షన్

విండోస్‌లో పొందుపరచబడిన సైంటిఫిక్ కాలిక్యులేటర్ కన్నా మరిన్ని ఎక్కువ ఆప్షన్లతో ఆకర్షణీయంగా రూపొందించబడిన కాలిక్యులేటర్ కావాలనుకుంటే http://www.ecalc.com/calculator/scientific అనే సైట్‌లోకి వెళ్లండి. అందులో ఎడమచేతి వైపు సైంటిఫిక్ కాలిక్యులేటర్ కుడిచేతి వైపు unit converter లభిస్తుంది. యూనిట్ కన్వర్టర్ ద్వారా Time, power, volume, area, energy, length, forece వంటి పలురకాల కాలిక్యులేషన్లని నిర్వర్తించుకోవచ్చు. ఆన్‌లైన్‌లో ఎక్కువ స్పెండ్ చేసేవారు చూడండి.



## ఎంత RAM వేసుకోవచ్చో తెలియడం లేదా?

ప్రతీ మదర్‌బోర్డ్ గరిష్టంగా కొంతవరకూ మాత్రమే మెమరీని సపోర్ట్ చెయ్యగలుగుతుంది. అదీ కూడా ఒక్కో స్లాట్‌కి ఎంత వేయాలి అన్నది కూడా గరిష్ఠ పరిమితి విధించబడి ఉంటుంది. సహజంగా మన కంప్యూటర్లో ఎంత రామ్ వేసుకోవచ్చు అన్నది మదర్‌బోర్డ్ manualలో రాయబడి ఉంటుంది. మీవద్ద అది మిస్ అయినట్లయితే మీ మదర్‌బోర్డ్ మెమరీ పరిమితులు తెలుసుకోవాలంటే http://images.crucial.com/drivers/CrucialScan.exe అనే లింకులో లభించే **Crucial System Scanner** అనే చిన్న ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని రన్ చేయండి. ఇది రన్ అయ్యేటప్పుడు నెట్‌కి కనెక్ట్ అయి ఉండాలి. ఇది రన్ చేసిన కొద్ది క్షణాల తర్వాత మీ మదర్‌బోర్డ్ మోడల్, దాని మెమరీ పరిమితుల గురించి సమగ్రమైన వివరణ కన్పిస్తుంది.




మీ IP అడ్రస్‌లో సమస్య వల్ల ఏ సైట్‌నైనా యాక్సెస్ చెయ్యలేకపోతున్నట్లయితే proxy సైట్లని ఉపయోగించి ఆ సైట్‌ని ఓపెన్ చేసుకోండి.

రియల్‌టైమ్ స్కానింగ్, ఏంటీవైరస్‌ని autoupdate చెయ్యడం వంటి పనులన్నింటినీ ఈ ప్రోగ్రామ్ చేస్తుంటుంది. ఈ సర్వీస్ సహజంగా 32-42MB వరకూ మెమరీని ఆక్రమించుకుంటుంది. అయినా ఏంటీవైరస్ సక్రమంగా పనిచెయ్యడానికి అతి కీలకమైన సర్వీస్ కాబట్టి దాన్ని డిసేబుల్ చేయకూడదు.

**Evntsvc/TkBellExe/Realsched:** మన కంప్యూటర్లో RealOne Player Gold సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉన్నట్లయితే విండోస్ startupలో పై మూడు పేర్లలో ఏదో ఒక పేరుతో ప్రాసెస్ రన్ అవు




తుంటుంది. సహజంగా win 9x/Me ఆపరేటింగ్ సిస్టమ్‌లలో Real Player ఇన్‌స్టాల్ చేస్తే అందులో TkBellExe పేరుతో ఇది కన్పిస్తుంది. అదే 2000/XPలలో మనం సిస్టమ్‌లో ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉన్న రియల్ ప్లేయర్ వెర్షన్‌ని బట్టి ఒక్కోసారి Realsched.exe అనే పేరుతోనూ, కొన్ని వెర్షన్లకు Evntsvc.exe అనే పేరుతోనే ప్రాసెస్ రన్ అవుతుంటుంది. అయితే ఈ ప్రాసెస్ వల్ల విండోస్ బూటింగ్ చాలా నెమ్మదిస్తుంది కాబట్టి దీన్ని డిసేబుల్ చేసుకోవడం ఉత్తమం. దీనివల్ల పెద్దగా అదనంగా ఒరిగే ప్రయోజనం కూడా లేదు.

**Evthtm.exe:** అశ్లీల వెబ్‌సైట్లని చూడడం ద్వారా వ్యాప్తి చెందే Troj/Dluca-M అనే వైరస్ మీ కంప్యూటర్లో ఉంటే విండోస్ task manager లో ఈ ప్రోగ్రామ్ రన్ అవుతుంటుంది. ఈ వైరస్ కారణంగా కంప్యూటర్, ఇంటర్నెట్ కనెక్షన్ స్లో అవడంతోపాటు నెట్‌కి కనెక్ట్ అయినప్పుడు మరిన్ని వైరస్‌లు మన సిస్టమ్ ఇన్‌ఫెక్ట్ అవుతుంటాయి. ఇదే వైరస్ మన పిసిలో HOT_TARTS, IvvtowII, Sp2CTR, VIRGINS, SYSDXVID వంటి పలు ఫైళ్ల రూపంలో దర్శనమిస్తుంటుంది. వెంటనే లేటెస్ట్ ఏంటీవైరస్ డెఫినిషన్లతో సిస్టమ్ మొత్తాన్నీ పూర్తిగా స్కాన్ చేసి ఈ వైరస్ తొలగించుకోండి.

**Exceldll32.exe:** మీ పిసిలో W32.Randex.AZ అనే వైరస్ ఉన్నట్లయితే ఈ ప్రోగ్రామ్ రన్ అవుతున్నట్లు టాస్క్‌మేనేజర్‌లో కన్పిస్తుంది. ఏంటీవైరస్‌తో సిస్టమ్ స్కాన్ చేసి వైరస్‌ని క్లీన్ చెయ్యవలసి ఉంటుంది.

**Explore.exe:** W32.Gaobot.ADM అనే వైరస్‌తోపాటు ఇతర అనేక రకాల వైరస్‌లు మనం అది వైరస్ అని సులభంగా గుర్తించడానికి వీల్లేకుండా ఈ పేరుతో బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవుతుంటాయి. సహజంగా explore అంటే అది explorer.exe ప్రోగ్రామేమో అని భ్రమపడే అవకాశం ఉంది కదా! దీన్ని ఆసరాగా చేసుకునే ఈ పేరుతో పలు వైరస్‌లు రన్ అవుతుంటాయి. మీ పిసిలో కూడా ఈ ప్రాసెస్ ఉంటే సిస్టమ్‌ని స్కాన్ చేయండి.

**Explorer.exe:** విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌కి సంబంధించిన ముఖ్యమైన ప్రోగ్రామ్ ఇది. మనకు స్క్రీన్‌పై కన్పించే Start మెనూ, టాస్క్‌బార్, డెస్క్‌టాప్ వంటి ప్రధానమైన అంశాలన్నీ ఈ ప్రోగ్రామ్ ద్వారానే రన్ అవుతుంటాయి. ఏ కారణం చేతైనా విండోస్‌లో ఈ ప్రోగ్రామ్ క్రాష్ అయినట్లయితే Ctrl+Alt+Del కీలను ప్రెస్ చేయడం ద్వారా టాస్క్ మేనేజర్‌లోకి వెళ్లి File>




New Task అనే ఆప్షన్ ఎంచుకున్నప్పుడు ప్రత్యక్షమయ్యే డైలాగ్‌బాక్స్‌లో explorer అని టైప్‌చేస్తే తిరిగి ఈ ప్రాసెస్ ప్రారంభించబడుతుంది.

**EZulaMain.exe:** Limewire, KaZaA వంటి ఫైల్ షేరింగ్ నెట్‌వర్క్‌ల ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే పైరేటెడ్ సాఫ్ట్‌వేర్, గేమ్‌లతో పాటు అంటుకుని వచ్చే ప్రమాదకరమైన వైరస్ ఇది. ఇది మన సిస్టమ్‌లోకి ప్రవేశించిన తర్వాత internet explorer బ్రౌజర్‌ని హైజాక్ చెయ్యడంతోపాటు మనం ఓపెన్ చేసే అన్ని వెబ్‌సైట్లలో ఇష్టం వచ్చినట్లు ఎడాపెడా అడ్వర్‌టైజ్‌మెంట్లు చూపిస్తుందీ వైరస్. అలాగే పాపప్ అడ్వర్‌టైజ్‌మెంట్లు మామూలే! వీలైనంత వరకూ దీని బారిన పడకుండా ఉండాలంటే Limewire వంటి ఫైల్ షేరింగ్ నెట్‌వర్క్‌ల ద్వారా వేటినీ డౌన్‌లోడ్ చెయ్యకుండా ఉండడమే మేలు.

**F-Sched.exe:** F-PROT ఏంటీవైరస్ ప్రోగ్రామ్ మీ కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చెయ్యబడినట్లయితే బ్యాక్‌గ్రౌండ్‌లో ఈ ప్రాసెస్ రన్ చెయ్యబడుతుంటుంది. నెట్ నుండి F-PORT ఏంటీవైరస్ అప్‌డేట్లని డౌన్‌లోడ్ చెయ్య

## డిస్పోజబుల్ పోస్టల్ అడ్రస్‌లు కావాలనుకుంటే

ఏమైనా వెబ్ ఫారంలను నింపేటప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో ఏ అమెరికాలోనో, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్ వంటి దేశాల్లో నివశిస్తున్నట్లు మీ పోస్టల్ అడ్రస్ నింపవలసి వచ్చినట్లయితే కేవలం ఆ ఫారం నింపడానికి మాత్రమే ఆయా దేశాల పోస్టల్ వివరాల ఆధారంగా మీకంటూ ఓ తాత్కా




లిక అడ్రస్‌ని సృష్టించుకోవాలంటే http://www.fakenamegenerator.com/ అనే సైట్‌కి వెళ్లి మేల్‌నా, ఫిమేల్‌నా, నివశిస్తున్న దేశం వగైరా వివరాలను తెలిపినట్లయితే వెంటనే క్రింద ఓ ఫారిన్ పేరు, అడ్రస్ ఆటోమేటిక్‌గా సృష్టించబడుతుంది. దాన్ని అవసరం అయినచోట వాడవచ్చు.

## మరిన్ని ఆప్షన్లతో కూడిన Explorer++

Windows Explorer ప్రోగ్రామ్‌లో లభించని అనేక అదనపు ఆప్షన్ల వాడదలుచుకున్నట్లయితే http://www.explorerplusplus.com/download అనే సైట్‌లో లభించే Explorer ++ అనే చిన్న ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని వాడి చూడండి. ఫైర్‌ఫాక్స్‌లో మాదిరిగా Ctrl+T కొడితే కొత్త టాబ్ ఓపెన్ అయ్యేలా ఈ explorer ++ ప్రోగ్రామ్‌లో రాయబడి ఉంటుంది. దాదాపు ఫైర్‌ఫాక్స్‌లో ఉపయోగించబడే అన్ని రకాల కీబోర్డ్ షార్ట్‌కట్‌లు ఇందులో పనిచేస్తాయి. ఫిల్టర్లని సపోర్ట్ చేస్తుంది, దీని సహాయంతో ఫైళ్లని విడగొట్టుకోవచ్చు, పలు ఫైళ్లని జతచేసుకోవచ్చు. Windows Explorer లో సహజంగా కన్పించని అనేక ఆప్షన్లు ఈ ఉచిత ప్రోగ్రామ్‌లో కన్పిస్తాయి.



కొత్త కంప్యూటర్‌ని కొన్నప్పుడు వివిధ భాగాలకు ఎప్పటివరకూ వారెంటీ ఉందో వివరంగా ఒక చోట రాసి పెట్టుకోవడం మంచిది.

డానికి, షెడ్యూల్ చెయ్యబడిన సమయంలో ఆటోమేటిక్‌గా సిస్టమ్ మొత్తాన్నీ వైరస్ స్కానింగ్ చెయ్యడానికి ఈ ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. దీన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ క్లోజ్ చెయ్యకండి. ముఖ్యమైన ప్రోగ్రామ్ ఇది.

**FAMEH32.exe:** F-Secure Alert and Management Extension Handler ప్రోగ్రామ్ ఇది. మీ కంప్యూటర్లో F-Secure ఏంటీవైరస్‌గానీ, లేదా Internet Firewall ప్రోగ్రామ్ కానీ ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉంటే ఈ ప్రోగ్రామ్ రన్ అవుతుంటుంది. ఇది తప్పనిసరిగా ఉండవలసిన ప్రోగ్రామ్.

**Farmmext.com:** మీ విండోస్ టాస్క్‌మేనేజర్‌లో ఈ ప్రోగ్రామ్ రన్ అవుతున్నట్లయితే ఓ ప్రమాదకరమైన ఏడ్‌వేర్ ప్రోగ్రామ్ మీ సిస్టమ్‌లో తిష్టవేసినట్లు భావించాలి. దీని ఫలితంగా నెట్‌కి కనెక్ట్ అయినప్పుడు ఇబ్బడి ముబ్బడిగా అడ్వర్‌టైజ్‌మెంట్లు చూపించబడడంతోపాటు కంప్యూటర్ హ్యాంగ్ అయిపోవడం, విండోస్ startup, shutdownలో ఎర్రర్ మెసేజీలు రావడం జరుగుతుంటుంది. Spybot Search & Destroy ప్రోగ్రామ్‌తో సిస్టమ్‌ని పూర్తిగా స్కాన్ చెయ్యడంతోపాటు లేటెస్ట్ ఏంటీవైరస్ డెఫినిషన్లు కలిగిన ఏంటీవైరస్ ప్రోగ్రామ్‌ని కంప్యూటర్‌ని క్షుణ్ణంగా తనిఖీ చేయండి.

**FaxSvc.exe:** Windows 2000/XP/Server 2003 ఆపరేటింగ్ సిస్టమ్‌లలో పొందుపరచబడిన ఫ్యాక్స్ సదుపాయం యొక్క సర్వీస్ ఇది. ControlPanelలోని fax ఐకాన్‌ని క్లిక్ చేసినప్పుడు ప్రత్యక్షమయ్యే పలు కాన్ఫిగరేషన్ ఆప్షన్లు ఈ సర్వీస్ ద్వారానే ఉత్పత్తి చెయ్యబడుతుంటాయి. సో Microsoft fax సదుపాయాన్ని వాడేవారు ఈ సర్వీస్‌ని డిసేబుల్ చెయ్యకండి.

**FindFast.exe:** మీ కంప్యూటర్లో Office 95/97/2000 సూట్ ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉన్నట్లయితే Windows ఆపరేటింగ్ సిస్టమ్‌తో పాటు ఆటోమేటిక్‌గా రన్ అయ్యే విధంగా విండోస్ startupలో పొందుపరచబడి ఉ




ండే ప్రోగ్రామ్ ఇది. Microsoft Officeలోనే ఆఫీస్ డాక్యుమెంట్లని వేగంగా వెదకగలిగేలా ఈ ప్రోగ్రామ్ వీలుకల్పిస్తుంది. అయితే వాస్తవానికి దీనివల్ల పెద్దగా ప్రయోజనం కన్పించకపోగా ఒక్కోసారి 2-5 సెకండ్ల పాటు కంప్యూటర్ దానికదే ఫ్రీజ్ అయిపోవడానికి ఈ find fast కారణం అవుతుంటుంది. ఈ నేపథ్యంలో start>run>msconfig>startup అనే విభాగంలోకి వెళ్లి ఈ ప్రోగ్రామ్ విండోస్‌తోపాటు ఆటోమేటిక్‌గా లోడ్ అవకుండా డిసేబుల్ చేసుకోవడం అన్ని విధాలా ఉత్తమం. కొత్త ఆఫీస్ వెర్షన్లలో ఇది ఉండదు.

**Firedaemon.exe:** మీ విండోస్ task managerలో ఈ ప్రోగ్రామ్ గనుక రన్ అవుతున్నట్లు మీ దృష్టికి వచ్చినట్లయితే మీ కంప్యూటర్లో Backdoor.NTHack అనే వైరస్ ఉన్నట్లు భావించాలి. లేటెస్ట్ ఏంటీవైరస్ ప్రోగ్రామ్‌తో సిస్టమ్ మొత్తాన్నీ స్కాన్ చేసి క్లీన్ చేసుకోండి.

**FirewallSvr.exe:** సహజంగా ఈ పేరుని చూసి మన కంప్యూటర్లో మంచి ఫైర్‌వాల్ ప్రోగ్రామ్ ఏదో రన్ చెయ్యబడుతోందని చాలామంది సంతోషిస్తుంటారు. కానీ ఇది W32.Netsky.X@mm /W32.Netsky.Y@mm అనే ప్రమాదకరమైన వైరస్‌కి సంబంధించిన ప్రోగ్రామ్. క్లీన్ చేసుకోండి.

**Flashksk.exe:** SD, MicroSD, MemoryStickDuo వంటి ఫోన్లలోనూ, డిజిటల్ కెమెరాల్లోనూ ఉపయోగించే స్మార్ట్ మీడియా కార్డ్‌లను రీడ్ చెయ్యడానికి కార్డ్‌రీడర్లు లభిస్తుంటాయి కదా! ఆ కార్డ్ రీడర్ ఏదైనా మీ వద్ద ఉండి దాని డ్రైవర్లని ఇన్‌స్టాల్ చేసినప్పుడు వాటితోపాటు రన్ అయ్యే బ్యాక్‌గ్రౌండ్ టాస్క్ ఇది. అయితే ఈ task బ్యాక్‌గ్రౌండ్‌లో రన్ అవడం వల్ల USB పెన్‌డ్రైవ్‌లు వంటి ఇతర USB పరికరాలను eject చెయ్యడం విషయంలో సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్లు తెలిసింది. సో.. మీకూ ఇదే మాదిరి సమస్య ఏర్పడినట్లయితే flashksk.exe అనే సర్వీస్‌ని task manager ద్వారా క్లోజ్ చేసి ప్రయత్నించండి. USB డివైజ్‌ల సమస్య తొలగిపోతుంది.

**Fsb.exe:** మీ task managerలో ఈ ప్రోగ్రామ్ రన్ అవుతున్నట్లు కన్పించినట్లయితే W32.HLLW.Yero.Worm / W32.Fesber.worm అనేది మీ కంప్యూటర్లో రన్ అవుతున్నట్లు భావించి ఏంటీవైరస్‌తో క్లీన్ చేసుకోండి.

**GhostStartService.exe:** పార్టీషన్లని బ్యాకప్ తీసుకోగలిగే Norton Ghost ప్రోగ్రామ్ మన కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చెయ్యబడినప్పుడు




టాస్క్ మేనేజర్‌లో ఈ ప్రాసెస్ రన్ చెయ్యబడుతుంది. Norton Ghost ద్వారా Backup, Restore పనులను చెయ్యడానికి పూనుకున్నప్పుడు బ్యాక్‌గ్రౌండ్‌లో ఈ సర్వీస్ క్రియాశీలంగా పనిచేస్తుంది. విండోస్‌లో పనిచేసే Ghost వెర్షన్‌ని ఉపయోగించేవారు ఈ సర్వీస్‌ని ఎట్టిపరిస్థితుల్లో డిసేబుల్ చెయ్యకండి. అలా చేస్తే Backup, Restore చెయ్యడం వీలుపడదు.

స్థలాభావం వల్ల విండోస్‌లో సహజంగా మనకు తారసపడే ఇతర ముఖ్యమైన సర్వీసుల గురించి ఈ సంచికలో ప్రచురించడం వీలుపడడం లేదు. అయితే ప్రతీ పాఠకుడూ అన్ని సర్వీసుల గురించి తెలుసుకోవాలి కాబట్టి మిగిలిన సర్వీసుల గురించి వచ్చే సంచికలో వివరించడం జరుగుతుంది.

## ఆ పాత మధురాలు – రేడియో మాగంటి

తెలుగు గడ్డపై జన్మించి కళకే జీవితాన్ని అంకితం చేసి, అవిశ్రాంత కళాపిపాసతో ఆణిముత్యాల్లాంటి కళాఖండాలను సృష్టించి, మన జీవితాలను మనసుల్ని స్పృశించి, వాటిలోని మాధుర్యాన్ని ఆస్వాదించమని మనకు వదిలి వెళ్లారు ఎందరో కళామతల్లి ముద్దుబిడ్డలు. కానీ నేటి మిశ్రమ లేదా అర్థం కాని సంగీతం, కీచుగొంతులు, అరుపు గొంతులతో తెలుగు భాషని, సంగీతాన్ని ఖూని చేస్తుంటే తమ హృదయాలలో ఆగ్రహావేశాలతో తల్లడిల్లేవారు ఎందరో! ఈ నేపథ్యంలో అద్భుతమైన ఆపాతమధురాల్ని సృష్టించిన కళాకారులకు అంకితమిస్తూ ప్రవాసభారతీయ దంపతులు వంశీ మాగంటి, శ్రీమతి శ్రీదేవి మాగంటి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆన్‌లైన్ రేడియో సైటే http://www.radio.maganti.org ప్రతీ శనివారం భారతీయ కాలమాన ప్రకారం పదిన్నరకు మొదలయ్యే ఈ రేడియో కార్యక్రమాల్లో ఇంతవరకూ మాయాబజార్, నాగయ్య, టంగుటూరి సూర్యకుమారి, దేవులపల్లి కృష్ణశాస్త్రి పింగళి నాగేంద్రరావు, సాలూరి




రాజేశ్వరరావు, భానుమతి, బి.ఎన్. రెడ్డి, గూడవల్లి రామబ్రహ్మం మొదలైన ఎందరో మేటి కళాకారుల అద్భుత పాటల నిధిని అందించారు. రాబోయే రోజుల్లో ఈ మధురమైన నిధినిక్షేపాల నుండి మనకోసం ఎన్నో బహుమతులు మనకు అందించనున్నారు రేడియో నిర్వాహకులు.

UPSల విషయంలో దాదాపు అన్నీ ఒకటే.. APC లాంటి ప్రముఖ బ్రాండ్లు వారెంటీ పీరియడ్‌లో రీప్లేస్‌మెంట్ కల్పిస్తాయి.




మీ డౌట్స్ పంపించవలసిన అడ్రస్
**ANY DOUBTS PLEASE**
**303, Sai Pavan Nivas, Daieerguda, Kukatpalli, Hyd.**
సమయాభావం వల్ల ఫోన్/మెయిల్ ద్వారా డౌట్స్ చెప్పట్లేదు, సహకరించండి.

## Yahoo Messenger లో కెమెరా బదులు స్క్రీన్

◆ యాహూ మెసెంజర్ ద్వారా ఛాట్ చేసేటప్పుడు మా ఫ్రెండ్‌కి నా కంప్యూటర్ స్క్రీన్‌ని చూపించడానికి వీలుపడుతుందా web camera బదులుగా? అలాగే కెమెరాలో మూవీలను ప్లే చెయ్యవచ్చా?

*- ఆర్. కార్తీక్ ప్రసాద్, రాజమండ్రి*

- మీవద్ద ఉన్న webcamని కాకుండా మీ కంప్యూటర్ స్క్రీన్‌ని మీతో యాహూలో ఛాట్ చేస్తున్న అవతలి వ్యక్తికి liveగా చూపించాలంటే **Screen Camera** అనే సాఫ్ట్‌వేర్ ఉపయోగపడుతుంది. దీని ట్రయల్ వెర్షన్‌ని http://pcwinsoft.com/screencamera/ అనే సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.




ఇకపోతే మీరు అవతలి వ్యక్తికి Webcam invitionని పంపించి దానిద్వారా మీ కంప్యూటర్లో ఉన్న మూవీలను ప్లే చేసి చూపించాలంటే WebcamMax అనే సాఫ్ట్‌వేర్ పనికొస్తుంది. దీని ట్రయల్ వెర్షన్‌ని www.webcammax.com అనే సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## Billy.exe కోడ్ కన్పిస్తోంది..

◆ నాది Dell లాప్‌టాప్. నా కంప్యూటర్లో విండోస్ లోడ్ అయిన తర్వాత ఏ ప్రోగ్రామ్ ఓపెన్ చేసినా Openwith ఓపెన్ అయి notepadలో billy.exe కోడ్ కన్పిస్తోంది. దీన్ని పరిష్కరించే మార్గం చెప్పగలరు.

*- వెంకటేశ్వర్, కంప్యూటర్ ఎరా ఫోరం ద్వారా*

-మీరు చెబుతున్న లక్షణాలను బట్టి మీ లాప్‌టాప్‌కి **Bolgi Worm** ఇన్‌ఫెక్ట్ అయినట్లు అర్థమవుతోంది. విండోస్‌లోని సెక్యూరిటీ లోపాలను ఆసరాగా చేసుకుని విస్తరించే ఈ wormని వీలైనంత త్వరగా fix చేసుకోండి లేదంటే మీరు నెట్‌కి కనెక్ట్ అయినప్పుడు సిస్టమ్‌కి మరింత డామేజ్ జరిగే ప్రమాదం ఉంది. మీరు Dalnetcleaner, cleanernew, cleaner4.1.exe, britney_spears.exe, application.exe వంటి మీకు తారసపడిన ఏదో ఒక ఫైల్‌ని డౌన్‌లోడ్ చేసుకుని రన్ చేయడం వల్ల ఈ worm మీ సిస్టమ్‌లోకి ప్రవేశించింది. దీన్ని Norton Antivirus 2008 లేటెస్ట్ అప్‌డేట్లతో కలిగినది తొలగించగలుగుతుంది. మీవద్ద అది ఉంటే ముందుగా System Restoreని డిసేబుల్ చేసి వైరస్ డెఫినిషన్లని అప్‌డేట్ చేసుకుని సేఫ్ మోడ్‌లో సిస్టమ్‌ని బూట్ చేసి సిస్టమ్ మొత్తాన్నీ స్కాన్ చేయండి. వైరస్ ఫైళ్లు తొలగించబడిన తర్వాత Start>Runలో regedit అని టైప్‌చేసి రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి.. HKEY_LOCAL_MACHINE\Software\Microsoft\Windows\Currrent Version\Run అనే విభాగంలో RPC Patcher అనే ఎంట్రీని తొలగించండి. ఇప్పుడు రిజిస్ట్రీని క్లోజ్ చేసి డెస్క్‌టాప్ మీద ఉండే RPC_VIRUS.txt అనే ఫైల్‌ని కూడా డిలీట్ చేసి సిస్టమ్ నార్మల్ మోడ్‌లో బూట్ చేస్తే సరిపోతుంది.

## ఉచితంగా SMSలు పంపించడం ఎలా?

◆ ఇంటర్నెట్ నుండి సెల్‌ఫోన్‌కి ఉచితంగా SMS మెసేజ్‌లు పంపించే సైట్లు ఏమైనా ఉంటే తెలుపగలరు.

*- వంశీకృష్ణ, కావలి*

- **http://way2sms.com/, http://160by2.com/** అనే సైట్ ద్వారానూ,




## పలు ఫైల్ హోస్టింగ్ సైట్లకు ఇమేజ్‌ల అప్‌లోడ్

Rapidshare, yuosendit.com, fileuploads.com, turboupload వంటి పలు ఫైల్ హోస్టింగ్ సైట్లు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో లభిస్తున్నాయి. ఆయా సైట్లకు ఫైళ్లని విడివిడిగా అప్‌లోడ్ చెయ్యడం కొద్దిగా శ్రమతో కూడుకున్న వ్యవహారం. దానికి బదులు మీ కంప్యూటర్లోనే ఒక సాఫ్ట్‌వేర్‌ని ఇన్‌స్టాల్ చేసుకుని దాని సహాయంతో అప్‌లోడ్ చేసుకోవడానికి http://files.filefront.com/fileuploader+setupmsi/;6774412;/fileinfo.html అనే సైట్‌లో లభించే File Uploader అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. కావలసిన ఫైల్‌ని ఎంచుకుని ఏసైట్‌కి అప్‌లోడ్ చేయాలో దానికి అప్‌లోడ్ చేయొచ్చు.




కనీసం నెలకోసారైనా UPSపై పూర్తిగా కంప్యూటర్‌ని పనిచేయించి పూర్తిగా discharge చేసి మళ్లీ ఛార్జ్ చేయండి.

ఇంకా అనేక ఇతర సైట్ల ద్వారానూ ఇండియాలో ఉన్న సెల్‌ఫోన్ నెంబర్లకు ఉచితంగా SMS మెసేజ్‌లు పంపించుకోవచ్చు. ఇలాగే ఇటీవల Orkut లోనూ ఉచిత SMS పంపించుకోవడానికి SMS Me అనే Application జతచెయ్యబడింది. ఈ అప్లికేషన్ గురించి సమాచారం అందించిన మన రీడర్ రవితేజ **(తెనాలి)** గారికి ధన్యవాదాలు. మీరు ఆ సర్వీస్‌ని వాడుకోవచ్చు. వీటన్నింటిలోనూ ముందుగా మీ మొబైల్ నెంబర్‌ని రిజిస్టర్ చేసుకుంటూ ఒక అకౌంట్‌ని క్రియేట్ చేసుకోవాలి. రిజిస్టర్ చేసుకునే సమయంలో మీ మొబైల్‌కి ఓ కన్ఫర్మేషన్ కోడ్ పంపించబడుతుంది. అది ఆయా వెబ్‌సైట్లలో ఎంటర్ చేస్తే మీ మొబైల్ రిజిస్టర్ చేయబడుతుంది, ఇకపై ఉచిత మెసేజ్‌లు పంపించుకోవచ్చు.

## వీడియోతో ప్రింట్ స్క్రీన్ పనిచెయ్యడం లేదు..

◆ కీబోర్డ్ మీద ఉండే print screen కమాండ్ మామూలుగా పనిచేస్తోంది కానీ windows media player లో వీడియో ప్లే చేస్తూ ఉపయోగిస్తుంటే ఖాళీ black ఇమేజ్ మాత్రమే వస్తోంది. దీనికి మార్గమేమిటి?

**- రాజేష్ పాలినేని, శ్రీకాకుళం**

- విండోస్ మీడియా ప్లేయర్‌లో ప్లే అయ్యే వీడియోని pause చేసి Alt+Print Screen కీలను ప్రెస్ చేసి paint ఓపెన్‌చేసి edit>paste కొట్టి చూడండి.




అప్పుడూ నల్లటి ఖాళీ స్క్రీన్ మాత్రమే వస్తున్నట్లయితే విండోస్ మీడియా ప్లేయర్‌లో Tools>Options>Performance>Advanced అనే విభాగంలోకి వెళ్లి User Overlays అక్కడ Video Acceleration విభాగంలోనూ, DVD Acceleration అనే విభాగంలోనూ **Use overlays** అనే ఆప్షన్‌ని టిక్ తీసేసి OK బటన్ ప్రెస్ చేసి ఇప్పుడు ప్రయత్నించండి. వీడియో కేప్చర్ అవుతుంది.

## Vistaలో Quick launch bar రావడం లేదు..

◆ Windows Vista లో సడన్‌గా Quick Launch Bar మాయమైంది. టాస్క్ బార్ ప్రాపర్టీస్‌లో అది చూపించబడేలా టిక్ చేసినా కూడా రావట్లేదు. దీనికి పరిష్కారం తెలుపగలరు.

**- మధుసూదన్, కరీంనగర్**

- సహజంగా ఏ కారణం చేతైనా Quick Launch అనే సిస్టమ్ ఫోల్డర్ మిస్ అయినట్లయితే ఈ సమస్య తలెత్తుతుంది. ఓసారి మీ పిసిలో C:\Users> appdata>Roaming>Micrsoft>Internet Explorer అనే ప్రదేశంలోకి వెళ్లి Quick Launch పేరిట ఓ ఫోల్డర్ ఉందో లేదో తనిఖీ చేయండి. లేకపోతే కొత్తగా క్రియేట్ చేయండి. ఇప్పుడు ఆ ఫోల్డర్‌లో Show Desktop వంటి Quick launch barలో ఉండే వేర్వేరు ఐకాన్లకు షార్ట్‌కట్‌లు క్రియేట్ చేసుకోవాలి. Show Desktop కోసం Quick Launch ఫోల్డర్‌లో ఉండగా మౌస్‌తో రైట్‌క్లిక్




చేసి New Shortcut అని సెలెక్ట్ చేసుకుని Target అనే పాత్ వద్ద Show desktop అని టైప్ చేసి షార్ట్‌కట్ క్రియేట్ చేసుకుంటే సరిపోతుంది. అలాగే Internet Explorer, Firefox వంటి వాటికీ షార్ట్‌కట్లు క్రియేట్ చేసుకోండి.

## ప్రోగ్రామ్ క్లోజ్ అయినా మళ్లీ రన్ అవాలంటే?

◆ మా ఆఫీస్ నెట్‌వర్క్‌లో కొన్ని ప్రోగ్రాములు స్టాఫ్ ఉన్నా లేకపోయినా ఎల్లప్పుడూ రన్ అవ్వాల్సిన అవసరం ఉంది. అలా వదిలేసి వెళితే ఒక్కోసారి అలాంటి ముఖ్యమైన ప్రోగ్రాములు సిస్టమ్ రీస్టార్ట్ వల్లనో, అప్లికేషన్ క్రాష్ వల్లనో క్లోజ్ అయిపోతున్నాయి. ఇలా క్లోజ్ అయిన ప్రోగ్రాములూ ఆటోమేటిక్‌గా తిరిగి లోడ్ అయ్యేలా కాన్ఫిగర్ చేసుకోవచ్చా?

**- ఎస్. ఫణీంద్ర, విజయవాడ**

- http://jpelectron.com/keeprun.zip అనే వెబ్‌సైట్‌లో లభించే Keep Running అనే ప్రోగ్రామ్ మీకు ఉపయోగపడుతుంది. దీన్ని డౌన్‌లోడ్ చేసుకున్నాక keeprun.ini అనే ఫైల్‌ని notepadలో ఓపెన్‌చేసి Detect= మరియు




Launch= అనే ప్రదేశాల్లో మీరు ఏ ప్రోగ్రామ్‌నైతే ఎల్లప్పుడూ రన్ అయ్యేలా కాన్ఫిగర్ చెయ్యాలనుకుంటున్నారో ఆ ప్రోగ్రామ్ యొక్క పాత్‌ని ఇచ్చి సేవ్ చేయండి. http://jpelectron.com/readme/keeprun.asp అనే సైట్‌లో ఈ ప్రోగ్రామ్‌ని ఎలా ఉపయోగించాలో పూర్తి వివరణ ఉంటుంది చూడండి. http://www.jockersoft.com/downloads_real2/AppMonitor/appmonitor.zip అనే సైట్‌లో లభించే Application Monitor అనే ప్రోగ్రామ్ కూడా మీరు కోరిన పనిని చేసి పెట్టగలుగుతుంది. ●

## లాప్‌టాప్‌ని Dim చేసుకోవడానికి కుదరట్లేదా?

సహజంగా లాప్‌టాప్ యొక్క LCD స్క్రీన్‌పై చూపించబడే దృశ్యాలు చాలా షార్ప్‌గా ఉంటాయి. స్క్రీన్ బ్రైట్‌నెస్‌ని ఎంతో కొంత dim చేసుకోకపోతే సుదీర్ఘకాలంపాటు అంత కాంతివంతమైన స్క్రీన్‌ని చూస్తూ పనిచేయడం కష్టంగా ఉంటుంది. స్క్రీన్‌ని dim చేసుకోవడానికి లాప్‌టాప్ కీబోర్డ్‌పై Fn కీతోపాటు F7, F8కీల రూపంలో బ్రైట్‌నెస్ పెంచుకోవడానికీ తగ్గించుకోవడానికి రెండు కీలు లభిస్తుంటాయి. ఏ కారణం చేతైనా ఈ కీలు పనిచేయకపోయినట్లయితే http://www.donationcoder.com/Software/Skrommel/DimScreen/DimScreen.exe అనే సైట్‌లో లభించే DimScreen అనే సాఫ్ట్‌వేర్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ప్రక్క చిత్రంలోని విధంగా ఎంత మొత్తంలో స్క్రీన్ dim చెయ్యబడాలో ఎంచుకోవచ్చు. అలాగే పవర్‌ని ఆదా చేసుకోవచ్చు.




వెబ్ పేజీల్లో పొందుపరచడానికి ఇమేజ్‌లు డిజైన్ చేస్తుంటే png, gif ఫార్మేట్లలో సేవ్ చెయ్యడం వల్ల లోడింగ్ వేగమవుతుంది.



# అడోబ్ ఫొటోషాప్

## ఇంతవరకూ...

ఆకర్షణీయమైన మల్టీమీడియా ప్రజంటేషన్ల రూపకల్పనలో ఉపయోగించే వివిధ ఆడియో, వీడియో, ఇమేజ్ ఎడింట్ సాఫ్ట్‌వేర్ల గురించి, ప్రసిద్ధిగాంచిన ఇమేజ్ ఫైల్ ఫార్మేట్ల గురించి, మల్టీమీడియా ప్రజంటేషన్ల రూపకల్పనలో కీలకభూమిక పోషించే వివిన్న అంశాల గురించి, Adobe Photoshop ఇంటర్‌ఫేస్, టూల్‌బార్, Options Bar, Palettes, Preferences గురించి కొత్త ఇమేజ్ సైజ్, ఫొటోషాప్ టూల్స్ గురించి, ఫ్లోటింగ్ ప్యాలెట్లు, నేవిగేషన్ టూల్స్, సైజ్, లేయర్లు, కలర్ ఛానెళ్ల గురించి చెప్పుకున్నాం.

## అనవసరమైన బ్యాక్‌గ్రౌండ్ అంశాలు తీసేయడం

ఇమేజ్‌లలో పలు రకాలుంటాయి. ఒక్కోసారి మనం బ్యాక్‌గ్రౌండ్‌కే అధిక ప్రాధాన్యత ఇవ్వవలసి వస్తుంటుంది. బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న ఏ చారిత్రకకట్టడం వల్లనో అక్కడ నిలుచున్న వ్యక్తికి కొంత విలువ పెరుగుతుంది. సో.. అలాంటి ముఖ్యమైన బ్యాక్‌గ్రౌండ్‌లలో ఎవరైనా నిలుచుకున్నప్పుడు బ్యాక్‌గ్రౌండ్ వీలైనంత స్పష్టంగా, దృష్టిని మరిల్చే అంశాలేమీ లేకుండా ఉంటే బాగుంటుంది. ఉదా.కు.. మనతోపాటు తీసుకువెళ్లి వాటర్‌బాటిల్స్, ప్లాస్టిక్‌కవర్స్ వంటివి



ఇమేజ్‌లో వచ్చాయంటే ఎబ్బెట్టుగా ఉంటుంది. ఇలాంటి అనవసరమై ఆబ్జెక్టులను ఫొటోషాప్ ద్వారా ఎడిట్ చేసి తొలగించుకోవచ్చు.

సహజంగా ఎబ్బెట్టుగా ఉండే ఆబ్జెక్టులను తొలగించడానికి ఫొటోషాప్‌లోని Clone Stamp టూల్ బాగా ఉపయోగపడుతుంది. ఈ టూల్‌ని సెలెక్ట్ చేసుకుని ఏ అంశం అయితే ఫొటోలో అదనంగా అందో అక్కడ కొద్దికొద్దిగా పక్కనున్న బ్యాక్‌గ్రౌండ్ పిక్సెళ్లు రీప్లేస్ అయ్యేలా పెయింట్ చేసుకుంటూ వెళ్లాలి. ఇమేజ్‌ని వీలైనంత జూమ్ చేసుకుని, తగిన మొత్తంలో brush సైజ్‌ని ఎంచుకోవడం వల్ల clone stampని ఉపయోగించి ఇలాంటి అనవసరమైన ఆబ్జెక్టులను తొలగించడం చాలా సులువవుతుంది. అవసరం అయిన చోట బ్రష్ సైజ్‌ని తగ్గించుకుంటూ, పెంచుకుంటూ సాధ్యమైనంత మెరుగైన లుక్ వచ్చేలా clone stampని ఉపయోగిస్తూ వెళ్లాలి. బ్యాక్‌గ్రౌండ్‌లో ఎక్కువ విభిన్నమైన కలర్ పిక్సెళ్లు ఉన్నట్లయితే clone stampతో అక్కడ మనం మార్చిన విషయం ఎవరికీ అనుమానం రాకుండా అవసరం లేని ఆబ్జెక్టులను తొలగించాలంటే కొద్దిగా ఓపిక అవసరం. ఓపిగ్గా చేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయి.

## రిపీటెడ్ patternsని అప్లై చేయడం

Rubber Stamp (Clone stamp) Tool మాదిరిగానే ఫొటోషాప్‌లో లభించే మరో చక్కని టూల్ **Pattern Stamp Tool**. చతురస్రాకారంలో మనకు నచ్చిన patternని ఇమేజ్‌లో పెయింట్ చెయ్యడానికి ఈ టూల్ ఉపయోగపడు



తుంది. ఫ్రేమ్‌లను క్రియేట్ చెయ్యడానికి, వాల్‌పేపర్ తరహా ప్యాటర్న్‌లను సృష్టించడానికి ఎక్కువగా ఈ టూల్‌ని ఉపయోగిస్తుంటారు. ఉదా.కు.. పై చిత్రంలో 'కలర్స్' స్వాతి బ్యాక్‌గ్రౌండ్‌లో pattern stamp టూల్‌ని ఉపయోగించి బ్యాక్‌గ్రౌండ్‌ని ఎలా డిజైన్ చెయ్యడం జరిగిందో చూడండి. ఫొటోషాప్ టూల్‌బార్‌లో Clone Stamp tool ఉంటే విభాగంలోనే Pattern stamp టూల్ కూడా ఉంటుంది. అయితే ఈ టూల్‌ని ఉపయోగించేటప్పుడు ముందే మనకు predefined pattern అందుబాటులో ఉంటుంది కాబట్టి clone stamp టూల్‌ని వాడేటప్పుడు మాదిరిగా ప్రతీసారీ source కోసం ఇమేజ్‌పై alt click చెయ్యవలసిన అవసరం లేదు. దాని బదులు మనకు నచ్చిన pat-

## ఒక హార్డ్‌డిస్క్ నుండి మరో హార్డ్‌డిస్క్‌కి కాపీ

మీరు కొత్తగా ఒక హార్డ్‌డిస్క్ కొన్నారనుకుందాం.. సహజంగా అందరూ చేసేది అందులో OSని ఫ్రెష్‌గా ఇన్‌స్టాల్ చేయడం, పాత హార్డ్‌డిస్క్‌నుండి కొత్త దానికి డేటాని కాపీ చేసుకోవడం! అసలు పాత హార్డ్‌డిస్క్‌లో ఉన్న **ఆపరేటింగ్ సిస్టమ్‌తోపాటు** డేటా ఫైళ్లని ఉన్నవి ఉన్నట్లు చెక్కుచెదరకుండా కొత్తదానిలోకి ట్రాన్స్‌ఫర్ చేసుకునే మార్గముంటే బాగుంటుంది కదూ? ఈ అవకాశాన్ని కల్పించే సాఫ్ట్‌వేరే http://www.pcdisktools.com/pcnetworkclone.htm అనే వెబ్‌సైట్‌లో లభించే PC Network Clone అనే ప్రోగ్రామ్! నిముషానికి 9GB స్పీడ్‌తో డేటాని ఒక హార్డ్‌డిస్క్ నుండి మరో హార్డ్‌డిస్క్‌కి కాపీ చేస్తుందీ ప్రోగ్రామ్ అది కూడా పాత హార్డ్‌డిస్క్‌లో ఇన్‌స్టాల్ చెయ్యబడి ఉన్న ఆపరేటింగ్ సిస్టమ్‌తో సహా!




ఒరిజినల్ అనూ స్క్రిప్ట్ మేనేజర్‌కి డూప్లికేట్లుగా మార్కెట్లో చలామణి అవుతున్న ప్రోగ్రాముల్లో అన్ని కీబోర్డ్ లేఅవుట్లు ఉండవు.

ternని ఎంపిక చేసుకుని పెయింట్ చేసుకుంటూ వెళ్లడమే. Pattern stamp టూల్‌ని సెలెక్ట్ చేసుకున్న వెంటనే ఫొటోషాప్‌లో మెనూబార్ క్రింద ఉండే options barలో ఈ క్రింది చిత్రంలోని విధంగా pattern అనే అదనపు ఆప్షన్ వస్తుంది. అక్కడ బాణం గుర్తుపై క్లిక్ చేస్తే ప్రస్తుతం అందుబాటులో




ఉన్న వివిధ patterns చూపించబడతాయి. వాటిలో నుండి మనకు నచ్చిన patternని ఎంపిక చేసుకుని ఇమేజ్‌లోకి వచ్చి ఇమేజ్‌లో కావలసిన భాగాల్లో పెయింట్ చేసుకుంటూ వెళ్లవచ్చు.

## మనకు నచ్చిన Custom pattern క్రియేట్ చేయడం

ఫొటోషాప్‌లో ఇప్పటికే అందుబాటులో ఉన్న patternsతో సరిపెట్టుకునే పనిలేకుండా మనం కోరుకున్నట్లు స్వంత patternలను కూడా క్రియేట్ చేసుకోవచ్చు. సహజంగా మీకొక కంపెనీ ఉందనుకుందాం. ప్రతీ ఇమేజ్ బ్యాక్‌గ్రౌండ్‌లోనూ మీ కంపెనీ లోగో పెయింట్ చెయ్యబడేలా ఏర్పాటు చెయ్యాలంటే ఇలా custom patternని క్రియేట్ చేసుకుంటే బాగుంటుంది. అదెలాగంటే..

ముందు మీ కంపెనీ లోగో ఉన్న ఇమేజ్‌ని ఫొటోషాప్‌లో ఓపెన్ చేయండి. ఇప్పుడు క్రింది చిత్రంలోని విధంగా లోగో మొత్తాన్నీ rectangular mar-




quee toolని ఉపయోగించి సెలెక్ట్ చేసుకుని Edit మెనూలో ఉండే Define Pattern అనే ఆప్షన్‌ని క్లిక్ చేయండి. ఇప్పుడు మీరు సెలెక్ట్ చేసుకున్న భాగం ప్రివ్యూ చూపించబడుతూ ఆ కొత్త patternకి ఒక పేరుని ఇవ్వమని పై చిత్రంలోని విధంగా ఓ Pattern Name డైలాగ్‌బాక్స్ స్క్రీన్‌పై వస్తుంది. ఆ కొత్త patternకి మీరు సులభంగా గుర్తుపట్టగలిగే పేరుని ఇవ్వండి. దీంతో ఇకపై రెడీమేడ్‌గా ఫొటోషాప్‌లో లభించే ఇతర patternల ప్రక్కనే ఈ కొత్త pattern కూడా వచ్చి చేరుతుంది. ఏదైనా లోగో కానీ, ఇమేజ్ ఆధారంగా కొత్త patternని క్రియేట్ చేసేటప్పుడు source image (ఏ లోగో ఇమేజ్ నుండైతే patternని తయారుచెయ్యబోతున్నామో అది) వీలైనంత చిన్నదిగా ఉంటే మంచిది. దీనివల్ల మనం సృష్టించబోయే pattern ఏ పరిమాణంలో ఉండాలన్నది కూడా నిర్ణయించబడుతుంది.

సో.. ఇప్పుడు మనం కొత్త patternని క్రియేట్ చేసుకున్నాం బాగానే ఉంది. దాన్ని టెస్ట్ చేద్దామా? ఇక్కడ నేను "కంప్యూటర్ ఎరా"లోగోని pattern గా తయారుచేసుకున్నాను. ఇప్పుడు ఇంతకుముందు ఓపెన్ చేసిన 'కలర్స్ స్వాతి' ఇమేజ్‌ని ఓపెన్ చేస్తున్నాను. ఇప్పుడు ఫొటోషాప్ టూల్‌బార్‌లోని Pa



ttern stamp toolని సెలెక్ట్ చేసుకుని ఇంతకుముందు క్రియేట్ చేసిన కంప్యూటర్ ఎరా లోగోని patterns లిస్ట్ నుండి ఎంపిక చేసుకుని ఇమేజ్‌కి బ్యాక్‌గ్రౌండ్‌గా పెయింట్ చేసుకుంటూ వెళితే ఎలా వచ్చిందో పై చిత్రంలో చూడండి. ఇదే పద్ధతిని అనుసరించి మీరు custom patternsని క్రియేట్ చేసుకుని ఇమేజ్ ఎడిటింగ్ సమయంలో ఉపయోగించుకోవచ్చు.

## pattern align సెట్టింగ్ వల్ల ప్రయోజనం

Pattern stamp టూల్‌ని సెలెక్ట్ చేసుకున్నప్పుడు ఫొటోషాప్ options barలో align అనే ఆప్షన్ డీఫాల్ట్‌గా టిక్ పెట్టబడి (ఎనేబుల్ చేయబడి) ఉంటుంది. దీనివల మనం pattern stampని ఉపయోగించి ఇమేజ్‌లో పెయింట్



Align డిసేబుల్ చేస్తే　　Align ఎనేబుల్ చేస్తే

చేసుకుంటూ వెళ్లేటప్పుడు పెయింటింగ్ మధ్యలో నిలిపివేసి మౌస్‌ని రిలీజ్ చేసి కొద్దిక్షణాల తర్వాత మళ్లీ పెయింటింగ్ మొదలుపెట్టినా patternలో ఎక్కడైతే ఇంతకుముందు పెయింటింగ్ నిలిచిపోయిందో అక్కడి నుండి మాత్రమే పెయింటింగ్ ప్రారంభించబడుతుంది. దీనివల్ల pattern యొక్క రూపం పై చిత్రంలోని విధంగా ఓ అర్థవంతమైన పద్ధతిలో కన్పిస్తుంది. అదే align అనే ఆప్షన్‌ని డిసేబుల్ చేసి pattern stampతో పెయింట్ చేస్తున్నట్లయితే.. మనం మౌస్‌ని రిలీజ్ చేసి పెయింటింగ్ నిలిపివేసిన తక్షణం అక్కడితో అప్పటివరకూ పెయింట్ చేయబడిన pattern ఆగిపోతుంది. మళ్లీ పెయింటింగ్ మొదలుపెట్టగానే pattern మొదటి నుండి పెయింట్ చేయబడుతుంది. దీనివల్ల మనం ఆగి, ఆగి పెయింట్ చేస్తున్నట్లయితే పై చిత్రంలో ఎడమచేతి వైపు భాగంలోని విధంగా ఒక దానిపై మరొకటి pattern overlap అయి చూడడానికి గందరగోళంగా కన్పిస్తుంటుంది. సాధ్యమైనంత వరకూ align ఆప్షన్‌ని డిసేబుల్ చేయకండి, ఆ ఆప్షన్ వల్ల మీకు ఏదైనా ప్రయోజనం ఉంటే తప్ప! మరింత సమాచారంతో మళ్లీ వచ్చే సంచికలో కలుద్దాం.

### నెట్‌లో పడి సమయమే మర్చిపోతున్నారా?

ఇంటర్నెట్ బ్రౌజింగ్‌లో పడితే చాలామందికి టైమే తెలియదు. దీంతో పనులు పెండింగ్ పడడమూ సహజమే. ఇలా జరగకుండా ఓ పనిచేయండి. http://kukuklok.com/ అనే సైట్‌లోకి వెళ్లి అలారమ్‌ని సెట్ చేసుకుని మరోపక్క బ్రౌజింగ్ చేసుకుంటూ వెళ్లండి. అలారమ్ మోగగానే మీ పిసి పీకనొక్కేసి ఆ సమయంలో చేయాల్సిన పనిచేసుకోవడానికి వెళ్లవచ్చు.

విండోస్, ఆఫీస్, ఇతర అప్లికేషన్ ప్రోగ్రాముల్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం వల్ల సెక్యూరిటీ సమస్యల నుండి బయటపడవచ్చు.

# పుస్తక సమీక్ష




# విజేతకాంపిటీషన్స్ వారి 'పెద్దబాలశిక్ష'

## పేజీలు : 1056 రూ.199/-

హైదరాబాద్‌లో 1976లో ప్రపంచ తెలుగు మహా సభలు జరిగాయి. విదేశాల్లోని చాలా మంది తెలుగువాళ్లు ఈ సభలకు హాజరయ్యారు. ఈ మహాసభలు ముగిసిన కొన్నాళ్ళకు విఖ్యాత కవి దాశరథి కృష్ణమాచార్య కౌలాలంపూర్ వెళ్లారు. అక్కడ ఆయన తెలుగు వాళ్లనుద్దేశించి ప్రసంగించారు. తెలుగు భాష గురించి తెలుగు నెలల గురించి తెలుగు రాశుల గురించి మాట్లాడారు. ఆయన ప్రసంగం ముగియగానే ఓ పది మంది పెద్దలు ఆయన వద్దకు వచ్చి 'అయ్యా మాకో సాయం చేసి పెట్టండి'. తెలుగు అక్షరాలు, నెలలు, సంవత్సరాల గురించి మా పిల్లలకు తెలీదు. మేము మరచిపోయాం. కనుక మీరు ఆంధ్రప్రదేశ్ వెళ్లి ముందు పెద్దబాల శిక్ష పునర్ముద్రించాల్సిందిగా కోరారు. మేము ఆ మధ్య హైదరాబాద్ అంతా వెతికినా పెద్ద బాలశిక్ష కాపీలు దొరకలేదు.

దాశరథిగారు హైదరాబాద్ రాగానే ఈ విషయం చెప్పారు. ఇదిగో అప్పట్నుంచే ఒరిజనల్ పెద్దబాల శిక్షను పునర్ముద్రిస్తున్నారు. ఈ క్రమంలో భాగంగా కొందరు ఒరిజినల్ పెద్ద బాలశిక్షకు కొన్ని అదనపు అంశాలు కూడా చేర్చి ప్రచురించడం మొదలెట్టారు. ఈ తరహా పెద్దబాల శిక్షలు చాలానే వచ్చాయి.

ఇదిగో ఆ క్రమంలో ప్రచురణకు నోచుకున్నదే విజేత కాంపిటీషన్స్ వారి పెద్దబాల శిక్ష కూడా. ఇది 1056 పేజీల బృహత్ వాచకం. తెలుగు నెలలు, తెలుగు సంవత్సరాలు, తెలుగు శతకాలు, తెలుగు పొడుపు కథలు, తెలుగు జానపద కథలు, తెలుగు సామెతలు, తెలుగు కవితా ఖండికలు ఇంకా ఎన్నో ఎన్నెన్నో ఉన్నాయి.

ఇంకా దేవుళ్ల పేర్లు, దేవతల పేర్లు, వేదాలు గురించి, ఉపనిషత్తుల గురించి ప్రార్థనా శ్లోకాలు, పిల్లలు పాడుకునే పాటలు, నీతి కథలు ఇందులో చోటు చేసుకున్నాయి. దీని విశిష్టత ఏమిటంటే- ఇందులో అర్థ వివరణతో సహా అన్ని తెలుగు శతకాలలో ఉన్నాయి. ఇంకా జ్యోతిష్యం గురించి, పంచాంగం గురించి, జ్యోతిర్లింగాల గురించి వివరించారు. ఇంకా ప్రత్యేకత ఏమిటంటే మనిషి ఆరోగ్యం గురించిన మూల సూత్రాలన్నీ ఇందులో ఉన్నాయి. ఇంకా భారత తత్వవేత్తల గురించి, ప్రాచీన శాస్త్రవేత్తల గురించి, తెలుగు వాగ్గేయకారుల గురించి సంక్షిప్తంగా వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు భారతదేశానికి సంబంధించిన బేసిక్‌ఫ్యాక్ట్స్ అన్నింటినీ ఇందులో పొందుపరచారు. ఆధునిక వాణిజ్య వేత్తల గురించి తెలుసుకోవాలంటే మనం ఈ పెద్దబాల శిక్షను ఆశ్రయించాల్సిందే.

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక స్థలాల వివరాలు, ఏడు ప్రపంచ అద్భుతాల వివరాలు, ఇంకా అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఎలా ఆవిర్భవించి అభివృద్ధి చెందాయో చక్కగా విశదీకరించారు. ఈ వివరాలు కూడా మరే పెద్దబాల శిక్షలోనూ మనకు దొరకవు.

దీని. మరో విశిష్టత కంప్యూటర్ గురించి ఇచ్చిన వివరణ. ఒక్కమాటలో చెప్పాలంటే ఇందులో వివిధ అంశాలపై వైవిధ్యానికి ఎంత ప్రాధాన్యమిచ్చారో, ఆధునిక విషయాలకూ అంతే ప్రాముఖ్యతనిచ్చారు. ప్రభుత్వ గ్రంథాలయాల్లోనే కాదు ప్రతి "ఇంటి గ్రంథాలయం"లోనూ తప్పనిసరిగా ఉండాల్సిన గ్రంథం ఇది. దీనిని విజ్ఞాన సర్వస్వంగా అభివర్ణించడం అతిశయోక్తి అనిపించుకోదు. ఇంతెందుకు అలా పైపైన తిరిగేయండి మీకే తెలుస్తుంది దీని సర్వతోముఖ ప్రాధాన్యం.

**- జి.ఆర్.**

**పోస్టులో పొందగోరువారు పుస్తకం ఖరీదుతో రూ.20 కలిపి ఎం.ఓ చేయవలెను**

**Vijeta Competitions, 2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-44. Ph: 27673494, Cell: 9963293399**

CM K +




M. Ruthvik

CM K +

# తెలుగు వెలుగులు




**http://manishi-manasulomaata.blogspot.com/**

"ఒక మధ్యతరగతి మహిళ తన నిత్యజీవితంలో చూసిన సంఘటనలు, అభిరుచులు, అనుభవాలు అన్నీ కలగలిపి రాస్తున్న బ్లాగు "మనసులోమాట". తెలుగు బ్లాగ్లోకంలో అడుగుపెట్టి ఆరు నెలలు కూడా నిండకుండానే వైవిధ్యమైన టపాలతో అందరినీ ఆకట్టుకున్నారు సుజాత. మొదలైన అనతి కాలంలోనే ఎంతోమంది అభిమానుల్ని కూడగట్టుకున్న బ్లాగు కూడా! తనదైన శైలిలో, చిరు హాస్యం జోడించి ఎంతోమందికి ఆకట్టుకుంటున్నారు. భాష మీద పట్టు, కొత్త కొత్త పదప్రయోగాలతో (అంటే ఇంతకుముందు విననివీ, కనిపెట్టినవీ కాదు) ఆహ్లాదంగా రాస్తారు. అసలు లైమ్ లైట్‌లోకి రావడానికి " **"బరువు" బాధ్యతలే**"ననుకుంటాను. బరువు గురించి పండించిన హాస్యం పొట్ట చెక్కలయ్యే నవ్వు తెప్పిస్తుంది. అతి బరువు బాధలని తనదైన శైలిలో వ్రాసి పలువురి మెప్పు కూడా పొందారు. అక్కడితో ఒక కొత్త తార తళుక్కుమంది. అప్పటి నుండి ఎన్నో టపాలు, మరెన్నో మెప్పులు.

మెళ్లో తాళి, కాళ్లకు మెట్టెలు పడగానే "ఆంటీ" బిరుదు ఉచితంగా దానంతట అదే వచ్చేస్తుందట. ఇదేమి విచిత్రం చెప్మా. పెళ్లవగానే అందరి ఆడవాళ్లని ఆంటీలని పిలవడం మన తెలుగు వారి సాంప్రదాయం అని చెబుతున్నారు. ఇక చదవడం మొదలెడితే ఆపనక్కరేదు.. పడిపడి నవ్వడం. ఈ టపా ద్వారా హాస్యంలో తనది అందెవేసిన చెయ్యి అని మరోసారి నిరూపణ జరిగింది. ఈ టపా ఎందరినో తమ అనుభవాలను పంచుకునేలా చేసింది కూడా. అంటే అందరూ ఈ ఆంటీ, అంకుల్ బాధితులే అన్నమాట.

సుజాత అప్పుడప్పుడు తనకు నచ్చిన పుస్తకాల గురించి కూడా చక్కటి సమీక్షలు ఇస్తుంటారు. మంచి పుస్తకం మనకు మంచి స్నేహితుడు/రాలు అవుతుందో లేదో కానీ తనకు మాత్రం ఆకలి తీర్చే రుచికరమైన భోజనం లాగానో, దాహం తీర్చే మంచినీళ్ల లాగానో కనపడుతుంది. "కాకపోతే ఎవరికైనా భోజనం చెయ్యగానే, ఆకలి, నీళ్లు తాగగానే దాహం తీరతాయి, నాకలాకాదు" అంటారావిడ! పెళ్లనగానే గుర్తొచ్చింది. పెళ్లికి కొత్త నిర్వచనం కూడా ఇచ్చారు. పెళ్లంటే నూరేళ్ల పంటా కాదు, మంటా కాదు, కేవలం వంటేనట.

ఒక్కసారి పెళ్లయిన తర్వాత వంట గదిలో అడుగుపెడితే ఇక జీవితకాలం అంతా వంటింటికే అంకితం అవుతారన్న మాట ఆడవాళ్లు, అక్షర సత్యాలు. ముఖ్యంగా ఈ సంభాషణలు అదిరాయి.. "ఏవమ్మో, మగాళ్లు వంట చెయ్యడం మా ఇంటా వంటా లేదు", "నాలుగయ్యింది ఇంకా నా మొహానికి కాఫీ కూడా లేదు" దాదాపు ప్రతీ మహిళ అనుకునే విషయమే ఇది. అందుకే సుజాత రాసే ఎన్నో టపాలు మహిళలను ఎక్కువగా, పురుషులను మరికాస్త ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి అని చెప్పవచ్చు.

పైదంతా చదివి హాస్యం ఒక్కటే దొరుకుతుంది ఈ బ్లాగులో అనుకునేరు! అది నిజంగా కలగూరగంపే. ఎన్నో సీరియస్ విషయాల మీద కూడా టపాలు రాయడం జరిగింది. ముఖ్యంగా అమ్మ నాన్నలని వృద్ధాశ్రమంలో పడేసే సుపుత్రుల గురించి, అసలు పెద్దవాళ్లు కూడా ఆశ్రమాలకి వెళ్లాలని ఎందుకనుకుంటారో మంచి విశ్లేషణ కూడా ఇచ్చారు.

**"కులమా నీకు మరణం లేదా"** అని అని ఎంతో చక్కని టైటిలుతో మన నరనరాల్లో నాటుకుపోయిన కుల వ్యవస్థ గురించి, అది మనకు చేస్తున్న నష్టాన్ని, పెంచుతున్న దూరాన్ని కూడా చక్కగా వివరించారు. అసలు ఈ కుల కట్టుబాట్లకి అంతమే లేదా అని ప్రతీ ఒక్కరినీ ఆలోచింపజేసింది ఈ టపా. అలాగే స్వర్గీయ ఎన్.టి.ఆర్ గురించి, భారతంలో కర్ణుడిలా ఆయన చావుకి ఎన్నో కారణాలు వివరించారు. ఇంకా మగువలందరి చేతకుళ్లుకునేలా చేసింది అత్తగారి కథ. అందరూ మాతృదినోత్సవ సందర్భాన అమ్మ గురించి తమ అనుభవాలు రాస్తే, సుజాత గారు విభిన్నంగా **"మావారి అమ్మ కథ"** అని తన అనుభవాలు చెప్పి "అబ్బా ఇలాంటి అత్తగారు ఉంటే ఎంత బాగుణ్ణు" అనేలా చేశారు. అత్తగారనగానే సూర్యకాంతంలా ఊహించుకుంటాం అందరము, అలాకాదు ఇంకా అన్నపూర్ణ, పండరీభాయి లాంటి వాళ్లు, అంతకంటే మంచివాళ్లు కూడా ఉంటారు అని చెప్పకనేచెప్పారు. భానుమతి గారి అత్తగారి కథలు కడుపుబ్బ నవ్విస్తే, సుజాత గారి అత్తగారి కథ అత్తగారిలోని అమ్మను కూడా చూపించింది.

ఇక తన గెలుపుకు చిహ్నంగా తన పెళ్లి కబుర్లు ఎంతో చక్కగా కళ్లు చెమర్చేలా చెప్పారు. నిజజీవితంలో జరిగే సర్దుబాటులు, మెలోడ్రామాలు లేని ముచ్చట్లు అన్నీ కలబోసి తన లవ్ స్టోరీని కళ్లముందు కదిలించారు. ముఖ్యంగా తన పెళ్లిచూపుల విషయం చెప్పిన వెంటనే, "మరి నా సంగతేమిటి" అన్న శ్రీనివాస్ గారి ప్రేమ, "హమ్మయ్య మొత్తానికి అడిగేసాడు" అనుకున్న సుజాత గారి మనసులో మాట చూసి అబ్బ సినిమాలో ఇలాంటివి ఉండవెందుకు అని నిట్టూర్చాను. పెళ్లికిముందు కాదన్నవారే, తర్వాత తన భర్తని శ్రీరాముడని పొగుడుతుంటే తను పొందే ఆనందం, కన కళ్లల్లో కనపడే మెరుపూ చదివిన వారి కళ్లల్లో మనస్సులో కనపడతాయి.

అల్లరి చేద్దామని ఎంత ప్రయత్నించినా, అల్లరి చెయ్యడానికి వీలులేకుండా కట్టిపడేసిన సంఘటనలని చక్కగా వర్ణించారు. అలాగే తాను పత్రికారంగంలో పనిచేసేటప్పుడు ఎదుర్కొన్న సంఘటనలు, అనుభవాలు అన్నీ వివరించారు.

ఇలా ఎన్నెన్నో టపాలతో వైవిధ్యంగా రాసి, ఎంతోమంది అభిమానుల్ని సంపాదించారు. రాయడం తనకు కొత్త కాకపోయినా, బ్లాగులోకానికి మాత్రం కేవలం ఆరు నెలలుగానే తెలుసు. తాను రాసే ఏ విషయమైనా, అది తన బ్లాగులో టపా అయినా, ఇతర బ్లాగులలో రాసే వ్యాఖ్యలైనా నిక్కచ్చిగా రాయడంలో దిట్ట అని అందరికీ ఈపాటికి అర్థమయింది. ఆరునెలల్లోనే ఇన్ని రకాల మెప్పులు పొందారంటే ఇంకా ముమ్ముందు అభిమాన సంఘాలు కూడా వెలుస్తాయంటే ఆశ్చర్యపోవక్కర్లేదు. ఇంకా "మనసులోమాట" తొక్కని మెట్లు ఎన్నో ఉన్నాయి. అవన్నీ కూడా తొక్కేసి ఎన్నో కొత్త విషయాల మీద రాసి, ఎంతో కీర్తిని పొంది పాఠకులందరి మనసుల్లో చిరస్థానం పొందాలని కోరకుంటున్నాను.

\- <u>సమీక్ష</u>: పాలడుగు శ్రీకాంత్

## పిల్లల కోసం చాలామంచి తెలుగు సైట్లు

నేటి కాలంలో ఆంగ్లం ఉండగా తెలుగు ఎందుకు దండగ అని భావించే తల్లిదండ్రులు ఎందరో. పరీక్షల కోసమై తప్పనిసరి పరిస్థితుల్లో, అవసరమున్నంతే తెలుగు నేర్చుకోవాల్సిన గ్రహచారం పట్టింది పిల్లలకు. తెలుగు ఎందుకు అని అన్నప్పుడు, ఆ భాష ఎంత సులువైనదో అని నేర్పించడానికి సులువైన, ఆకర్షణీయమైన విధానంలో ఒక వెబ్‌సైట్‌ని ప్రారంభించారు లలిత గారు. మాటలు కూడా రాని చిన్నారులకు బొమ్మల ద్వారా ఎన్నో వస్తువులను పరిచయం చేసి, వాటిని సులువుగా గుర్తుపట్టేలా చేయొచ్చంటారు ఆవిడ. ప్రవాసంలో ఉన్నా కూడా తమ పిల్లలకు, తెలుగు భాషపై మక్కువ పెంచుతూ పిల్లల ఉత్సాహమే పెట్టుబడిగా ఎందరో కుటుంబాల చిన్నారుల కోసం **http://telugu4kids.com/** అనే సైట్‌ని నిర్వహిస్తున్నారు. ఈ సైట్‌లో తేలికైన పదాలతో రైమ్స్, పద్యాలు, పొడుపు కథలు, చిన్న చిన్న కథలు, వ్యాకరణం, పదాలు, సంఖ్యలు మొదలైనవి పిల్లలకు నేర్పించే విధానం చెప్పబడింది. అలాగే **http://www.bookbox.com/index.php?pid=129** అనే సైట్‌లో కథలను అందమైన బొమ్మలతో ఒక చిత్రంలా అందించారు. తమ చిన్నారులు తెలుగు భాషని సులువుగా నేర్చుకోవాలని కోరుకునే తల్లిదండ్రులు తప్పక చూడవలసిన సైట్లు ఇవి.

స్కానర్‌తో స్కాన్ చేసేటప్పుడు ట్రాన్స్‌పరెంట్‌గా ఉన్న ఇమేజ్‌ల క్రింద ఒక వైట్ పేపర్ పెట్టి స్కాన్ చేయడం ఉత్తమం.



# సెల్ కాలమ్

## ఉచిత పుస్తకాలు డౌన్‌లోడ్ చేసుకోండి..

C, C++, Java, HTML, PHP, SQL, Python, Unix, XML వంటి కంప్యూటర్ లాంగ్వేజ్‌లతో పాటు డేటాబేస్‌లు, లినక్స్, వెబ్‌డిజైనింగ్, మేథమెటిక్స్ వంటి పలు అంశాలకు సంబంధించిన ఉచిత పుస్తకాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి http://freecomputerbooks.com/ అనే సైట్ పనికొస్తుంది. కాపీరైట్ సమస్యలు లేని పుస్తకాలు ఈ సైట్‌లో లభిస్తాయి.

## ప్రతీ మొబైల్ యూజర్ వద్ద ఉండవలసినవి..

Symbian S60, UIQ వంటి ప్లాట్‌ఫారంలపై పనిచేసే స్మార్ట్‌ఫోన్లని ఉపయోగించే ప్రతీ యూజర్ వద్దా, మరీ ముఖ్యంగా GPRS ద్వారా ఫోన్‌లోనే ఇంటర్నెట్ యాక్సెస్ చేసే యూజర్ల వద్ద ఉండవలసిన కొన్ని ప్రోగ్రాములను చూద్దాం.

**Opera Mini 4.1:** ఇప్పటివరకూ అందుబాటులో ఉన్న బెస్ట్ మొబైల్ బ్రౌజర్‌గా దీన్ని పేర్కొనవచ్చు. ఈ బ్రౌజర్ ద్వారా మనం ఏదైనా సైట్లని ఓపెన్ చేసేటప్పుడు ఆ పేజీ కంటెంట్స్ మన ఫోన్‌కి చేరుకునేలోపే మన స్క్రీన్‌కి



తగ్గ స్థాయిలో ముందే తక్కువ సైజ్‌లో render చెయ్యబడడం వల్ల తక్కువ స్పీడ్‌తో ఉండే GPRS, Mobile Office కనెక్షన్లలో సైతం వెబ్‌పేజీలు చాలా వేగంగా లోడ్ అవుతాయి. దీనిలో డీఫాల్ట్‌గా గూగుల్ సెర్చ్ ఇంజిన్ పొందుపరచబడి ఉంటుంది. నచ్చిన పేజీలను bookmarksగా సేవ్ చేసుకోవచ్చు. మీ మొబైల్ ఫోన్ నుండి http://www.operamini.com/download/ అనే సైట్‌కి కనెక్ట్ అయి ఈ అద్భుతమైన బ్రౌజర్‌ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



**Yahoo! Go:** మీ సెల్‌ఫోన్‌లో యాహూ మెయిల్ మెసేజ్‌లను ఛెక్ చేసుకుని రిప్లై ఇవ్వాలా, మీ ఫోన్‌లో ఉన్న ఫోటోలను Flickr సర్వీస్‌కి అప్‌లోడ్ చెయ్యాలా, యాహూ నుండి మ్యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలా, లేదా Yahoo answers సైట్ నుండి వివిధ ప్రశ్నలకు సమాధానాలు చూడదలుచుకున్నారా.. ఇలా తాజా వార్తలు తెలుసుకోవాలన్నా, మీ దగ్గర ఉన్న షేర్ల తాజా ధరలు ఛెక్ చేసుకోవాలన్నా యాహూ అందించే Yahoo! Go అనే ప్రోగ్రామ్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. యాహూ పోర్టల్ అందించే దాదాపు అన్ని రకాల సర్వీసులను ఈ అప్లికేషన్ ద్వారా యాక్సెస్ చేసుకోవచ్చు. ఈ ప్రోగ్రామ్ యొక్క 3.0 Beta వెర్షన్ ప్రస్తుతం http://mobile.yahoo.com/go అనే సైట్‌లో లభిస్తోంది. డౌన్‌లోడ్ చేసుకుని మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోండి, ఇకపై యాహూ సర్వీసులను మీ ఫోన్ నుండి నిశ్చింతగా ఉపయోగించుకోవచ్చు.




**eBuddy:** ఫ్రెండ్స్‌తో ఛాటింగ్ చెయ్యనిదే చాలామందికి రోజు గడవదు. ప్రయాణాల్లో ఉన్నప్పుడు కూడా తమ ఫోన్‌లో ఉండే GPRS కనెక్షన్ ద్వారా ఛాటింగ్ చేస్తుంటారు. ఇలా ఫోన్ నుండి ఛాట్ చెయ్యడానికి వీలుకల్పించే ఛాట్ క్లయింట్ ప్రోగ్రామే eBuddy. దీన్ని మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా Yahoo, MSN, AOL వంటి ఛాట్ సర్వర్లలో ఉన్న మీ ఫ్రెండ్స్‌తో ఎంచక్కా ఛాట్ చేసుకోవచ్చు. ఈ ప్రోగ్రామ్‌ని http://www.ebuddy.com/mobilebeta/download.php అనే సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఒకవేళ మీకు gmailలో ఎక్కువమంది ఫ్రెండ్స్ ఉన్నట్లయితే యాహూతో సహా జీటాక్‌లోనూ ఛాట్ చేసుకోవాలంటే Nimbuzz అనే మెసెంజర్ క్లయింట్‌ని మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోండి. దీన్ని http://www.nimbuzz.com/ అనే సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**Fring:** సోషల్ నెట్‌వర్క్‌లను మొబైల్ ద్వారా యాక్సెస్ చెయ్యడానికి వీలుకల్పించడంతోపాటు Skype, MSN Messenger, Google Talk, ICQ, SIP, Twitter, Yahoo, AIM వంటి వివిధ మెసెంజర్, వాయిస్ సర్వీసులు ఉపయోగించుకుంటున్న మిత్రులతో ఛాటింగ్ చేసుకోవడానికి, ఉచిత కాల్స్ చేసుకోవడానికి వీలుకల్పించే ప్రోగ్రామ్ Fring. అయితే ప్రతీ ఫోన్‌లోనూ


## సెల్‌ఫోన్ సాఫ్ట్‌వేర్ల సిడి

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సెల్‌ఫోన్లు దాదాపు కంప్యూటర్లలా పనిచేయగలుగుతున్నాయి. కంప్యూటర్లో మాదిరిగానే భారీ సంఖ్యలో సాఫ్ట్‌వేర్లని సెల్‌ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవడానికి వీలు కలుగుతోంది. అయితే చాలామంది ఖరీదైన సెల్‌ఫోన్లు అయితే కొంటున్నారుకానీ ఇలాంటి సాఫ్ట్‌వేర్ల గురించి తెలియక కేవలం ఫోన్‌గా వాడుతున్నారు తప్ప చిన్నపాటి కంప్యూటర్‌గా ఉపయోగించలేకపోతున్నారు. ఈ నేపధ్యంలో Series 60 కోవకు చెందిన Nokia 6600, 7610, 6620, 3650, NGage, 7650, 3660, 6630, 6260, 6680, 3230, 3250, N91, N70, N90, 6682, 6681, N71, N80, E61, E70, E60, Samsung SGH, Panasonic X800/700 వంటి పలు ఫోన్ మోడళ్లపై పనిచేసే 226 అత్యంత పవర్‌ఫుల్ ప్రోగ్రాములు, 100కు పైగా గేమ్‌లతో కూడిన సిడిని 'కంప్యూటర్ ఎరా' తాజాగా విడుదల చేసింది. ఈ పవర్‌ఫుల్ సిడిని కేవలం రూ.300/-లకే అందిస్తున్నాం. మీవద్ద పై మోడళ్ల ఫోన్లు ఉంటే ఈ సిడి ఉంటే చాలు.. మీ సెల్‌ఫోన్ కంప్యూటర్‌గా మారిపోతుంది. సిడి కావలసినవారు రూ.300/-లను M.O ద్వారా N. Sridhar, 303, Sai Pavan Nivas, Daieerguda, Kukatpalli, Hyderabad చిరునామాకు పంపండి. ఫోన్ నెంబర్ **9000239948**. (మేగజైన్ ప్రిపరేషన్‌లో ఉన్నప్పుడు ఫోన్ ఆఫ్ చేసి ఉంచబడుతుంది. గమనించగలరు)


విండోస్‌లో రన్ అయ్యే కొన్ని ముఖ్యమైన సర్వీసులను తెలిసీ తెలియక డిసేబుల్ చేస్తే విండోస్ సక్రమంగా పనిచెయ్యదు.

హై స్పీడ్ ఫోన్ కమ్యూనికేషన్ చెయ్యడానికి అన్నీ అంత సమర్థవంతంగా ఉండవు కాబట్టి కొన్ని ఫోన్ బ్రాండ్‌లను మాత్రమే ఈ ప్రోగ్రామ్ సపోర్ట్‌చేస్తోంది.




మీరు http://www.fring.com/downloado/ అనే సైట్‌కి వెళ్లి మీ మొబైల్ ఫోన్ కంపెనీ పేరు, మోడల్ నెంబర్, నివశిస్తున్న దేశం, ఫోన్ నెంబర్, మెయిల్ ఐడి వంటి వివరాలు ఇచ్చి రిజిస్టర్ చేసుకోండి, తర్వాత వచ్చే డౌన్‌లోడ్ లింకుని అనుసరించి మీ ఫోన్‌లోకి ఈ అప్లికేషన్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి.

## ఫోన్ స్క్రీన్‌పై గీతలను తొలగించడానికి



సెల్‌ఫోన్‌ని రఫ్‌గా ఉపయోగించడం వల్ల దాని స్క్రీన్‌పై గీతలు పడడం సహజం. స్క్రీన్‌పై అలా మొండిగా పడిపోయిన గీతలను తొలగించడానికి Displex పేరిట ప్రత్యేకమైన పాలిషింగ్ పేస్ట్ లభ్యమవుతోంది. ఓ పల్చని గుడ్డ మీదకు ఈ పేస్ట్‌ని అద్ది ఫోన్ స్క్రీన్‌పై గీతలు పడి ప్రదేశంలో కొద్దిగా ఎక్కువ వత్తిడి పెట్టి 2-3 నిముషాల పాటు పాలిష్ చేయాలి. తర్వాత మిగిలిపోయిన పేస్ట్‌ని శుభ్రంగా క్లాత్‌తో తుడిచివేయాలి. ఈ పేస్ట్‌ని కేవలం ఫోన్ స్క్రీన్‌పై మాత్రమే అప్లై చేయాలి తప్ప పక్కనే ఉండే ప్లాస్టిక్/మెటల్ కేసింగ్‌లకు తగలకుండా జాగ్రత్త వహించాలి. ప్రముఖ సెల్‌ఫోన్ దుకాణాల్లో ఇదే కంపెనీకి చెందిన పేస్ట్ కానీ, లేదా ఇదే మాదిరిగా పనిచేసే ఇతర బ్రాండ్‌లకు చెందిన సొల్యూషన్ కానీ లభిస్తుంది.

## Nokia ఫోన్ల కోసం USB ఛార్జర్

నేరుగా మన కంప్యూటర్/లాప్‌టాప్ యొక్క USB పోర్ట్‌కి కనెక్ట్ చేసుకుని ఫోన్ బ్యాటరీని ఛార్జింగ్ చేసుకోగలిగే USB ఛార్జర్ ఒకటి కొన్ని నిర్దిష్టమైన nokia ఫోన్ మోడళ్ల కోసం లభిస్తోంది. సహజంగా ఎక్కడికైనా వెళుతూ ఒరిజినల్ ఫోన్ ఛార్జర్‌ని మర్చిపోయినా,



లేదా మీరు వెళ్లిన ప్రదేశంలో పవర్‌సప్లై లేక కేవలం మీవద్ద లాప్‌టాప్ ఒక్కటి మాత్రమే అందుబాటులో ఉన్నా నేరుగా లాప్‌టాప్‌కి కనెక్ట్ చేసి ఈ ఛార్జర్ ద్వారా మీ ఫోన్‌ని ఛార్జింగ్ చేసుకోవచ్చు. Nokia 1200, 2760, 3250, N70, N71, N72, E50, N77, N78, N90, N91 అనే దాదాపు అన్ని రకాల ఫోన్ మోడళ్లకు ఈ USB ఫోన్ ఛార్జర్ ఉపయోగపడుతుంది. http://www.blueunplugged.com/p.aspx?p=116771 అనే లింకులో ఈ USB ఫోన్ ఛార్జర్ గురించి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు.

## దొంగిలించిన ఫోన్‌ని లాక్ చేసే ప్రోగ్రామ్

Series 60 3వ తరం ఫోన్లు ఉపయోగించే ఫోన్ యూజర్లకు SecureMe అనే ప్రోగ్రామ్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఫోన్‌ని ఎవరైనా దొంగిలించినప్పుడు వారు ఫోన్‌ని ఉపయోగించడానికి వీల్లేకుండా ఫోన్ స్క్రీన్‌ని, కీబోర్డ్‌ని లాక్ చేస్తుంది ఈ ప్రోగ్రామ్. అలాగే దురదృష్టవశాత్తు మీ ఫోన్ దొంగిలించబడినట్లయితే అప్పటికే ఈ ప్రోగ్రామ్ ఏక్టివేట్ చెయ్యబడి లేనట్లయితే మీ ఫోన్ నెంబర్‌కి ఓ SMS మెసేజ్ వెంటనే వేరే ఫోన్ నుండి పంపించడం ద్వారా ఆ ఫోన్ ఆటోమేటిక్‌గా లాక్ చెయ్యబడేలా జాగ్రత్త తీసుకోవచ్చు. అదే విధంగా వేరే ఫోన్ నుండి దొంగిలించబడిన ఫోన్‌లోని కాంటాక్ట్‌లను, మెసేజ్‌లు, ఫొటోలు, వీడియోలను hide చేయడానికి కానీ, డిలీట్ చెయ్యడానికి కానీ ఈ ప్రోగ్రామ్ వీలుకల్పిస్తుంది. దొంగ కొత్తగా ఏ సిమ్ మీ ఫోన్‌లో ఇన్‌సర్ట్ చేసినా ఆ సిమ్ నెంబర్, ఇతర వివరాలు మీరు SecureMe సాఫ్ట్‌వేర్‌లో కాన్ఫిగర్ చేసిన ఫోన్‌కి పంపించబడతాయి.

## Sony Ericsson W760i




Sony Ericsson సంస్థ W760i పేరిట మరో వాక్‌మెన్ ఫోన్ మోడల్‌ని విడుదల చేసింది. అంతర్గతంగా పొందుపరచబడిన ఎసిలోమీటర్ కారణంగా ఫోన్‌ని ఏ కోణంలో తిప్పితే ఆ విధంగా స్పందించే విధంగా డిజైన్ చెయ్యబడింది. ఇందులో TrackID music recognition, GPS Navigator సదుపాయాలు పొందుపరచబడి ఉన్నాయి. 3.2 Mega-pixel కెమెరా 2.5x వరకూ డిజిటల్ జూమ్‌ని అందిస్తుంది. 262k TFT కలర్ స్క్రీన్ 240x320 pixels పరిమాణంలో ఉంటుంది. బ్లాక్, సిల్వర్, ఫ్యాన్సీ రెడ్ కలర్స్‌లో ఈ ఫోన్ లభ్యమవుతోంది. బ్లూటూత్, ఇంటర్నెట్ బ్రౌజర్, SMS, MMS, Email మెసేజింగ్ సదుపాయాలతో కూడిన ఈ ఫోన్ స్పష్టమైన ఆడియో నాణ్యతను కలిగి ఉంటుంది. వాయిస్ రికార్డింగ్ సదుపాయం కూడా కల్పించబడింది. 540 mins టాక్‌టైమ్‌ని అందజేస్తుంది ఈ ఫోన్. స్లైడర్ శ్రేణికి చెందిన ఫోన్ ఇది.

**చందా చెల్లించండి.. కాపీ మిస్ అవకండి**

కంప్యూటర్ పత్రికారంగంలోనే మరెవ్వరూ సాటిలేనంత అమూల్యమైన సమాచారాన్ని ప్రతీ నెలా క్రమం తప్పకుండా అందిస్తున్న 'కంప్యూటర్ ఎరా'ని ఒక్కోసారి తాము పొందలేకపోతున్నామంటూ పలువురు పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రిలీజైన వెంటనే బుక్‌స్టాల్స్‌లో హాట్‌కేక్స్‌గా అమ్ముడుపోతున్న 'కంప్యూటర్ ఎరా' పత్రికను కొనడానికి కొద్దిగా ఆలస్యం చేసినా ఆ నెల బుక్ మిస్ అయినట్లే! ఈ విషయం చాలామంది పాఠకులకు తెలుసు. ఈ నేపధ్యంలో ఏ ఒక్క సంచికనూ మిస్ అవకుండా కలెక్ట్ చేసుకునే పాఠకులు మార్కెట్లో ప్రతీ నెలా కాపీ కోసం హైరానా పడేకన్నా చందా చెల్లిస్తే నేరుగా మీ ఇంటికే పోస్ట్ ద్వారా పంపిస్తాం కదా! ఎలాంటి కమర్షియల్ ఎలిమెంట్లూ, ఎందుకూ పనికిరాని సబ్‌స్క్రిప్షన్ స్కీములను 'కంప్యూటర్ ఎరా' చందాతో మేం ముడిపెట్టలేం. ఎందుకంటే మేం కంటెంట్ క్వాలిటీని నమ్ముతున్నాం తప్ప స్కీమ్‌ల ద్వారా చందాదారులను ఆకర్షించడం కాదు. కాబట్టి ఒక్క ఇష్యూ కూడా మిస్ అవకూడదనుకున్న జెన్యూన్ రీడర్స్ రూ.175 చందా మొత్తాన్నీ క్రింది చిరునామాకు పంపించి చందాదారులుగా చేరండి: Bandla Publications, 2-2-1130/24/1/D/1, 305, Beside Indian Bank, Shivam Road, NewNallakunta, Hyd. Ph: 27673494.

**అధికశాతం చైనా మొబైల్ ఫోన్లలో అసలు ఆపరేటింగ్ సిస్టమ్ అనేదే ఉండదు, సో.. వివిధ అప్లికేషన్లని లోడ్ చెయ్యడం కుదరదు.**

**ఇంతవరకూ..**

మదర్‌బోర్డ్‌పై పొందుపరచబడి ఉండే వివిధ పరికరాలు, టెక్నాలజీలు, ఇంటర్‌ఫేస్ స్లాట్లు, RAM స్లాట్లు, Memory/Cache/Local I/O Bus వంటి వివిధ రకాల BUSల గురించీ, CMOS సెటప్, BIOS అప్‌గ్రేడేషన్, ప్రాసెసర్‌లోని పార్టులు, ప్రాసెసర్ ఆర్కిటెక్చర్, మెమరీ, IDE, SCSI ఇంటర్‌ఫేస్‌ల్లోని వైరుధ్యాలు, వివిధ ఇంటర్‌ఫేస్‌ల్లోని అదనపు సదుపాయాల గురించి వివరంగా తెలుసుకున్నాం. రిమూవబుల్ స్టోరేజ్ గురించి చూద్దాం.



# పిసి హార్డ్‌వేర్‌లో మాస్టర్ అవండి

సిడిరామ్ టెక్నాలజీ

## డేటాలో లోపాలు సరిదిద్దడానికి

CDల్లో డేటాని రీడ్ చేసేటప్పుడు ఎర్రర్లు తలెత్తకుండా ఉండడానికి CIRC అనే టెక్నిక్ అనుసరించబడుతుంది.. అని దాని గురించి గత సంచికల్లో కొంతవరకూ తెలుసుకున్నాం కదా! 4-bytes పరిమాణం కలిగిన Q అనే parity కోడ్ ఒరిజినల్ డేటాకి జతచెయ్యబడుతుందని చెప్పుకున్నాం. దీంతో 24 bytes డేటా కాస్తా 28 bytes అవుతుంది. చివరిగా ఆ 28 bytes డేటా వేరే ఎన్‌కోడర్ ద్వారా పరీక్షించబడి మరో 4 bytes పరిమాణం గల "P" Parity కోడ్ కూడా జతచెయ్యబడుతుంది. దీంతో ప్రతీ ఫ్రేమ్‌కీ ఇప్పటికి 32 bytes సమాచారం అయిందన్నమాట. ఆడియో సిడిల్లోని ట్రాక్‌లను




ప్లేయర్‌లో పెట్టి ప్లే చేసే సమయంలో అందులోని ట్రాక్‌లను సులభంగా గుర్తించడానికి దీనికి అదనంగా మరో 1 byte సమాచారం జతచెయ్యబడుతుంది. ఫైనల్‌గా సిడిపై ఒక్కో ఫ్రేమ్ 33 bytes స్థలాన్ని ఆక్రమించుకుంటుంది.

## Scratchలను అధిగమించడానికి

సిడిపై గీతలు పడినా, భౌతికంగా ఇతర లోపాలు తలెత్తినా ప్రక్కప్రక్కనే ఉన్న ఫ్రేమ్‌లు వరుసగా పాడవకుండా ఉండడానికి కొన్ని జాగ్రత్తలు సిడిని రైట్ చేసే సమయంలోనే తీసుకోబడతాయి. సిడిలోకి ఫ్రేమ్‌లు రైట్ చెయ్యబడడానికి ముందే ప్రతీ 109 ఫ్రేమ్‌లను ఒక యూనిట్‌గా తీసుకుని.. యూనిట్‌కీ యూనిట్‌కీ మధ్య delay lines రూపంలో ఖాళీలు ఉంచబడతాయి. దీనివల్ల ఎక్కడైనా సిడిలో గీతలు పడినా ఎక్కువ మొత్తంలో వరుస డేటాకి నష్టం వాటిల్లకుండా వీలైనంత స్మూత్‌గా ప్లే అవుతుంది.

## ఆడియో సిడిలకన్నా డేటా సిడిలకు ప్రొటెక్షన్ ఎక్కువ

ఆడియో సిడిపై రైట్ చెయ్యబడిన డేటాలో ఏమైనా లోపాలు తలెత్తి కొంత మొత్తంలో ఆడియో డేటా ప్లే అయ్యే సమయంలో మిస్ అయినా పెద్ద పట్టించుకోనవసరం లేదు. కారణం, ఆడియో డేటాలోని స్వల్ప లోపాలను మన చెవులు గ్రహించలేవు కూడా! అయితే డేటా సిడిల విషయంలో ఒక్క bit డేటా నష్టపోయినా దాని ప్రభావం ఆ మొత్తం ఇంటిగ్రిటీపై పడి ఆ ఫైల్ పనికిరాకుండా పోవచ్చు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకునే డేటా సిడిల విషయంలో రైటింగ్ సమయంలో మరింత ఎక్కువ ప్రొటెక్షన్ తీసుకోబడుతుంది. దీనికోసం మరో పొర అదనపు Error Correction Code (ECC) ఒరిజినల్ డేటాకి జతచెయ్యబడుతుంది. ఈ కోడ్ అతి సూక్ష్మమైన లోపాలను సైతం సమర్థవంతంగా సరిచేసి డేటా ఇంటిగ్రిటీ ఏమాత్రం దెబ్బతినకుండా కాపాడుతుంది. ప్రస్తుతం మనకు 74-mins, 80-mins (ఆడియో) పరిమాణం కలిగిన సిడిలు మార్కెట్లో లభిస్తున్నాయి కదా! వాటి విషయంలో ఇప్పటి వరకూ మనం చెప్పుకున్న parity bytes, subcode bytes, Header, ECC, Data bytes ఏ మేరకు ఉంటాయో ఈ క్రింది పట్టికలో గమనించవచ్చు.

| ఒక్కో డేటా సెక్టార్‌కి | 74-నిముషాల సిడి | 80-నిముషాల సిడి |
|---|---|---|
| Q+P parity bytes | 784 | 784 |
| Subcode bytes | 98 | 98 |
| Sync bytes | 12 | 12 |
| Header bytes | 8 | 8 |
| ECC/EDC bytes | 284 | 284 |
| Data byes | 2048 | 2048 |
| Total CD Capacity | 650.39 MB | 703.13 MB |

## డిస్క్‌పై డేటా ఎన్‌కోడింగ్

ఇక చివరిగా సిడిపైకి డేటా ఎలా రాయబడుతుంది అన్నది మరింత ఆసక్తికరంగా ఉంటుంది. ఒక్కో సెక్టార్‌లో ఉండే 98 ఫ్రేమ్‌లన్నీ కంపోజ్ చేయబడిన తర్వాత.. ఆ సమాచారం మొత్తం EFM (Eight to Fourteen Modulation) అనే తుది ఎన్‌కోడింగ్ ప్రాసెస్‌లో రన్ చేయబడుతుంది. ఈ ప్రక్రియలో ప్రతీ బైట్ (8 bits సమాచారం) తీసుకోబడి ఆ సమాచారం

## కళ్లకు విశ్రాంతిని ఇచ్చే ప్రోగ్రామ్

గంటల తరబడి అదేపనిగా కంప్యూటర్‌పై పనిచేసేవారికి కళ్లు మంటలు, దృశ్యాలు బూదర బూదరగా కన్పించడం, ఇతర దృష్టి సంబంధిత సమస్యలు తలెత్తడం సహజం. అందుకే డాక్టర్లు గంటకోసారైనా కళ్లకు, శరీరానికి కొద్దిపాటి ఎక్సర్‌సైజ్ చెయ్యమంటారు. కానీ మనం విన్పించుకోం కదా! మనలాంటి వారి కోసమే కనీసం కళ్లకైనా విశ్రాంతిని, ఎక్సర్‌సైజ్‌ని కల్పించే Eye Defender అనే ఉచిత ప్రోగ్రామ్ http://www.eterlab.com/eyedefender/ అనే వెబ్‌సైట్‌లో లభిస్తోంది. దీన్ని ఇన్‌స్టాల్ చేసుకున్న తర్వాత సెట్టింగులలోకి వెళ్లి Start the visual trainingని డీఫాల్ట్ ఆప్షన్‌గా సెట్ చేయండి. అలాగే సిస్టమ్ ట్రేలో కన్పించే ఐకాన్ ద్వారా ఎన్ని నిముషాలకోసారి బ్రేక్ తీసుకోదలుకున్నారో సెట్ చేస్తే ఆ సమయానికి మన కళ్లకు విశ్రాంతి ఇచ్చే విధంగా స్క్రీన్‌పై దృశ్యాలు కన్పిస్తాయి. మీరేవాడండి.




Yahoo Messenger Vista వెర్షన్‌లో తాజాగా వాయిస్ ఛాట్, SMSలు పంపించుకునే సదుపాయం కూడా కల్పించారు.

సిడిపై రాయడానికి 14-bits విలువగా మార్చబడుతుంది. ఈ ప్రక్రియలో 2కన్నా తక్కువ, 10 కన్నా ఎక్కువ 0 bits ప్రక్కప్రక్కనే తటస్థపడకుండా జాగ్రత్త తీసుకోబడుతుంది. వరుస 0 stringsలు ఉన్నట్లయితే అవి సిడిని రీడ్ చేసే సమయంలో తప్పుగా రీడ్ చెయ్యబడే




అవకాశం ఉంది. దీన్ని అధిగమించడానికే ఇలా వరుసగా 0 విలువలు రాకుండా జాగ్రత్త తీసుకోబడుతుంది. RLL (Run Length Encoding)లో భాగం ఈ తరహా పద్ధతి. అదే ఇక్కడా వాడబడుతుంది.

## Discలు, సిడిరామ్ డ్రైవ్‌ల విషయంలో జాగ్రత్తలు

సిడిరామ్/డివిడి డ్రైవ్‌లను ఇష్టమొచ్చినట్లు వాడుతూ "మొన్నే కొన్నాం సర్.. అప్పుడే డేటా కూడా రీడ్ కావట్లేదు" అంటూ ఫిర్యాదు చేస్తుంటారు చాలామంది. తగిన జాగ్రత్తలు పాటించకపోతే ఇలాంటి తలనొప్పులు తప్పవు. గీతలు పడిన సిడి/డివిడిలను డ్రైవ్‌లో పెట్టి రీడ్ చెయ్యడానికి ప్రయత్నించడం వల్ల, డ్రైవ్ లోపల, సిడిపై కన్పించకుండా మురికి చేరినా.. అలాంటి డిస్క్‌లను ఎక్కువ రీడ్ చెయ్యడం వల్ల ఏకంగా డ్రైవ్‌లోని lens పాడయ్యే అవకాశముంది.



చాలా పరిమిత మొత్తంలో డిస్క్‌పై ఉన్న గీతలు, వేలిముద్రలు డ్రైవ్ యొక్క పనితీరుపై ఏమంత ఎక్కువ ప్రభావాన్ని చూపించలేవు. కారణం డేటాని రీడ్ చేసే సమయంలో మనకు కన్పించే పై పొర లోపలికి లేజర్ ప్రసరింపజేయబడి డేటా రీడ్ చెయ్యబడుతుంది. అయితే పై చిత్రంలోని విధంగా సిడిపై ఎక్కువ గీతలు పడి, బాగా మురికి పట్టి ఉన్నట్లయితే డిస్క్ రీడ్ చెయ్యడానికి కష్టమవుతుంది. ఇదే తరహా డిస్క్‌లను మళ్లీ మళ్లీ డ్రైవ్‌లో పెట్టి రీడ్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లయితే పూర్తిగా lens పాడయ్యే ప్రమాదం ఉంది.

బాగా మురికిపట్టి ఉండి ఆ సిడిలోని ఫైళ్లు మాత్రం చాలా ముఖ్యమైనవి అనుకుంటే అలాంటి సిడిని డ్రైవ్‌లో పెట్టడానికి ముందు సిడి క్రింది భాగాన్ని మెత్తని గుడ్డతో మధ్యలో రంధ్రం నుండి ప్రారంభించి అంచుల వరకూ ముగిసేలా ఒక్కోసారి కొద్ది భాగం చొప్పున మెల్లగా తుడవాలి. ఎట్టిపరిస్థితుల్లో సిడిని గుండ్రంగా క్లీన్ చేయవద్దు. ఇప్పుడు చెప్పిన పద్ధతిలోనే మధ్య రంధ్రం నుండి చివరి అంచుల వరకూ క్లీన్ చేయాలి. అలాగే క్లీన్ చేసే సమయంలో ఎక్కువ వత్తిడి పెట్టవద్దు, గీతలు పడనీయవద్దు.

## CD పై పొర కూడా ముఖ్యమైనదే..

మనలో చాలామంది సిడి క్రింది భాగం పట్ల మాత్రమే జాగ్రత్త తీసుకుంటూ ఉంటారు. కానీ పైన లేబుల్ ప్రింట్ చేయబడిన పొర కూడా చాలా కీలకమైనది. సిడి యొక్క పై పొర lacquer కోటింగ్ వేయబడి చాలా పల్చగా ఉంటుంది. ఈ పొర కేవలం 6-7 microns మందం మాత్రమే కలిగి ఉంటుంది. సో.. ఇంత పల్చని పొరపై బాల్‌పాయింట్ పెన్ వంటి వాటితో సిడి లోపల ఉన్న కంటెంట్స్ వివరాలు రాయడం మొదలుపెడితే సరిగ్గా ఆ lacquer పొరకు క్రిందనే ఉండే reflective layer (ఈ పొర పైనే సిడి రామ్ డ్రైవ్ లేజర్ కాంతిని ప్రసరింపజేసేది)పై వత్తిడి పడి అది దెబ్బతినే ప్రమాదం ఉంది. సిడి రామ్ డిస్క్‌పై పేర్లు, వివరాలు రాయడానికి మార్కర్ పెన్‌లనే వాడండి. అదీ కూడా కొన్ని నాసిరకం మార్కర్ పెన్‌లలో వాడబడే ఇంక్ సిడిలోకి మెల్లగా ఇంకిపోతుంది. దీనివల్ల కూడా నష్టం తలెత్తుతుంది. అందుకే సిడిపై వివరాలు రాయడానికి నాణ్యమైన ఇంక్‌తో కూడిన మార్కర్ పెన్‌లు వాడండి. ఎక్కువమంది నాసిరకం సిడిలను వాడడం, నాసిరకం మార్కర్ పెన్‌లను వాడడం వంటి అలవాట్ల ద్వారా ఖర్చు తగ్గించుకుందామని చూస్తారు కానీ ఆయా సిడిల్లో ఎంత ముఖ్యమైన డేటా స్టోర్ చెయ్యబోతున్నామో దానికి ఎంత జాగ్రత్త తీసుకోవాలో కనీసం ఆలోచించను కూడా ఆలోచించరు. చివరకు సిడి రైట్ చేసిన కొద్దిరోజులకే మా సిడి రీడ్ కావట్లేదు, సిడి నుండి డేటా రికవర్ చేసే సాఫ్ట్‌వేర్లు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీస్తుంటారు.

సిడి/డివిడి రామ్ డ్రైవ్‌లోని lensకి బాగా మురికి పట్టడం వల్ల సిడిలు/డివిడిలు రీడ్ అవవు. అలాంటప్పుడు డిస్క్ క్లీనింగ్ సిడిలను కొనుగోలు చేసి (ఇవి మార్కెట్లో లభిస్తాయి. టివిలకు కనెక్ట్ చేసే డివిడి ప్లేయర్లకు వాడేవి కొనకండి. కంప్యూటర్ సిడి/డివిడి డ్రైవ్‌లకు విడిగా ఉంటాయి) వాటిని మీ డ్రైవ్‌లో స్క్రీన్‌పై కన్పించే ఆదేశాల ప్రకారం రన్ చేస్తే కొంతవరకూ lens శుభ్రపడవచ్చు. లెన్స్ క్లీనింగ్ డిస్క్‌లను ఆ డిస్క్‌లపై ఉండే చిన్న తెల్లని క్లాత్ తెల్లగా ఉన్నంతవరకూ మాత్రమే వాడాలి. అది పూర్తిగా మురికి పట్టిన తర్వాత అదే డిస్క్‌ను మళ్లీ మళ్లీ వాడడం వల్ల లెన్స్ మురికి వదలకపోగా శుభ్రంగా ఉన్న lensకి ఈ డిస్క్ నుండి మళ్లీ మురికి అంటుకునే అవకాశం ఉంది. లెన్స్ పూర్తిగా పాడైనట్లయితే రీప్లేస్ చేసుకోవచ్చు. మరింత సమాచారంతో మళ్లీ వచ్చే సంచికలో కలుద్దాం.

## ఒక హోస్టింగ్ నుండి మరో హోస్టింగ్‌కి ఫొటోలు

డిజిటల్ కెమెరాల వాడకం ఎక్కువైన నేపధ్యంలో ప్రతీ ఒక్కరూ విదేశాల్లో ఉన్న తమ సన్నిహితులతో తమ ఫొటోలు షేర్ చేసుకోవడం కోసమైతేనేమి, ఆన్‌లైన్‌లో భద్రంగా ఉంటాయన్న ఉద్దేశ్యంతోనైతేనేమి Flickr, Faces, Picasa Web, Gallery వంటి అనేక సైట్లలో ఒక ఉచిత అకౌంట్‌ని క్రియేట్ చేసుకుని తమ ఇమేజ్‌లను హోస్ట్ చేస్తున్నారు. అయితే ఇలాంటి కొన్ని ఇమేజ్ హోస్టింగ్ సర్వీసుల్లో ఒక్కోసారి సర్వర్ లోపాలు తలెత్తడం, కొన్ని సర్వీసులు ఉన్న ఫళాన మూతపడడం వంటి కారణాల వల్ల అమూల్యమైన మన ఫొటోలను మిస్ అవుతుంటాం. ఈ నేపధ్యంలో ఒక హోస్టింగ్‌లో ఉన్న ఫొటోలను మరో హోస్టింగ్‌లోకి export చేసుకోవడానికి http://www.callingshotgun.net/ అనే సైట్‌లో లభించే **Migratr** అనే చిన్న సాఫ్ట్‌వేర్ ఉపయోగపడుతుంది. ఇది ఫొటోల్ని పిసిలోకి ఇంపోర్ట్ చేసి తిరిగి ఇతర సైట్లకు export చేస్తుంది.




**Ubuntu Live సిడి సాయంతో విండోస్ పార్టిషన్‌లోనే ఒక చిన్న భాగంలో ఆ OSని ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు.**

క్లాస్‌రూమ్

# మైక్రోసాఫ్ట్ విండోస్ ఎక్స్‌పి

విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ ప్రాథమిక అంశాలను నేర్పే శీర్షిక!

### ఇంతవరకూ

Start, Programs మెనూలలోని వివిధ అంశాలు, విండోస్‌లోని వివిధ డైలాగ్‌బాక్స్ కంట్రోళ్ల గురించి, ఫోల్డర్లు, ఫైళ్లు విండోస్‌లో ఎలా పరిగణించబడతాయన్నది, సిస్టమ్ ఫోల్డర్ల గురించి, విండోస్‌లో File Types, ఫైళ్లకి పేర్లు పెట్టడం, Taskbar దాని సదుపాయాలు, దానిపై ప్రోగ్రాములకు లింక్‌లు క్రియేట్ చేసుకోవడం, Taskbarపై టూల్‌బార్లని కోరిన ప్రదేశానికి మార్చడం, My Computer, Recycle Bin, అప్లికేషన్ ప్రోగ్రాములను రన్ చేయడం, ఫైల్‌సేవింగ్, సౌండ్ సెట్టింగుల గురించి తెలుసుకున్నాం.

## Write debugging సెట్టింగులు

Windows ఆపరేటింగ్ సిస్టమ్‌లో ControlPanel>System>System Properties డైలాగ్‌బాక్స్‌లో Advanced అనే విభాగంలో Startup and Recovery అనే విభాగం వద్ద ఉండే Settings అనే బటన్‌ని గనుక క్లిక్ చేసినట్లయితే




ప్రత్యక్షమయ్యే Startup and Recovery డైలాగ్‌బాక్స్‌లో ప్రక్క చిత్రంలోని విధంగా Write debugging information పేరిట ఓ విభాగం ఉంటుంది. అక్కడ డ్రాప్ డౌన్ మెనూలో మనకు తగిన ఆప్షన్ ఎంచుకోవచ్చు. వాస్తవానికి ఈ సెట్టింగులపై అవగాహన లేనివారు డీఫాల్ట్ సెట్టింగ్‌నే ఉంచండి.

**Small memory dump (64KB):** అప్పటివరకూ బ్రహ్మాండంగా పనిచేసిన కంప్యూటర్ ఉన్న ఫళాన క్రాష్ అయి రీస్టార్ట్ అయిందనుకుందాం. అలా క్రాష్ అవడానికి ఏ అంశం కారణం అయితే క్లూ తెలిస్తేనే కదా ఆ సమస్యని ఎంత గొప్ప టెక్నీషియన్ అయినా పరిష్కరించగలిగేది! ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకునే ఏమైనా సమస్యలు తలెత్తినప్పుడు వాటికి దారితీసిన కారణాలను సిస్టమ్ రీస్టార్ట్ అయ్యే లోపల వేగంగా ఓ ఫైల్‌లో రాయగలిగేలా విండోస్‌లో ఏర్పాటు చెయ్యబడింది. ఈ నేపధ్యంలో ఇక్కడ Small memory dump అనే ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకున్నట్లయితే సిస్టమ్ నిలిచిపోవడానికి దారితీసిన కారణాలు కొద్ది పరిమాణంలో అవసరం అయినంత మేరకు మాత్రమే నమోదు చేయబడతాయి. ఈ ఆప్షన్ పనిచెయ్యాలంటే కనీసం 2MB అయినా హార్డ్‌డిస్క్‌పై virtual memory (paging file దీని గురించి గత సంచికల్లో తెలుసుకున్నాం) ఉండాలి. ఇలా విండోస్ క్రాష్ అయిన ప్రతీసారీ ఎందుకు క్రాష్ అయిందో మెమరీ అడ్రస్‌తో సహా సమాచారం వివిధ ఫైళ్ల రూపంలో సేవ్ చెయ్యబడుతుంది. డీఫాల్ట్‌గా ఇదే సెట్టింగ్ ఉంటుంది. దీన్ని మార్చకండి.

**Kernel Memory Dump:** Write debugging information వద్ద ఈ ఆప్షన్‌ని గనుక ఎంచుకున్నట్లయితే కేవలం kernel memoryలో ఏర్పడిన లోపాలు మాత్రమే నమోదు చేయబడతాయి. Small memory dump కన్నా వేగంగా ఈ పద్ధతిలో సమాచారం రాయబడుతుంది. అయితే వివిధ అప్లికేషన్ ప్రోగ్రాముల వల్ల ఏర్పడిన లోపాలు నమోదు చెయ్యబడవు. కేవలం ఆపరేటింగ్ సిస్టమ్ యొక్క కెర్నల్ మెమరీలో ఏర్పడిన లోపాలే log అవుతాయి. ఈ మోడ్‌ని ఎంచుకున్నప్పుడు అది సక్రమంగా పనిచేయాలంటే మన హార్డ్‌డిస్క్‌లో ఆపరేటింగ్ సిస్టమ్ ఇన్‌స్టాల్ అయి ఉన్న డ్రైవ్‌లో కనీసం 50MB-800MB వరకూ (మన పిసిలో ఉన్న రామ్‌ని బట్టి ఈ పరిమాణం మారుతుంటుంది) ఖాళీ స్థలం ఉండాలి. లేదంటే ఈ ఆప్షన్ సక్రమంగా పనిచేయదు.

**Complete Memory Dump:** కంప్యూటర్ అకస్మాత్తుగా పనిచేయడం నిలిచిపోయినప్పుడు కేవలం అలా ఆగిపోవడానికి కారణాలను రికార్డ్ చెయ్యడంతో పాటు అసలు అలా సిస్టమ్ క్రాష్ అయిన సమయంలో మన రామ్‌లో




మెమరీ డంప్ స్వరూపం ఇలా ఉంటుంది..

ఉన్న వివిధ ప్రోగ్రాములు, ఆపరేటింగ్ సిస్టమ్ ఫైళ్ల సమాచారం మొత్తం సిస్టమ్ రీస్టార్ట్ అయ్యే లోపల ఓ memory dump ఫైల్‌లో సేవ్ చెయ్యబడుతుంది. ఈ ఆప్షన్ సమర్థవంతంగా పనిచేయాలంటే మన కంప్యూటర్లో మొత్తం ఎంత RAM ఉందో (ఉదా.కు.. 2 GB) అంత ఫ్రీ హార్డ్‌డిస్క్ స్పేస్ విండోస్ ఇన్‌స్టాల్ చేయబడి ఉన్న పార్టీషన్‌లో ఉండాలి. అదనంగా 1MB ఫ్రీస్పేస్ ఉండాలి. ఉదా.కు.. 512MB RAM మనవద్ద ఉంటే హార్డ్‌డిస్క్‌లో 512+1=513 MB ఖాళీ స్థలం ఉండాలన్నమాట. ఇకపోతే విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ క్రాష్ అయినప్పుడు అలా క్రాష్ అవడానికి కారణం అయిన అంశాల గురించి ఏ విధమైన సమాచారం నమోదు చెయ్యబడవద్దనుకుంటే Write debugging information వద్ద none అనే ఆప్షన్‌ని సెట్ చేయవలసి ఉంటుంది.

## ఫైర్‌ఫాక్స్ మెనూలను ఎడిట్ చేసుకోవడానికి

నెట్ బ్రౌజింగ్ నిమిత్తం ఇప్పుడు ఎక్కువమంది Firefox 3 బ్రౌజర్‌ని ఉపయోగిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఆ బ్రౌజర్‌లో డీఫాల్ట్‌గా ఉండే మెనూల్లో మనకు కావలసిన అంశాలను ఉంచుకుని మిగిలిన వాటిని తొలగించుకోవడానికి http://downloads.mozdev.org/menueditor/menuedit1_2_6.xpi అనే సైట్‌లో లభించే Menu Editor అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. దీని ద్వారా ఫైర్‌ఫాక్స్ మెనూల సెట్టింగులు మార్చుకోవచ్చు.




సమాచారం విస్తృతంగా లభిస్తోంది, దాన్ని మైండ్‌లోకి ఎక్కించుకోలేనంత బిజీగా తయారైపోయారు కంప్యూటర్ రంగంలోని వారు.

## memory dumps ఎక్కడ స్టోర్ చెయ్యబడాలి?

విండోస్ క్రాష్ అయినప్పుడు సంబంధిత సమాచారం స్టోర్ చెయ్యబడేలా సెట్టింగులు ఎంచుకున్నాం బాగానే ఉంది. ఇంతకీ ఆ సమాచారం ఎక్కడ భద్రపరచబడాలో కూడా కంప్యూటర్‌కి మనం చెప్పాలి కదా!




మెమరీ డంప్ ఎక్కడ స్టోర్ చెయ్యబడాలో ఎంపిక చేసుకునే ఆప్షన్ కూడా Startup and Recovery డైలాగ్‌బాక్స్‌లోనే Write debugging information అనే ప్రదేశం వద్దనే ఉంటుంది. డీఫాల్ట్‌గా Small memory dump అనే ఆప్షన్‌ని గనుక మనం ఎంచుకున్నట్లయితే Windows డైరెక్టరీలో **Minidump** అనే డైరెక్టరీలో ఆ సమాచారం స్టోర్ చెయ్యబడుతుంది. అక్కడ మీరు స్వయంగా వేరే డైరెక్టరీని క్రియేట్ చేసుకుని దాని పాత్‌ని ఇవ్వవచ్చు. అలాగే Kernel memory dump అనే ఆప్షన్‌ని గనుక సెలెక్ట్ చేసుకుని ఉన్నట్లయితే క్రాష్ అయినప్పుడు ఆ సమాచారం Windows డైరెక్టరీలో MEMORY.DMP అనే ఫైల్‌లో స్టోర్ చేయబడుతుంది. ఆ పాత్‌ని కూడా మార్చుకోవచ్చు. కాకపోతే మీకు పెద్దగా అవగాహన లేకపోతే వాటి జోలికి వెళ్లకపోవడమే మంచిది. Kernel memory dump ఆప్షన్‌ని సెలెక్ట్ చేసుకున్నప్పుడు ఆ క్రిందనే Overwrite any existing file అనే మరో ఆప్షన్ కన్పిస్తుంది. అది డీఫాల్ట్‌గా టిక్ చేయబడి ఉంటుంది. అంటే గతంలో సిస్టమ్ క్రాష్ అయినప్పుడు MEMORY.DMP అనే ఫైల్‌లో స్టోర్ చేయబడిన సమాచారం ఇంకా అలానే ఉంటే ప్రస్తుతం క్రాష్ అయిన సమాచారం స్టోర్ చెయ్యడానికి వీలుపడదు కదా! అందుకే తాజాగా క్రాష్ అయిన సమాచారాన్ని స్టోర్ చెయ్యడానికి పాత ఫైల్‌ని రీప్లేస్ చెయ్యమని ఈ ఆప్షన్ డీఫాల్ట్‌గా సెట్ చెయ్యబడి ఉంటుంది.

## Environment Variables సెట్టింగులు

Control Panel>System>System Properties డైలాగ్‌బాక్స్‌లో Advanced అనే విభాగంలో Enviornment Variables అనే మరో ఆప్షన్ కన్పిస్తుంటుంది. దాన్ని క్లిక్ చేసినప్పుడు స్క్రీన్‌పై మరో డైలాగ్‌బాక్స్ ప్రత్యక్షమవుతుంది.




అందులో User variables, System variables అనే రెండు విభాగాలు కన్పిస్తుంటాయి. సహజంగా మనం కంప్యూటర్లో వివిధ సాఫ్ట్‌వేర్లని ఇన్‌స్టాల్ చేసే సమయంలో ఆ ఇన్‌స్టలేషన్‌కి సంబంధించిన టెంపరరీ ఫైళ్లు ఎక్కడ స్టోర్ అవాలి, అలాగే వివిధ అప్లికేషన్ ప్రోగ్రాములను రన్ చేసే సమయంలో ఆ అప్లికేషన్ల ద్వారా డిజైన్ చేసుకునే ఫైళ్లు సేవ్ చెయ్యడానికి ముందు హార్డ్‌డిస్క్‌లో టెంపరరీగా ఎక్కడ భద్రపరచబడాలి వంటి సెట్టింగులు ఈ environment variables ద్వారా ఎంపిక చేసుకోవచ్చు. User variables అనే విభాగంలో మనం రెగ్యులర్‌గా ఉపయోగించే అప్లికేషన్ ప్రోగ్రాముల డేటా టెంపరరీగా ఏయే ఫోల్డర్లలో స్టోర్ చెయ్యబడుతుంది అన్నది డిఫైన్ చెయ్యబడి ఉంటుంది. ఈ టెంపరరీ లొకేషన్‌ని మార్చదలుచుకున్నట్లయితే ఆ variable ని సెలెక్ట్ చేసుకుని Edit బటన్‌ని క్లిక్ చేసి variable value అనే ప్రదేశంవద్ద మీకు కావాలనుకున్న కొత్త లొకేషన్‌ని (పాత్‌ని) పేర్కొనండి. అలాగే ఏదైనా user variableని క్రియేట్ చెయ్యదలుచుకుంటే New అనే బటన్‌ని, ఇప్పటికే ఉన్న variable దేనినైనా తొలగించదలుచుకుంటే Delete బటన్ వాడాలి.

## System variablesతో జాగ్రత్తగా ఉండండి

Environment variables డైలాగ్‌బాక్స్‌లో క్రింది భాగంలో System variables అనే జాబితా ఉంటుంది. ఇందులో కమాండ్ ప్రామ్ట్ యొక్క పాత్, మన కంప్యూటర్లో లభ్యమయ్యే ప్రాసెసర్ coreల సంఖ్య, ఆపరేటింగ్ సిస్టమ్




టైప్, పాత్ సమాచారం, ప్రాసెసర్ ఆర్కిటెక్చర్, processor identifier, processor level, టెంపరరీ ఫైళ్ల పాత్, Windows ఇన్‌స్టాల్ చెయ్యబడిన పార్టీషన్‌లో windows డైరెక్టరీ యొక్క పాత్ వంటి అతి కీలకమైన సెట్టింగులు కాన్ఫిగర్ చెయ్యబడి ఉంటాయి. ఇక్కడ ఉండే సెట్టింగులపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంటే తప్ప అసలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ సెట్టింగుల జోలికి వెళ్లకండి. అలాగే తెలిసీ తెలియకుండా ఏ System variableని గానీ, user variable ని గానీ డిలీట్ చెయ్యకండి, అలా చేస్తే చేజేతులా సమస్యలు తెచ్చుకున్నట్లే!

## Error Reporting సెట్టింగులు

ఏదైనా సిస్టమ్ సమస్య గానీ, అప్లికేషన్ సమస్య గానీ వచ్చినప్పుడు ఆ ఎర్రర్ గురించి మైక్రోసాఫ్ట్ సంస్థకు ఆటోమేటిక్‌గా తెలియజేయాలంటే Error reporting అనే బటన్‌ని క్లిక్ చేసి Enable error reporting టిక్‌చేయండి. మరింత సమాచారంతో మళ్లీ వచ్చే సంచికలో కలుద్దాం. ●


## డిటిపి స్పెషల్ సిడి మిస్ అవకండి..

3500 ఆకర్షణీయమైన ఇంగ్లీష్ ఫాంట్లు, 1100 క్లిప్‌ఆర్ట్ ఇమేజ్‌లు, 300 ఫొటోషాప్ ఫిల్టర్లు, 700లకు పైగా స్కాన్ చేయబడిన లోగోలూ, స్టన్నింగ్ హై రిజల్యూషన్ బ్యాక్‌గ్రౌండ్‌లూ, వందలాది కలర్ ఫొటోలూ, ఇతర సాఫ్ట్‌వేర్లతో ఎక్కడా లభ్యం కాని అరుదైన కలెక్షన్‌గా 'కంప్యూటర్ ఎరా' తమ ప్రియపాఠకుల కోసం 'డిటిపి స్పెషల్' సిడిని అందిస్తోంది. ఇప్పటికే ఎంతోమంది ఈ అత్యద్భుతమైన డిటిపి సిడిని పొంది ఉన్నారు. డిటిపి, డిజిటల్ ఫొటోగ్రఫీ రంగాల్లో ఉన్నవారికి 100% సంతృప్తిని కలిగించే ఈ సిడిని గనుక మిస్ అయితే మీ వృత్తి, వ్యాపార రంగాల్లో చాలా మిస్ అయినట్లే! వివిధ ఫీల్డ్‌లలో ఉన్నవారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని డిజైన్ చేసిన ఈ సిడిని పొందగోరువారు వెంటనే రూ. 250/-ని క్రింది అడ్రస్‌కి M.O (మనియార్డర్) ద్వారా పంపించండి. సిడిలను ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా మాత్రమే పంపించడం జరుగుతుంది. అడ్రస్: N. Sridhar, 303, Sai Pavan Nivas, Daieerguda, Kukatpalli, Hyderabad. Ph: **9000239948** (మేగజైన్ ప్రిపరేషన్‌లో ఉన్నప్పుడు ఫోన్ ఆఫ్ చేసి ఉంచబడుతుంది)


కంప్యూటర్‌పై ముందు కూర్చున్నప్పుడు మీ దృష్టి సరిగ్గా మోనిటర్ మధ్య భాగంలో ఉండే విధంగా కుర్చీ పొజిషన్‌ని అమర్చుకోండి.

ట్రెండ్స్

# పిసి ట్రబుల్‌షూటింగ్

పలువురు పిసి యూజర్లకి తరచుగా ఎదురయ్యే ఇబ్బందులకు పరిష్కార మార్గాలు తెలుసుకుందామా?

## పెన్‌డ్రైవ్ unplug చేస్తుంటే ఎర్రర్ మెసేజ్ వస్తోందా?

పెన్‌డ్రైవ్‌ని Unplug చెయ్యడానికి Safely remove hardware ఐకాన్ ద్వారా Stop కొట్టిన తర్వాత ఒక్కోసారి *an exception occurred while trying to run shell32.dll control_rundll hotplug* అనే ఎర్రర్ మెసేజ్ వస్తుంటుంది. మీరు Acronis True Image, Norton Ghost వంటి పార్టీషన్ బ్యాకప్




టూల్స్ సహాయంతో బ్యాకప్ తీసిన పార్టీషన్లని రిస్టోర్ చేసిన తర్వాత ఈ సమస్య వస్తుంటుంది. దీన్ని అధిగమించడానికి.. ControlPanel>System>Device Managerలోకి వెళ్లి View మెనూలో View Hidden Devices అనే ఆప్షన్‌ని టిక్ చేసి.. ఇప్పుడు కన్పించే జాబితాలో క్రింది భాగంలో Storage Volumes అనే సెక్షన్‌లో కన్పించే ప్రతీ Generic volume మీద మౌస్‌తో రైట్‌క్లిక్ చేసి Update Driver అనే ఆప్షన్‌ని క్లిక్ చేయండి. ప్రతీ generic volumeకీ ఇలా విడివిడిగా చేసేటప్పుడు better driver ఏదీ కన్పించలేదని విండోస్ చెబుతుంది. ఒక్క Generic Volumeకి మాత్రం డ్రైవర్లు ఇన్‌స్టాల్ చేయబడతాయి. అంటే అది hot plug (పెన్ డ్రైవ్) డ్రైవర్ అన్నమాట. అది ఇన్‌స్టాల్ అయిన తర్వాత సిస్టమ్‌ని రీస్టార్ట్ చేస్తే సమస్య సాల్వ్ అవుతుంది.

## వైరస్ ఉందని చెబుతూ డిలీట్ చెయ్యలేకపోతోందా

అనేక సందర్భాల్లో win32trojan మీ కంప్యూటర్లో ఉంది కానీ డిలీట్ చెయ్యడం వీలుపడడం లేదు అంటూ ఏంటీవైరస్ సాఫ్ట్‌వేర్లు చేతులెత్తేస్తుంటాయి. వాస్తవానికి వైరస్ పేరేమిటో వాటికి తెలియదు, దాన్ని ఎలా తీసేయాలో దానికి తెలియదు, ఫైల్ హెడర్‌లో ఉన్న ఫైల్ యొక్క సైజ్ వివరాలనూ, వాస్తవంగా ఆ ఫైల్ యొక్క bytes సంఖ్యనీ పోల్చి రెండూ వేర్వేరుగా ఉంటే, ఆ అదనంగా ఉన్న కోడ్ తన దగ్గర ఉన్న వైరస్ డెఫినిషన్లలో పేర్కొనబడి ఉ




న్నట్లయితే వైరస్ పేరుని చూపిస్తుంది, అలాగే ఆ వైరస్‌ని ఏంటీవైరస్ తీసేయగలుగుతుంది. ఉదా.కు.. ఒక ఫైల్ హెడర్‌లో ఆ ఫైల్ సైజ్ 1.1MB అని పేర్కొనబడి ఆ ఫైల్ లోపల సమాచారం మాత్రం 1.2MBగా ఉందనుకోండి. అదనంగా ఉన్న .1MBని ఏదో తనకు తెలియని వైరస్‌కోడ్‌గా భావించి ఏంటీవైరస్ సాఫ్ట్‌వేర్ దాన్ని తాను కూడా గుర్తించగలిగినట్లు ఆ win32generic ఇలా ఏదో ఒక పేరుని చూపిస్తుంది. సరే ఆ వైరస్‌ని డిలీట్ చెయ్యమని కోరితే డిలీట్ మాత్రం చెయ్యలేదు. ఒక్కోసారి సరైన వైరస్ పేరుని చూపించినా ఆ వైరస్ మెమరీలో రన్నింగ్‌లో ఉండడం వల్ల దాన్ని తొలగించడం వీలుపడదు. అలాంటప్పుడు System Restoreని డిసేబుల్ చేసి సేఫ్‌మోడ్‌లోకి బూట్ అయి స్కాన్ చేస్తే ఫలితం ఉండవచ్చు, లేదా గత సంచికలో "సందేహాలు అడగండి" కాలమ్‌లో చెప్పినట్లు బూటబుల్ ఏంటీవైరస్ వాడి చూడండి.

## 2WSX కీలు మాత్రమే పనిచేయడం లేదా?

కీబోర్డ్‌పై ఉండే 2WSX అనే కీలు మాత్రమే పనిచెయ్యకపోతే సహజంగా హార్డ్‌వేర్ టెక్నీషియన్లు కానీ, ఇతరులు కానీ కీబోర్డ్ పాడైందనుకుంటారు. కొన్ని సందర్భాల్లో మాత్రమే అదీ కూడా పై కీలతోపాటు Caps Lock అనే కీ



కూడా పనిచెయ్యకపోతుంటే ఆ ఐదు కీలు అంతర్గతంగా ఒకే సర్క్యూటరీపై పనిచేస్తుంటాయి కాబట్టి కొంతవరకూ అది కరెక్టేనని భావించవచ్చు. కీబోర్డ్ మార్చినా కూడా ఫలితం లేకపోతే మదర్‌బోర్డ్ సమస్య అని కొంతమంది దాన్నీ మారుస్తుంటారు. అప్పటికీ ఫలితం ఉండదు. అసలు లాజిక్ ఏమిటంటే మదర్‌బోర్డ్ నుండి కేబినెట్ యొక్క LED లైట్లు వెలిగే ప్రదేశానికి ఓ సన్నని కేబుల్ వస్తుంది. ఆ కేబుల్‌లో ఏ కారణం చేతైనా అతి చిన్న hole పడినా లేదా పూర్తిగా కేబుల్ పాడైనా ఈ సమస్య తలెత్తుతుంటుంది. సో. కీబోర్డ్ మార్చడం, కీబోర్డ్ కంట్రోలర్‌ని కలిగి ఉండే మదర్‌బోర్డ్ మార్చడం వంటి వాటికి పూనుకునేముందు దీన్ని ఓసారి చెక్ చేయడం శ్రేయస్కరం.

## సైట్ విజిటర్స్ గురించి పూర్తి వివరాలు

మీ వెబ్‌సైట్‌ని ఎవరెవరు విజిట్ చేస్తున్నారు ప్రస్తుతం ఎవరెవరు, ఏ IP అడ్రస్‌ల నుండి ఆన్‌లైన్‌లో ఉన్నారు, వారు వాడుతున్న OS, బ్రౌజర్, స్క్రీన్ రిజల్యూషన్, ఏయే లింకుల నుండి మన సైట్‌కి వచ్చారు, ఏయే పేజీలను ఏ సమయంలో చూశారు, రోజుకి పేజ్ విజిట్స్ ఎన్ని ఉన్నాయి, వంటి సమగ్ర సమాచారం అందించడానికి http://www.woopra.com/ అనే సైట్‌లో లభించే Woopra అనే ప్రోగ్రామ్ ఉపయుక్తంగా ఉంటుంది.




**Reliance Wimax కనెక్షన్ ఉపయోగించే వారు Statice IP కావాలంటే సంవత్సరానికి రూ. 2000 వెచ్చించవలసి ఉంటుంది.**

## Vistaలో DreamScene సడన్‌గా ఆగిపోయిందా

Windows Vista Ultimate ఆపరేటింగ్ సిస్టమ్ ఉపయోగించేవారు తమకు నచ్చిన వీడియోలను డెస్క్‌టాప్ వాల్‌పేపర్‌గా సెట్ చేసుకోగలిగేలా Windows DreamScene అనే సదుపాయం ఉన్న సంగతి తెలిసిందే కదా! అయితే




ఈరోజే నా Vista ఒరిజినల్‌లో firefox బ్రౌజర్‌లో మన కంప్యూటర్ ఎరా వెబ్‌సైట్‌లోని Radio TV ఆప్షన్ ద్వారా టివి చూస్తుండగా సడన్‌గా సిస్టమ్ ట్రేలో Windows Dreamscene does not work in windows Stardard theme, select Aero theme అనే ఎర్రర్ మెసేజ్ వచ్చి Dreamscene పనిచేయడం ఆగిపోయింది. Windows Aero themeని ఎంచుకుందామని ట్రై చేస్తుంటే అది సెలెక్ట్ అవడం లేదు. కొంత రీసెర్చ్ చేసిన మీదట Firefox బ్రౌజర్‌ని క్లోజ్ చేస్తే సమస్య సాల్వ్ అయింది. తిరిగి ఫైర్‌ఫాక్స్‌ని ఓపెన్ చేసినా బాగానే పనిచేస్తోంది. చివరకు తేలిన కారణం ఏమిటంటే firefoxలో ఇన్‌స్టాల్ చేసిన ఓ add-on వల్ల ఆ సమస్య తలెత్తుతోందని! మీకూ ఇదే మాదిరి సమస్య వచ్చినట్లయితే ఏ వైరస్ వచ్చిందనో ఆందోళన చెందకుండా ఒక్కో firefox addonని డిసేబుల్ చేస్తూ Windows Aero theme ఎంచుకుంటే సరి!

## గరిష్టంగా ఎంత RAM వేసుకోవచ్చు?

ప్రాసెసర్ ఎంత శక్తివంతమైనది అయినా తగినంత RAM లేకపోతే సిస్టమ్ చాలా స్లోగా ఉంటుందన్న విషయం తెలిసిందే! Win XP కైతే 512MB-1GB మేరకు DDR-2 RAM ఉంటే మేలు. Vistaకైతే 2GB DDR-2 ఉంటే




దాని పూర్తి పవర్‌ని ఆస్వాదించవచ్చు. అంతా బాగానే ఉంది.. ఆయా OSలలో మేగ్జిమం ఎంత RAM వేసుకోవచ్చో చాలామందికి తెలియదు. Windows XP, Vista ఆపరేటింగ్ సిస్టమ్‌లు 32-bit వెర్షన్లు వాడేవారు 4GB వరకే రామ్ వేసుకోగ్గలరు. అదే 64-bit XP, Vista వాడుతుంటే 128GB వరకూ వేసుకోవచ్చు. Windows 2000 Server (32-bit)లో 4GB, Windows 2000 Advanced Server (32-bit)లో 8GB RAM వేసుకోవచ్చు. Windows Server 2003 SP2 (32-bit) వాడేవారు 128GB మొత్తంలోనూ, 64-bit Server 2003 ఆపరేటింగ్ సిస్టమ్‌లో 2TB (TeraByte) వరకూ మెమరీ వేసుకోవచ్చు.

## ఫైల్ కానీ, ఫోల్డర్ కానీ డిలీట్ అవడం లేదా..

ఏదైనా ఫైల్‌ని డిలీట్ చెయ్యడానికి ట్రై చేస్తుంటే access denied అనే ఎర్రర్ మెసేజ్ చూపించబడి డిలీట్ అవకపోతే unlocker వంటి టూల్‌ని వాడవచ్చు అని గత సంచికల్లో చెప్పుకున్నాం కదా! అసలు ఏ టూల్ వాడకుండానే డిలీట్ చెయ్యాలంటే పలు పద్ధతులు ట్రై చేయవచ్చు. 1. ఓసారి సిస్టమ్‌ని రీ

```
C:\>dir *.txt
 Volume in drive C is SRIDHAR
 Volume Serial Number is 50D1-4EC1

 Directory of C:\

08/11/2008  10:57 AM                 0 1.txt
06/21/2008  11:41 PM             1,537 header.t
06/20/2005  03:56 PM             1,333 readme_n
06/20/2005  03:56 PM             1,537 readme_n
07/29/2008  01:25 AM             1,178 reliance
05/28/2008  04:28 PM               150 YServer.
               6 File(s)          5,735 bytes
               0 Dir(s)   1,225,904,128 bytes f

C:\>del 1.txt
```

స్టార్ట్ చేసి ఆ ఫైల్/ఫోల్డర్‌ని డిలీట్ చెయ్యడానికి ప్రయత్నించండి. 2. రీస్టార్ట్ చేసినా వెళ్లకపోతుంటే Safe modeలో రీస్టార్ట్ చేసి ట్రై చేయండి, దీనివల్ల ఏదైనా ప్రాసెస్‌కి ఆ ఫైల్ hook చెయ్యబడినట్లయితే ఆ ప్రాసెస్ నిలిపివేయబడి ఆ ఫైల్‌ని డిలీట్ చేయడం వీలుపడవచ్చు. 3. అప్పటికీ ఫైల్ డిలీట్ అవకపోతే Ctrl+Alt+Del కొట్టి explorer అనే ప్రాసెస్‌ని క్లోజ్ చేయండి. ఇప్పుడు టాస్క్‌బార్, స్టార్ట్‌మెనూ, వంటివి మాయమవుతాయి. ఇప్పుడు Task Mangerలోని File>New Task కొట్టి అందులో cmd అని టైప్‌చేసి కమాండ్ ప్రాంప్ట్‌వద్దకు వెళ్లి పై చిత్రంలోని విధంగా ఆ ఫైల్‌ని డిలీట్ చెయ్యడానికి ప్రయత్నించండి. డిలీట్ అయ్యాక exit కొట్టి.. మళ్లీ Task Managerలోని File>New Taskలో explorer.exe అని టైప్ చేస్తే డెస్క్‌టాప్, స్టార్ట్‌మెనూ, టాస్క్‌బార్ వచ్చేస్తాయి.

## Vista బూట్ చేస్తుంటే బ్లూ స్క్రీన్‌తో రీస్టార్ట్ అయితే?

Windows Vista బూటింగ్ సమయంలో memory dump అని బ్లూస్క్రీన్ వచ్చి సిస్టమ్ ఆటోమేటిక్‌గా రీస్టార్ట్ అవుతున్నట్లయితే RAM సమస్య అని అపోహపడి దాన్ని మార్చకండి. దానికిముందు మీ Vistaలో ఇన్‌స్టాల్ చేసిన ఏవైనా డివైజ్ డ్రైవర్లు సరిగా కంపాటబుల్ అవడం లేదోమో చూడండి. ఇలా రీస్టార్ట్ అవుతుంటే Safe mode with Networking అనే మోడ్‌లో బూట్ అయితే Vista నెట్‌కి కనెక్ట్ అయి దేనివల్ల సమస్య వస్తోందో చూపిస్తుంది. దాన్ని సిస్టమ్ నుండి తొలగిస్తే సమస్య పరిష్కరించబడుతుంది.

## మీ వివరాలు మాకు తెలియజేయండి

ఓ ఉన్నత ఆశయంతో 'కంప్యూటర్ ఎరా' ప్రారంభించిన 'పిసి పవర్' ఉద్యమానికి అనునిత్యం తమ వివరాలు పంపిస్తున్న పాఠకులందరికీ ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్‌ని కంప్యూటర్ లిటరసీ స్టేట్‌గా తీర్చిదిద్దడంలో 'కంప్యూటర్‌ఎరా' తన వంతు త్రికరణశుద్ధిగా కృషి చేస్తోంది. రాష్ట్రంలోని కంప్యూటర్ యూజర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి అవసరాలు, జరుగుతున్న మోసాలు, ఐటి రంగంలో ఉన్న విద్యార్థుల భవితవ్యం తదితర పలు అంశాలపై విభిన్న రంగాల్లో ఉద్యమించబోతున్నాం. మీరూ, మేము, మనమందరం కలిసి ఈ లక్ష్యాన్ని సాకారం చేసుకోవడంలో మీ వంతు సహాయసహకారాలు చాలా కీలకమైనవి. ఈ నేపథ్యంలో కంప్యూటర్ రంగంపై ఆసక్తి ఉన్న ప్రతీ వ్యక్తీ తన పేరు, చిరునామా, ఇ-మెయిల్, ఫోన్ నెంబర్లని క్రింది చిరునామాకు ఓ చిన్న పోస్ట్‌కార్డ్‌పై రాసి పంపించండి. మరింత మెరుగ్గా మీకు అందుబాటులోకి రావడానికి, సేవలు అందించడానికి, ఎప్పటికప్పుడు పాఠకులతో అభిప్రాయాలు పంచుకోవడానికి మీరు పంపించే వివరాలు సహాయపడతాయి. అలాగే నెట్‌పై http://computerera.co.in/forum అనే ఫోరమ్‌లోనూ రిజిస్టర్ చేసుకుని అక్కడ పాఠకుల వివరాలు అనే విభాగంలో మీ వివరాలు ఇవ్వండి.అడ్రస్: PC Power, 303, Sai Pavan Nivas, Daieerguda, Kukatpalli, Hyderabad.

పలు మెమరీ మాడ్యూళ్లని కలిపి వాడవలసి వచ్చినప్పుడు ఒకే బస్ స్పీడ్, ఒకే కంపెనీకి చెందిన మాడ్యూళ్లని ఉపయోగించండి.

# BIOS పదాలు చెప్పే కథలు BYTE

For more knowledge and to share your knowledge visit..
http://computerera.co.in/forum
http://computerera.co.in/chat

**Restore (1):** టేప్‌డ్రైవ్‌లు, సిడి/డివిడిలు వంటి బ్యాకప్ డివైజ్‌లలోకి బ్యాకప్ తీసిన డేటాని తిరిగి హార్డ్‌డిస్క్ పైకి ఉన్నది ఉన్నట్లు కాపీ చెయ్యడాన్ని కూడా restore అనే పిలుస్తుంటారు. అలాగే Norton Ghost, Acronis True Image వంటి సాఫ్ట్‌వేర్ల సాయంతో విండోస్ ఇన్‌స్టాల్ అయి ఉన్న హార్డ్‌డిస్క్ పార్టీషన్లని బ్యాకప్ తీసుకుని ఉన్నట్లయితే తిరిగి వాటిని ఒరిజినల్ లొకేషన్‌లోకి పార్టీషన్ మొత్తాన్నీ కాపీ చెయ్యడాన్నీ ఇలాగే పిలుస్తారు.

**Restricted function:** కేవలం కొన్ని నిర్ధిష్టమైన పరిస్థితుల్లో మాత్రమే ఎగ్జిక్యూట్ చెయ్యబడే ఫంక్షన్ లేదా ఆపరేటర్‌ని ఇలా పిలుస్తారు. ముఖ్యంగా CPU privileged మోడ్‌లో ఉన్నప్పుడు వాడబడే ఫంక్షన్లని ఇలా పిలుస్తారు.

**Retrieve:** ఒక డేటాబేస్‌లో వేలాది ఎంట్రీలు ఉన్నాయనుకుందాం. వాటిలో పిసి యూజర్ గానీ, ఏదైనా పిసి ప్రోగ్రామ్ కానీ కోరుకున్న సమాచారాన్ని వెలికితీసి అందించడాన్ని retrieve అంటారు. అలాగే టేప్‌లు, డిస్క్‌లు, మెమరీ నుండి డేటాని అవసరార్థం వెలికితీయడాన్ని ఇలాగే వ్యవహరిస్తారు.

**Retro Virus:** మన కంప్యూటర్లోకి ప్రవేశించిన వెంటనే మొట్టమొదట ఏంటీవైరస్ సాఫ్ట్‌వేర్లని పనిచెయ్యకుండా డిసేబుల్ చేసి విజృంభించే వైరస్‌ని retro virus అని వ్యవహరిస్తారు. ఈ తరహా వైరస్‌లను గుర్తించి తొలగించడం చాలా చాలా కష్టమైన వ్యవహారం. ఇటీవల ఇలాంటివి ఎక్కువయ్యాయి.

**Return:** ఒక ప్రోగ్రామ్ ఎగ్జిక్యూట్ చెయ్యబడే సమయంలో ప్రోగ్రామ్‌లోని కొంత blockని ఎగ్జిక్యూట్ చేసిన తర్వాత తిరిగి ప్రోగ్రామ్ కంట్రోల్ వెనక్కి రావడాన్ని return అంటారు.

**Return from the dead:** ఇంటర్నెట్‌కి కనెక్ట్ అయి బ్రౌజ్ చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా మనకు అనేకసార్లు నెట్ డిస్‌కనెక్ట్ అవుతుంటుంది కదా! ఇలా డిస్‌కనెక్ట్ అయిన తర్వాత తిరిగి కనెక్ట్ అవడాన్ని ఈవిధంగా పిలుస్తారు.

**Return Key:** మన కంప్యూటర్ కీబోర్డ్‌పై ఉండే Enter కీని "రిటర్న్ కీ" అని కూడా పిలుస్తుంటారు. మనం ఏదైనా కమాండ్‌ని ఎగ్జిక్యూట్ చేసిన తర్వాత లేదా మేటర్‌ని టైప్ చేసే సమయంలో ఒక లైన్ నుండి మరో లైన్‌కి మారడానికి ఈ కీని వాడుతుంటాం. అతి ముఖ్యమైన కీ ఇది.

**Reusability:** ఒక పనిని నెరవేర్చి పెట్టడానికి C, C++, Java వంటి ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లలో కొంత కోడ్‌ని రాశాం అనుకుందాం. ఆ కోడ్‌ని మళ్లీ మళ్లీ ఇతర ప్రోగ్రాముల్లో అవసరం కొద్దీ ఉపయోగించుకోగలిగే అవకాశం ఉన్నట్లయితే దాన్ని reusability అని వ్యవహరిస్తుంటారు.

**Reverse Engineering:** ఏదైనా ఒక అంశం ఒక పద్ధతి ప్రకారం నిర్మించబడడాన్ని ఇంజనీరింగ్ అంటారు అని తెలిసిందే కదా! దీనికి పూర్తిగా వ్యతిరేక పదమే రివర్స్ ఇంజనీరింగ్ అంటే! ఈ పదం ఎక్కువగా సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాముల విషయంలో ఉపయోగించబడుతుంది. ఒక ప్రోగ్రామ్ రూపొందించబడిన విధానాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి అందులో మార్పులు చెయ్యడం, లేదా ఆ నిర్మాణం ఆధారంగా పూర్తిగా వేరే రకమైన అప్లికేషన్‌ని డెవలప్ చెయ్యడం వంటి చర్యలు రివర్స్ ఇంజనీరింగ్ కోవకు చెందుతాయి.

**Reverse Video:** వీడియో దృశ్యాలను ప్లే చేసేటప్పుడు సహజంగా బ్లాక్ బ్యాక్‌గ్రౌండ్‌పై వైట్ లెటర్స్ చూపించబడుతుంటాయి కదా! దానికి పూర్తి భిన్నంగా వైట్ బ్యాక్‌గ్రౌండ్‌పై బ్లాక్ లెటర్స్ చూపించబడడాన్ని ఇలా పిలుస్తారు.

**Revert:** వర్డ్, పేజ్‌మేకర్ వంటి పలు సాఫ్ట్‌వేర్లలో మనం ఒక ఫైల్‌ని ఓపెన్ చేసి మార్పులు చేసేటప్పుడు అవి Ctrl+S ద్వారా Save చేసేటంతవరకూ మెమరీలో అలాగే టెంపరరీగా ఉండిపోతాయి. ఈ నేపధ్యంలో మనం తాజాగా చేసిన ఏదైనా మార్పు నచ్చక దాన్ని ఉపసంహరించుకోదలుచుకుంటే File మెనూలోనే కన్పించే Revert అనే ఆప్షన్‌ని క్లిక్ చేస్తే గతంలో సేవ్ చేసిన వెర్షన్‌కి ఆ ఫైల్ తీసుకువెళ్లబడుతుంది.

**Revision Mark:** ఒక డాక్యుమెంట్‌లో ఏ భాగం తొలగించబడింది, కొత్తగా ఏ సమాచారం insert చెయ్యబడినదీ, అలాగే అదనంగా చేసిన ఇతర మార్పుల గురించి చెయ్యబడే మార్క్‌లను ఈ పేరుతో పిలుస్తారు.

**Rewind:** మాగ్నటిక్ టేప్ spoolని దాని ప్రారంభానికి తీసుకురావడాన్ని rewind అంటారు. డేటా బ్యాకప్‌కి మాగ్నటిక్ టేప్‌లు వాడతారని తెలుసుకదా!

**Rewritable Digital video disc:** రీరైటబుల్ డివిడి డిస్క్‌ల యొక్క పూర్తి పేరు ఇది. ఈ రీరైటబుల్ డివిడిలపై ఎన్నిమార్లయినా స్టోర్ చేసుకోవచ్చు.

**REXX:** Restructured EXtended Executor అనే పదానికి సంక్షిప్తరూపమిది. IBM మెయిన్ ఫ్రేమ్స్‌లో అప్లికేషన్ ప్రోగ్రాములు, OS కమాండ్లని ఇనీషియేట్ చెయ్యడానికి వాడే ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ ఇది.

## ఫోరం, ఛాట్‌లలో వీరి సేవలు విలువైనవి

కంప్యూటర్ ఎరా ఇటీవల http://computerera.co.in/chat అనే ఛాట్‌రూమ్‌నీ, http://computerera.co.in/forum అనే ఫోరమ్‌నీ ప్రారంభించింది. వాస్తవానికి ఓ ఏడాది కాలంగా computerera.tk అనే అడ్రస్‌లో ఫోరం ఉన్నా అది ఉచిత హోస్టింగ్ కావడం వల్ల స్వంత డొమైన్‌కి ఇటీవలే మారిపోయాం. ఈ నేపధ్యంలో ఒకరికొకరు సాంకేతిక విషయాలను నివృత్తి చేసుకోవడానికి, సాంకేతిక సహాయాన్ని పొందడానికి ఉద్దేశించబడిన ఛాట్ రూమ్‌లోనూ, కొత్త ఫోరమ్‌లోనూ చాలామంది సభ్యులు తమ అమూల్యమైన సేవలను అందిస్తున్నారు. ప్రసాద్, జ్యోతి, జీవి, గిరిచంద్, మహేష్‌రెడ్డి (శ్రీశైలం), ఎస్.వి. స్వామి, ప్రసాద్ (కువైట్), మధు చిత్తూరు, నరేష్, జాకబ్, రాధిక, రాము వంటి అనేకమంది ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా కష్టపడుతున్నారు. వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. వీలైన అందరూ ఇందులో పాల్గొనగలరు.

## డివిడి మూవీలను సిస్టమ్‌లోకి కాపీ చేయడానికి

నచ్చిన DVD మూవీలను హార్డ్‌డిస్క్‌లోకి కాపీ చేసుకోవడానికి http://www.dvdsmith.com/ అనే వెబ్‌సైట్‌లో లభించే Movie Backup అనే సాఫ్ట్‌వేర్ ఉపయోగపడుతుంది. ఇది DVD-5, DVD-9 డిస్క్‌ల నుండి మూవీలను కాపీ చెయ్యడంతోపాటు CSS, RC, RCE, APS, UOP, Sony ARccOS వంటి అన్ని రకాల కాపీ ప్రొటెక్షన్లని అధిగమించి మూవీలను హార్డ్‌డిస్క్‌లోకి కాపీ చెయ్యగలుగుతుంది. డివిడిని డ్రైవ్‌లో ఇన్‌సర్ట్ చేసి Output ఫోల్డర్‌ని ఎంచుకుని Start అనే బటన్ కొడితే కాపీయింగ్ మొదలౌతుంది.




ISPలు సక్రమమైన సర్వీస్‌ని అందజెయ్యపోతున్నట్లయితే వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించే హక్కు పిసి యూజర్లకు ఉంది.

# కంప్యూటర్ రంగంలో రాణించాలంటే

విద్యార్థుల కోసం!



కంప్యూటర్ ఫీల్డ్ ప్రస్తుతం ఎంప్లాయ్‌మెంట్‌కి ఎక్కువ అవకాశం ఉన్న రంగం! తమవద్ద ఉన్న ప్రాజెక్టులను పూర్తి చెయ్యడానికి సరిపడా తగినంత మంది నిపుణులైన ఉద్యోగులు అందుబాటులో లేని కారణంగా అధికశాతం ఐ.టి. కంపెనీలు చిన్న చిన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో కూడా క్యాంపస్ రిక్రూట్‌మెంట్లు నిర్వహిస్తూ B.Tech, MCA freshers కి ఆకర్షణీయమైన ప్యాకేజ్‌లను ఆఫర్ చేస్తూ ముందే ఆఫర్లు అందిస్తున్నాయి. క్యాంపస్ ఇంటర్వ్యూలలో కేవలం "C" లాంగ్వేజ్‌లో పాయింటర్ అంటే ఏమిటి? వంటి బేసిక్ ప్రశ్నలు అడుగుతూ చాలా ఈజీగా సెలెక్ట్ చేస్తుండడంతో ఐ.టి. ఫీల్డ్ అంటే ఇంతే కాబోలు, ఇంత సులభంగా లక్షల రూపాయల ప్యాకేజ్‌లు ఆఫర్ చేస్తున్నారంటే అంతా మన అదృష్టం అని చాలామంది భ్రమపడుతుంటారు.

నిజమే... లక్షల రూపాయల ప్యాకేజీ వాస్తవమే, పెద్ద కంపెనీ వాస్తవమే! కానీ పనేం ఉండదు, ఇంకా తాము నేర్చుకోవలసింది ఏదీ ఉండదు. ఇంకా లైఫ్‌లో సెటిలైపోయినట్లే అని రిలాక్స్ అవడమే నిజం కాదు. శిక్షణాకాలంలో కానీ, తర్వాత కానీ తగినంత ప్రొడక్టివ్‌గా పనిచేయని ఉద్యోగులకు నిర్దాక్షిణ్యంగా గుడ్‌బై చెప్పే సంస్కృతి ఐ.టి. కంపెనీలకు కొత్తేం కాదు. ఇలా ఉద్యోగాలు కోల్పోయిన వారెందరో! ఫేక్ సర్టిఫికెట్లు, ఫేక్ ప్రాజెక్ట్ వర్క్‌లు.. 80% మంది ఐ.టి. రంగాల్లో ఇలా ఉద్యోగాలు సంపాదిస్తున్నవారే! స్నేహితుల రెజ్యూమ్‌లను మక్కీకి మక్కీ కాపీ కొట్టి Windows, C, C++, Java, Oracle, ODBC.. ఇలా బాగా తెలిసినవీ, ఫండమెంటల్స్ కూడా సరిగా తెలియనివీ అన్నీ తమకు వచ్చేసినట్లు technical skillsలో చేర్చేసి ఎలాగోలా ఉద్యోగాలు సాధించిన వారికి ముసళ్లపండగ ముందు ఉంటుంది. ఐ.టి. రంగం గురించి భయపెట్టడం కాదు ఈ వ్యాసం ఉద్దేశం. ఐ.టి. రంగంలో రాణించాలంటే ఎలా ఉండాలో చూద్దాం.

## నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోగలిగేలా..

అమీర్‌పేట ఆదిత్యా ఎన్‌క్లేవ్‌లో ఓ ఆర్నెల్లు SAP నేర్చుకుని ఏదో ఉద్యోగంలో జాయిన్ అవుతాం. ఇక జీవితాంతం ఆ SAP నాలెడ్జ్‌తోనే నెట్టుకువద్దామనుకుంటే కుదరదు. కొన్ని కొన్ని టెక్నాలజీలు కంప్యూటర్లపై ఆధారపడిన అన్ని రంగాలకు తప్పనిసరిగా అవసరం అవుతాయి. ఆ దశలో ఆ టెక్నాలజీలపై కోర్సులు చేసిన వారికి ఉద్యోగాలు, payలు బాగుంటాయి. కొన్నాళ్లకు ఎంత వరకూ మార్కెట్లో అవసరం ఉందో ఆ మేరకు మాత్రమే ఫీల్డ్‌లో ఆ టెక్నాలజీపై నాలెడ్జ్ ఉన్న నిపుణులు సమకూరిన తర్వాత కొత్తగా రిక్రూట్‌మెంట్లు ఉండవు. ప్రాజెక్టులు లేక ఉద్యోగుల్ని తీసేస్తున్నారు అంటుంటారు చూశారా... అది ఈ కారణం చేతనే! ఒక నిర్దిష్టమైన platformపై మాత్రమే ఆధారపడ్డ ఐ.టి. ప్రొఫెషనల్స్ ఇలాంటి సమస్యలను తన కెరీర్‌లో ఏదో ఒక దశలో ఎదుర్కోక తప్పదు. అందుకే ఒక పక్క జాబ్ చేస్తూనే మార్కెట్ ట్రెండ్స్‌పై ఓ కన్నేసి ఉంచి మార్కెట్లోకి ప్రవేశించే హాట్ టెక్నాలజీలపై ఎప్పటికప్పుడు ట్రెయినింగ్ తీసుకుంటూ ఐ.టి. ప్రొఫెషనల్స్ నిరంతర విద్యార్థుల్లా ఉండాలి. అంత డైనమిక్ నేచర్‌ని కలిగి ఉన్నవారికి మాత్రమే సుదీర్ఘమైన ఐ.టి. కెరీర్ అదీ మంచి హాపీగా, ఛాలెంజింగ్‌గా ఉంటుంది.

## జీతాలే కాదు పనీ ఎక్కువుంటుంది..

. చాలామంది విద్యార్థులకు ఐ.టి. జాబ్ అంటే అదో ఫాంటసీ ప్రపంచం. హాయిగా ఎ.సిలో కూర్చుని 'పెద్దగా' కష్టపడకుండానే వేలకు వేలు జీతాలు సంపాదించవచ్చు అనుకుంటూ ఉంటారు. బయట ప్రపంచంలో సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్ లీడ్ చేస్తున్న లైఫ్ స్టైల్‌ని చూసి వచ్చే దురభిప్రాయం ఇది. "వాడికేంరా.. ఇంటికి cab వస్తుంది.. రేపోమాపో కంపెనీ వాళ్లు కారు కూడా ఇస్తారట.. ఎటూ లాప్‌టాప్ ఇచ్చారు. వీకెండ్స్‌లో ఎంత ఎంజాయ్ చేస్తాడో చూడు.. ఏదేమైనా పెట్టి పుట్టాలి" దాదాపు బయట నుండి సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్‌ని చూసిన అందరిలోనూ కలిగే తప్పుడు అభిప్రాయాలే ఇవి. ప్రాజెక్ట్ లీడర్ల సతాయింపులు, ప్రాజెక్ట్ డెడ్‌లైన్లు, కోడ్ కంపైల్ అవక బుర్ర ఫ్రై అయ్యే కష్టాలు, వేళాపాళా లేని వర్కింగ్ అవర్స్, దానికితోడు పాతికేళ్లకే వృద్ధాప్యాన్ని తెచ్చే ఫుడ్ హాబిట్స్, తగినంత ఫిజికల్ ఎక్సర్‌సైజ్ లేకపోవడం వంటి ఎన్నో అంశాలు ప్రతీ ఐ.టి. ప్రొఫెషనల్‌ని ఎంతో బాధించే అంశాలు.

ఐ.టి. రంగంలో చాలా పని ఉంటుంది. వారు పడే కష్టాన్ని ఎంతో కొంత రిలాక్స్ చెయ్యడానికి అప్పుడప్పుడు ఈవెంట్లు, టూర్లు నిర్వహించబడుతుంటాయి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని సాఫ్ట్‌వేర్ కంపెనీలో సెటిల్ అయిపోతే ఇక కష్టపడే అవసరం ఉండదు అని తప్పుడు అభిప్రాయానికి రాకండి.

## ప్రొడక్టివిటీ చాలా ప్రధానమైనది

ఒక కంపెనీ మనకు లక్షలాది pay ఆఫర్ చేస్తూ ఉద్యోగం ఇచ్చిందంటే ఆ కంపెనీ డెవలప్‌మెంట్‌కి మనం ఎంత కృషి చేయాలి చెప్పండి? మనకు కూడుపెడుతున్న సంస్థ పట్ల డెడికేషన్‌తో వర్క్ చేసే ఉద్యోగులకు కంప్యూటర్ రంగమనే కాదు ఏ రంగంలో ఉన్నా ఢోకా లేదు. మనకు వేలాది రూపాయల జీతం ముఖ్యమైనప్పుడు అంతే కమిట్‌మెంట్‌తో అక్కడి టార్గెట్లని రీచ్ అవుతూ నిరంతరం సంస్థ లక్ష్యాలను ఒక ఉద్యోగిగా సాధించే దిశగా కష్టపడుతుండాలి. మీకు నచ్చినా నచ్చకపోయినా కష్టపడక తప్పదనుకోండి. ఆ పడేదేదో ఇష్టంతో కష్టపడితే మరింత పాజిటివ్ రిజల్ట్స్, కెరీర్‌లో డెవలప్‌మెంట్ వస్తాయి కదా! ఐ.టి. కంపెనీల్లో అంతర్గత రాజకీయాలూ ఎక్కువే. ఒక్కోసారి మనం ఎంత కష్టపడినా మన టీమ్ లీడరో, ఇంకొకరో మనల్ని తొక్కిపెడుతూ ఉండవచ్చు. అలాంటి సందర్భాల్ని తెలివితో ఎదుర్కోవాలి తప్ప నిరుత్సాహాన్ని పెంచుకుంటే ఏకంగా ఐ.టి. ఫీల్డ్ అంటేనే విరక్తి కలిగే అవకాశముంది.

## సాఫ్ట్ స్కిల్స్ కూడా ముఖ్యమే

కంప్యూటర్ రంగంలో సుదీర్ఘకాలం రాణించాలంటే మంచి కమ్యూనికేషన్ స్కిల్స్, సహోద్యోగులను గౌరవిస్తూ మన చుట్టూ ఒక healthy వాతావరణాన్ని క్రియేట్ చెయ్యగల క్వాలిటీస్ చాలా అవసరం. ప్రధానంగా ప్రస్తుతం మనం పనిచేస్తున్న ప్రాజెక్ట్‌లోని మన టీమ్ సభ్యులతో మంచి సత్సంబంధాలు కలిగి ఉండి, వారితో స్వేచ్ఛగా కమ్యూనికేట్ చెయ్యగలగడమూ ఒక assetనే!

ప్రస్తుతం అమెరికా ఆర్థిక మాంద్యం కారణంగా ప్రాజెక్టులు తగ్గి కొంతవరకూ సాఫ్ట్‌వేర్ రంగం మందకొడిగా సాగుతున్నప్పటికీ ఈ రంగానికి చాలా పొటెన్షియాలిటీ ఉంది. కనీసం ఓ 15 సంవత్సరాలకు వరకూ ఐ.టి. రంగం ఎంతమంది మంచి నాలెడ్జ్ ఉన్న ఉద్యోగులు వచ్చినా పోషించగల పొటెన్షియాలిటీ కలిగి ఉంది. అయితే విద్యార్థులు కూడా తమలో విభిన్నమైన క్వాలిటీస్ అకడమిక్ పీరియడ్ నుండే డెవలప్ చేసుకుంటూ ఫీల్డ్‌లో ప్రవేశించే నాటికి తమకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకోవడం వల్ల వారి భవిష్యత్ ఉజ్వల్లంగా ఉండడం ఖాయం!!

**- నల్లమోతు శ్రీధర్**

**Folder options, taskmanager, regedit మిస్ అవడం వంటి లక్షణాలన్నీ ఎక్కువగా పెన్ డ్రైవ్ వైరస్‌ల మూలంగా వస్తుంటాయి.**

Edited, Printed, Published&Owned by Badla Lavanya, Bandla Publicatons, H.No.2-2-1133/7/1, New Nallakunta, Hyderabad-44 and Printed at Kala Jyothi Process Ltd., Near Saptagiri Theatre, RTC 'X' Roads, Hyderabad-20.

# ప్రతి పిసి యూజర్‌కీ ఉపయోగపడే

# కంప్యూటర్ ERA స్పెషల్ బుక్స్

విద్యార్థులు, హోమ్ పిసి యూజర్లు, గృహిణులు, సాఫ్ట్ వేర్/హార్డ్‌వేర్ ఇంజనీర్లు వంటి ప్రతి పిసి యూజర్‌కీ ఉపకరించేలా కంప్యూటర్ ఎరా విభిన్నమైన టాపిక్స్ మీద స్పెషల్ బుక్స్‌ని విడుదల చేసింది. ప్రతి పిసి యూజర్ వద్ద తప్పకుండా ఉండవలసిన పుస్తకాలు ఇవి.




Rs.69/-

## కంప్యూటర్ హార్డ్‌వేర్

హార్డ్‌వేర్ పరికరాలు, వేర్వేరు హార్డ్ వేర్ టెక్నాలజీలు, స్పెసిఫికేషన్లు గురించి సమగ్రంగా ప్రచురించిన పుస్తకం ఇది. కంప్యూటర్ హార్డ్ వేర్‌పై ఆసక్తి ఉన్న హార్డ్‌వేర్ టెక్నీషియన్లకీ ప్రతీ ఒక్కరికీ ఉపయోగపడే పుస్తకం ఇది.



Rs.79/-

## పిసి ట్రబుల్ షూటింగ్

వివిధ కంప్యూటర్ సమస్యలకు అద్భుతమైన పరిష్కారాలు ఈ పుస్తకంలో ప్రచురించడం జరిగింది. ప్రతీ పిసి యూజర్‌కీ ఉపయోగ పడే పుస్తకం ఇది.



Rs.119/-

## కంప్యూటర్ టిప్స్ అండ్ ట్రిక్స్

మీ కంప్యూటర్ పనితీరుని అద్భుతంగా మెరుగుపరిచే ఎన్నో ఆసక్తి కరమైన చిట్కాల సమాహారం ఈ పుస్తకం. ప్రొఫెషనల్స్‌కి సైతం తెలియని విస్తృతమైన చిట్కాలు ఇందులో లభిస్తాయి.



Rs.69/-

## కంప్యూటర్ సందేహాలు

పిసిపై పనిచేసేటప్పుడు యూజర్లని ఆందోళనకు గురిచేసే అనేక సందేహా లకు చక్కని సమాధానాలు ఈ పుస్తకంలో ప్రచురించాం. తరచుగా తలెత్తే అన్ని సందేహాలకూ సమాధానాలు ఇక్కడ దొరుకుతాయి.



Rs.109/-

## కంప్యూటర్స్ ఎ-టు-జెడ్-పార్ట్ -1

వేర్వేరు కంప్యూటర్ సంబంధిత అంశాల గురించి సమగ్రంగా అందించే స్పెషల్ బుక్ సిరీస్ ఇది. దీనిని రెండు భాగాలుగా విభజించడం జరిగింది. ప్రతీ టాపిక్‌నీ లోతుగా విశ్లేషించడం జరిగింది.



Rs.109/-

## కంప్యూటర్స్ ఎ-టు-జెడ్-పార్ట్ -2

వేర్వేరు కంప్యూటర్ సంబంధిత అంశాల గురించి సమగ్రంగా అందించే స్పెషల్ బుక్ సిరీస్ ఇది. దీనిని రెండు భాగాలుగా విభజించడం జరిగింది. ప్రతీ టాపిక్‌నీ లోతుగా విశ్లేషించడం జరిగింది.



Rs.99/-

## విండోస్ రిజిస్ట్రీ, స్మాల్ థింగ్స్

విండోస్ రిజిస్ట్రీ అంటే ఏమిటి, దానిని ఎలా ఎడిట్ చేయాలి వంటి అంశాలతో పాటు ఎన్నో ఆసక్తికరమైన రిజిస్ట్రీ చిట్కాలను ఈ పుస్తకంలో వివరంగా పొందుపరచడం జరిగింది. మిస్ అవకుండా చదవవలసిన పుస్తకం ఇది.



Rs.39/-

## సెల్‌ఫోన్ చిట్కాలు

అధునాతన సెల్‌ఫోన్లలో లభించే అనేక అద్భుతమైన ఆప్షన్ల గురించి, సాఫ్ట్‌వేర్లు, సెట్టింగుల గురించి, నెట్ కనెక్టివిటీ గురించి సమాచారం వివరంగా పొందుపరిచిన పుస్తకం ఇది.



Rs.39/-

## ఏ సాఫ్ట్‌వేర్ ఎలా పనిచేస్తుంది?

పిసిలో మనం సహజంగా ఉపయోగించే సాఫ్ట్‌వేర్ల పని తీరుని, ఆయా సాఫ్ట్‌వేర్లలో లభించే ఆప్షన్ల గురించి వివరించిన పుస్తకం ఇది.

కాపీలు అన్ని ప్రధాన బుక్‌స్టాల్స్‌లో లభ్యం లేదా పోస్టులో పొందగోరువారు పుస్తకం ఖరీదుతోపాటు రూ. 10 అదనంగా కింది అడ్రస్‌కు ఎం.ఓ. చేయండి. ఎం.ఓ. ఫారంలో ఏ పుస్తకం కావాలో తెలపండి.

Bandla Publications, 2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-27673494, Cell : 9963293399

M.Y.Swamy


Build Your Career in Multimedia
2D Animation
3D Animation
Visual Effects
Audio-Video Editing
Adv. Flash Scripting
Web Designing
Graphic Designing
Live Projects
100% PLACEMENT ★ ASSISTANCE ★
PRISM MULTIMEDIA 10 YEARS OF EXCELLENCE IN MULTIMEDIA TRAINING
Cell: 92471 06476
PRISM MULTIMEDIA™
#403, 4th Floor, Delta Chambers, Ameerpet, Hyderabad-16
info@prismmultimedia.com, www.prismmultimedia.com
Ph: 6610 7745, 2341 7946